తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

WWW.VAARTHA.COM epaper.vaartha.com

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఖమ్మం f: fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 286 పేజీలు : 8+16 వెల : 6.50



# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

## న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో టీమిండియా భారీ విజయం

సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు
విరాట్ కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు
వాంఖడేలో భారత్ పరుగుల వరద

ఆటలో



# ఆలోచించకపోతే.. ఓటు కాటేస్తుంది

## మెదక్ సభలో హెచ్చరించిన సిఎం కెసిఆర్

75 యేళ్లు గడిచినా, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇంకా పరిణతి రాలేదు..
అసత్యాలతో ప్రచారం చేసేవారిని నమ్మకండి: సిఎం





బుధవారం మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్
సభకు హాజరైన ప్రజలు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని...లేకపోతే ఆ ఓటే కటేసే ప్రమాదం ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. బుధవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరయ్యారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ వచ్చిందంటే ఆగమాగం, అడివడివి, అబద్దాలు చెప్పడం, అబాంధాలు వేయడం, ఇష్టమైన ప్రచారాలు ≫2

**రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా: -బోధన్‌లో సిఎం కెసిఆర్** 3లో

# గజ్వేల్‌లో 44 కామారెడ్డిలో 39

## బరిలో మిగిలిన అభ్యర్థులు

### నామినేషన్ల ఉపసంహారణలో ఎక్కువమంది 'స్వతంత్రు'లే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్15:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. బుధవారంనాడు నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. పలు కీలక నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహారించుకున్నారు. దాదాపు 12 స్థానాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. బిజెపిలో కూడా పలు చోట్ల అసమ్మతి నేతలు నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈరెండు స్థానాల నుంచి సిఎం కెసిఆర్ పోటీ చేస్తుండటంతో అందరి దృష్టి ఈ నియోజకవర్గాలపైనే ఉంది. నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసిన తర్వాత గజ్వేల్ బరిలో 44 మంది అభ్యర్థులు ఉన్నారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. స్క్రూట్నీని తర్వాత 114 మంది బరిలో ఉండగా, బుధవారం 70 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. గజ్వేల్ నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా సిఎం కెసిఆర్,బిజెపి నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి తూముకుంట నర్సారెడ్డి పోటీ చేస్తున్నారు. వీరితో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు చెరుకు రైతులు,ఇద్దర భూ నిర్వాసితులు కూడా పోటీలో నిలిచారు. గజ్వేల్‌తో పాటు సిఎం కెసిఆర్ పోటీ చేస్తున్న రెండో నియోజకవర్గం కామారెడ్డి. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం ఈ నియోజకవర్గం నుంచి 39మంది బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. నామినేషన్ల స్క్రూట్నీని తర్వాత ఈ నియోజకవర్గంలో 58 మంది పోటీలో ఉండగా.. బుధవారం 19 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. కామారెడ్డి నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా సిఎం కెసిఆర్,కాంగ్రెస్ నుంచి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బిజెపి నుంచి కె.వెంకట రమణారెడ్డి పోటీలో ఉన్నారు. సిఎంకెసిఆర్, రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచిపోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జిహెచ్‌ఎంసీ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల బరిలో మిగిలే అభ్యర్థుల జాబితా ఖరారైంది. 15 స్థానాలకు 312 మంది అభ్యర్థులు బరిలో ≫2



## పోల్ పోరు

### బిజెపికి విజయశాంతి రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్15:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నుంచిమాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికిచేరిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ జాబితాలోకి బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి చేరనున్నారు. తాజాగా బిజెపికి ఆమె రాజీనామా చేశారు.ఆ పార్టీ రాష్ట్ర ≫2



### 19 నుంచి సిపిఎం అగ్రనేతలు రాక

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎన్నికల బరిలో ఉన్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా సిపిఎం పార్టీ ప్రచారభేరీ మోగించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 19 నుంచి ఆ పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో ప్రచారానికి రానున్నారు. ఆరు మంది ముఖ్యనేతల పర్యటనలను పార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. బహిరంగ సభలు, రోడ్‌షోలలో పార్టీనేతలు పాల్గొంటారని పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి 25 వ తేదీ నుంచి మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తారు. 25న పాలేరు, 26న మిర్యాలగూడ, 27న భువనగిరి పట్టణాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. త్రిపుర మాజీ సిఎం మాణిక్ ≫2

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

## మీట్ ది ప్రెస్‌లో మంత్రి హారీష్‌రావు

### నాటి కాంగ్రెస్, నేటి బిఆర్ఎస్ పాలనలోని తేడాలు గమనించండి



**హైదరాబాద్ (ధార్నాచౌక్), నవంబర్ 15, ప్రభాతవార్త:** నాటి పదేళ్ల కాంగ్రెస్ పాలనకు, నేటి పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడా గమనించి ఓటు వేయాలని ఆరోగ్యశాఖామంత్రి హరీష్‌రావు సూచించారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై హరీష్‌రావు మాట్లాడుతూ అనేక రాష్ట్రాలలో మానిఫెస్టో అమలుచేయటానికి కిందా మీద అవుతుంటే, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం గత ఎన్నికల మానిఫెస్టోలో 90శాతం అమలుచేయటమే కాకుండా మానిఫెస్టోలో పెట్టని రైతు బంధు, కేసీఆర్ కిట్టు, రైతు భీమా, మిషన్‌భగీరధ వంటి అనేక పథకాలు ప్రజల సంక్షేమానికి అమలుచేస్తోందని గుర్తు చేశారు. ఏ ఆశయంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఆ ఆశయాలు నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకున్నామన్నారు. గతంలో పల్లెలలో కరెంటు కష్టాలతో పంటలు పండక, ఉపాధి లేక ప్రజలు పట్టణాలకు వలసలు వచ్చేవారని, ఇప్పుడు పట్టణాలకు ధీటుగా పల్లెలు అభివృద్ధి చెందటంతో వర్క్‌ఫ్రం హోం పేరుతో పల్లెలకు వెళ్లేందుకు యువత సైతం ఆసక్తి చూపుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందని, దేశంలో అనేక రాష్ట్రాలలో కరెంటు కష్టాలు ఉన్నాయని, కోతలు లేని, నాణ్యమైన కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఆనాటి ఉద్యమంలో కానీ, నేటి సంక్షేమం, అభివృద్ధిలో కానీ ఎక్కడా రాజీ పడలేదని, అందుకే కేంద్రం ఏ అవార్డులు ప్రకటించినా ఎక్కువ తెలంగాణ రాష్ట్రంకే వస్తున్నాయని అన్నారు. ఏ రంగంలో చూసినా తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, అందుకే పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. కరువులు, ≫2

# భవిష్యత్‌కు పెద్ద పరీక్ష

## సరైన నిర్ణయం తీసుకొనే సమయం ఇదే

గత 65 యేళ్లుగా జరగని అభివృద్ధి ఇప్పుడేం చేస్తారు?

అధికారంలోకి రాగానే వేములవాడ ఆలయానికి ప్రత్యేక నిధులు

భవిష్యత్ బాగుకోసమే ఈ ఎన్నికలు: వేములవాడలో మంత్రి కెటిఆర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వేములవాడరాజన్నఆలయ అభివృద్ధి బాధ్యత మాదేనని, అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులు కేటాయించి, అన్నిరంగాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కెటిఆర్ అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన వేములవాడ నియోజకవర్గంలో పర్యటించారు. వేములవాడ పట్టణం, అర్బన్, రూరల్ మండలాల రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ 65 ఏళ్ల కాంగ్రెస్‌పార్టీ చేయని అభివృద్ధి పనులను తొమ్మిదన్నరేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని, ప్రజలసంక్షేమమే కెసిఆర్ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో ఇంటింటికి తాగునీరు, రైతన్నలకు 24గంటల కరెంట్ అందజేశామని, కాంగ్రెస్, ఇతర పార్టీలు 65 ఏళ్ల పాటు అధికారంలో ఉండి, ఏమి చేశారని ప్రశ్నించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు మూడుగంటల కరెంట్ ఇస్తే చాలు 24గంటల కరెంట ఎందుకని అన్నాడని, రైతన్నలకు మూడు గంటలు కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలా..? 24గంటలు ఇచ్చే ప్రభుత్వం కావాలా ఆలోచించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200 ఫించన్ ఇచ్చేందుకు ఇబ్బంది పడిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల ఇస్తూ రానున్న రోజుల్లో 4వేలు ఇస్తామని సిఎంకెసిఆర్ ప్రకటించారని అన్నారు. సిఎం కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ రూ.400లకే సిలిండర్ అందజేస్తామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలకు రూ.3వేలు ఇస్తామని, ఆసరా పెన్షన్ తీసుకుంటున్న వారికి కూడా రూ.5వేలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మేనమామ కట్నం కింద కల్యాణి లక్ష్మి, షాదిముబారక్ 13.5లక్షల మందికి అందజేశామని అన్నారు. ఇప్పటికే తెల్లరేషన్ కార్డులు ఉన్న ≫2

# కొత్త పాచికలతో పెద్ద 'సార్లు'





## పోల్‌మేనేజ్‌మెంట్‌లో తలమునకలైన ఎఐసిసి నేతలు

78 నియోజకవర్గాలపై ఢిల్లీ కాంగ్రెస్ నేతల దృష్టి

'వార్ రూమ్'లో కార్యకర్తలకు శిక్షణ

**హైదరాబాద్,నవంబర్ 15,ప్రభాతవార్త:** తెలంగాణలో శాసనసభలో గెలిచి సత్తా చూపాలనే లక్ష్యంతో అఖిల భారత కాంగ్రెస్ తీవ్రంగా క్షేత్రస్థాయిలో పరిశ్రమిస్తున్నది.స్థానిక అభ్యర్థులతో సంబంధంలేకుండా తనకున్న నెట్‌వర్క్‌తో పోల్‌మేనేజ్‌మెంట్‌ను నిర్వహించేందుకు వ్యూహప్రతివ్యూహాలు చేస్తున్నది. అఃలభారత కాంగ్రెస్ బృందాలు ఎంఎల్‌ఏ అభ్యర్థులతో సంబంధంలేకుండా ఇప్పటికే 78 నియోజకవర్గాలలో పర్యటించి ఆరు గ్రామాలు రెంటీలు,పోలింగ్ బూత్ స్థాయికి సంబంధించిన కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలుస్తోంది.దేశంలో ఐదు రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికలు జరుగుతున్నా తెలంగాణపై అత్యంత ఎక్కువ దృష్టిని కేంద్రీకరణ చేసింది కాంగ్రెస్‌అదిష్ఠానం. నాలుగు రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం దాదాపు చివరి దశకు చేరడంతో ఇన్నాళ్ళు అక్కడ పనిచేసిన ఏఐసిసి నాయకులను తెలంగాణలో వచ్చే పదిరోజుల్లో మోహరించేందుకు అదిష్ఠానం నిర్ణయం తీసుకొంది. బిఆర్‌ఎస్,బిజెపిని ఎదుర్కొనేందుకు పక్కడ్బందిగా వ్యూహారచన ≫2

# బెదరింపు రాజకీయాలకు దిగిన కెసిఆర్



## తండ్రి, కొడుకుల ఓటమి ఖాయం: రాష్ట్ర బిజెపి చీఫ్ కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త:** ఓటమి భయంతో సిఎం కెసిఆర్ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బిజెపి మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పలుచోట్ల నామినేషన్లను ఉపసంహారించుకోవాలని ఇతర పార్టీల అభ్యర్థులను బెదిరిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 111 స్థానాల్లో, ఎనిమిది స్థానాలలో జనసేన బరిలో ఉందన్నారు. బిజెపి తరుపున నామినేషన్ వేసిన రెబల్ అభ్యర్థులు దాదాపుగా ఉపసంహారించుకున్నారన్నారు. ≫2

# ఆలోచించకపోతే.. ఓటు కాటేస్తుంది

≫ చేయడం, వాగ్ధానాలు చేయడం, జనాల్ని మోసం చేయడం లాంటివి నడుస్తుంటుందన్నారు. ఇది ప్రజాస్వామ్య పరిణితికి మంచిది కాదని, 75 సంవత్సరాల భారతంతో మన ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదని, ఇంకా రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

**ఆలోచించి ఓటు వేస్తే లాభం....:**

ఎన్నికల్లో అభ్యర్థుల చరిత్రను చూడాలని, దానికంటే ముఖ్యంగా పెద్ద పార్టీలున్నాయని, ఆ పార్టీల చరిత్ర, వైఖరి, నడవడిక, పార్టీకి అధికారం ఇస్తే ఏం చేశారు ?, ఏం చేయలదనేది గనించాలని కోరుతున్నాని అన్నారు. పార్టీల నడవడికను పరిశీలిస్తే మంచిచెడు తెలుస్తుందని పేర్కొన్నారు. ఓటు మంచివాళ్లకు వేస్తే మంచి జరగుతుందని తెలిపారు. ఈనెల 30 తారీఖున ఎట్లయిన ఓట్లు పడుతయ్, జనవరి 3న లెక్కపెడుతరు, ఆడికే అయిపోదు కథ...ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలిస్తే హైదరాబాద్‌లో ఆ ప్రభుత్వం ఏర్పడుతుందని తనదైన శైలిలో అన్నారు. ఓటు అనేది తలరాతను రాస్తుందని, జాగ్రత్తగా



బుధవారం మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు

ఆలోచించి వేస్తే లాభం జరిగే అవకాశం ఉంటుందని, లేకపోతే ఆఓటే కాటేసే అవకాశం ఉంటదన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన, తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసమని అన్నారు. ఈ విషయం మీకు తెలుసన్నారు. బీఆర్ఎస్ మీముందే పుట్టింది...ప్రభుత్వంగా పనిచేసిందని అన్నారు. కాంగ్రెస్‌కు 50 ఏళ్ళ చరిత్ర ఉన్నదని, కానీ తెలంగాణ వచ్చిన సమయంలో గందరగోళమైన పరిస్థితులుండే...అవన్నీ సరిచేసి పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో మీకండ్లముందన్నదని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, కరెంటు, రైతులు, సాగునీరు, పరిశ్రమలు, ఐటీరంగం వీటిపై దృష్టిపెట్టి పని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు.

**సంక్షేమంలో మనకు ఎవరూ సాటిలేరు...**

సంక్షేమంలో మనం ఇండియాలోనే నెంబర్‌వన్ అని, మనకు ఎవరూ సాటిలేరని, చాలా అద్భుతమైన సంక్షేమం ఇస్తున్నామని అన్నారు. రైతుల గురించి ఆలోచిస్తే ఐదు కార్యక్రమాలను తీసుకున్నామన్నారు. గతంలో ఇదే మెదక్‌కు వచ్చిన సందర్భంలో నీటితీరువా బకాయిలు ఉన్నాయని, రైతులు బాధపడుతున్నారని, వాటిని మాఫీ చేయాలని అప్పటి కలెక్టర్ చెప్పారని గుర్తుచేశారు. అంతే కాకుండా మామంత్రి హరీష్‌రావు చెపిండని, వాటిని రద్దు చేశామన్నారు. నీళ్లకు ట్యాక్స్ లేదు, ఘనపురం ఆనకట్ట ద్వారా తీసుకున్న నీళ్లకు ట్యాక్స్ లేదు, కాళేశ్వరం నీళ్ల వచ్చినా ట్యాక్స్ లేదు, మంచినాణ్యమైన కరెంటు 24 గంటలు ఉచితంగా ఇస్తున్నాం, రైతుబంధు పెట్టుబడి ఇస్తున్నాం, పండించిన ధాన్యాన్ని నష్టం వచ్చినా ప్రభుత్వమే కొంటున్నది, రైతుబీమా అందజేస్తున్నాం అని పేర్కొన్నారు. కానీ మీరు జాగ్రత్తగా ఓటు ఆలోచించి వేయకపోతే పెద్ద ప్రమాదం వచ్చే అవశాశం ఉన్నదంటూ హెచ్చరించారు.

**రైతుబంధు ఇచ్చి దుబారా చేస్తున్నడని అంటున్నరు...**

కాంగ్రెస్ పార్టీ వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, కేసీఆర్‌కు పనిలేదు, ప్రజలు కట్టిన పన్నులన్నీ రైతుబంధు ఇచ్చి దుబారా చేస్తున్నడని మాట్లాడుతున్నారన్నారు. రైతుబంధు ఉండాల్నా...వద్దా...? అని సభలోని ప్రజలను అడిగారు. రైతుబంధు ఉండాలంటే పద్మాదేవేందర్‌రెడ్డి గెలవాలని, రైతుబంధు ఉండుడు కాదు, పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపిస్తే అది కాస్తా 16వేలు అవుతుందని, ఏది కావాలో తేల్చుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంటు కూడా వేస్ట్‌అని, కేసీఆర్ డబ్బులన్నీ దండగ చేస్తున్నాడని మాట్లాడుతున్నారన్నారు. మరి 24 గంటల కరెంటు వేస్టా...? అని అడిగారు. పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నడు మూడు గంటల కరెంటు సరిపోతుందంటా..! మూడు గంటలకు కనీసం మడి తడుస్తుందా...? దానికి ఆయన చెప్పే సిద్ధాంతం..మూడు గంటల కరెంటు చాలూ....పది హెచ్‌పీల మోటర్ పెట్టుకోవాలట...! మరి రైతుల దగ్గర పది హెచ్‌పీల మోటర్ ఉందా...? 3 లేదా 5 హెచ్‌పీల మోటర్లు మన దగ్గర ఉంటాయని, మరి రైతుల దగ్గర ఉన్న 30 లక్షల మోటార్లు మార్చాలంటే డబ్బుదు ఎవ్వడు ఇవ్వాలి...? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జడ్పీ చైర్మెన్ హేమలత శేఖర్‌గౌడ్, వెంకట్‌రామ్‌రెడ్డి, సీనీయర్ నాయకులు శశిధర్‌రెడ్డి, ఏకే. గంగాధర్, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, సరాఫ్ యాదగిరి,రైతు సంఘం అధ్యక్షులు సోములు, మున్సిపల్ చైర్మెన్‌లు తొడుపునూరి చంద్రపాల్, పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ మల్లిఖార్జున్‌గౌడ్, నాయకులు రాగి అశోక్, గజవాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి విజయశాంతి రాజీనామా

≫ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతితో ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరాల్సిందిగా సాదరంగా ఆహ్వానించినట్లు సమాచారం.

పలువురు సీనియర్ నేతలు గురువారం ఆమె నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా అధికారికంగా ఆహ్వానం పలుకుతారని సమాచారం. 17న రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

రాహుల్ శుక్రవారం నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తర్వాత ఆమె ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/11/23

**DAY - SINGAM SERIES Dr No:213**
1st Prize Rs.100000/- 818278
2nd Prize Rs.7000/- 88638
3rd Prize Rs.3500/-
03139 07901 11247 31541 35267
46019 55291 69522 82012 98765
4th Prize Rs.200/-
0884 2425 3365 3999 4165 4890 6417
8806 9006 9941
5th Prize Rs.100/-
3110 3196 3203 5759 6466 7511 7595
8602 9356 9388
6th Prize Rs.50/-
0023 1623 2682 4555 6731 7694 8934
0129 1688 3016 4629 6790 7713 8966
0153 1774 3052 4710 6818 7952 9074
0180 1792 3285 5079 7158 7962 9153
0300 1845 3307 5227 7182 8084 9199
0386 1935 3309 5281 7303 8107 9555
0406 2123 3504 5529 7357 8110 9561
0409 2149 3564 5546 7360 8121 9747
0442 2237 3829 6222 7409 8378 9871
0586 2399 3944 6394 7469 8408 9889
0905 2405 3966 6453 7494 8525
1004 2524 4244 6494 7557 8783
1142 2562 4395 6501 7562 8872
1219 2594 4400 6594 7610 8883
1305 2606 4423 6703 7656 8922

**DAY - KUIL SERIES Dr No:213**
1st Prize Rs.100000/- 786149
2nd Prize Rs.7000/- 58477
3rd Prize Rs.3500/-
34007 35371 42439 45754 51913
68698 71547 85531 95962 97526
4th Prize Rs.200/-
1697 1874 2598 3144 3555 3700 6617
6751 7288 7842
5th Prize Rs.100/-
2249 3915 4737 6387 6727 7159 8426
8810 8819 9956
6th Prize Rs.50/-
0035 1809 3280 4952 6418 7911 9179
0039 1945 3324 4961 6471 7959 9213
0091 2145 3489 5006 6671 7961 9334
0445 2310 3617 5123 6714 7970 9453
0465 2509 3633 5162 6828 8054 9494
0536 2571 3658 5198 7178 8193 9635
0669 2605 3868 5304 7207 8488 9648
0705 2678 3953 5549 7377 8517 9729
0773 2823 3973 5636 7569 8710 9762
0975 2845 4086 5659 7598 8805 9899
1117 2858 4138 5783 7731 8842
1289 2953 4173 6061 7737 8961
1425 2988 4478 6103 7784 8994
1522 3087 4736 6218 7864 9047
1673 3247 4740 6296 7907 9081

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/11/23

**DAY - ROSA SERIES Dr No:213**
1st Prize Rs.100000/- 134915
2nd Prize Rs.7000/- 77980
3rd Prize Rs.3500/-
04212 07026 20037 29218 60766
65749 68081 80098 82028 84584
4th Prize Rs.200/-
1151 2241 3707 4981 5296 5509 5951
8460 8627 9427
5th Prize Rs.100/-
0262 1522 3396 5585 5926 6875 7109
7891 8269 8741
6th Prize Rs.50/-
0110 1197 3427 4756 6207 7638 9004
0111 1777 3607 4980 6310 7687 9034
0328 1820 3812 5161 6523 7807 9127
0335 1891 3832 5165 6526 7855 9199
0419 2054 3838 5269 6681 7873 9202
0493 2152 3878 5270 6711 7878 9224
0505 2157 4084 5592 6787 8071 9385
0593 2684 4093 5622 6913 8189 9555
0601 2715 4218 5731 6936 8266 9650
0618 2988 4288 5762 7032 8487 9753
0715 3087 4302 5771 7099 8488
0727 3088 4401 5911 7274 8573
0749 3102 4458 5967 7405 8745
1044 3260 4665 5975 7424 8811
1152 3325 4699 6024 7563 8837

**DAY - DEAR SERIES Dr No:213**
1st Prize Rs.100000/- 633636
2nd Prize Rs.7000/- 19428
3rd Prize Rs.3500/-
01775 08518 19061 20336 20591
29088 72876 73946 74405 77917
4th Prize Rs.200/-
2470 3171 4300 4481 5536 6181 6370
6706 7286 8459
5th Prize Rs.100/-
0345 1033 2889 3794 5122 5302 7272
8790 9504 9732
6th Prize Rs.50/-
0137 1584 3268 4428 6088 7239 9033
0201 1787 3508 4442 6262 7302 9209
0277 1829 3546 4539 6297 7392 9302
0663 2046 3651 4616 6395 7680 9399
0792 2061 3657 4881 6406 8069 9413
0812 2263 3716 4892 6514 8109 9427
0888 2485 3814 4966 6516 8174 9650
0908 2541 3910 5209 6530 8378 9811
1141 2555 4049 5318 6613 8418 9824
1240 2587 4109 5518 6634 8427 9930
1243 2866 4130 5549 6659 8510
1265 2921 4262 5599 6867 8633
1424 3028 4274 5704 6953 8654
1490 3036 4289 5895 6986 8850
1511 3092 4329 5945 7087 9009

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

**DAY - THANGAM SERIES Dr No:213**
1st Prize Rs.100000/- 528885
2nd Prize Rs.7000/- 09593
3rd Prize Rs.3500/-
15436 20289 39017 57764 59853
70279 78646 79078 84154 97587
4th Prize Rs.200/-
0899 1380 2121 2554 3100 3135 4820
6373 6565 9913
5th Prize Rs.100/-
1880 1907 2064 2381 4116 5497 6770
8495 9295 9377
6th Prize Rs.50/-
0038 1739 3057 4502 5847 7626 9335
0186 1780 3093 4589 5850 7852 9410
0390 1928 3237 4634 5916 7887 9473
0426 2001 3403 4640 6109 7925 9506
0451 2017 3408 4977 6272 7943 9513
0467 2123 3803 5029 6363 8146 9522
0840 2144 3902 5067 6448 8512 9601
0877 2260 3908 5199 6523 8524 9848
0895 2396 3959 5226 6690 8552 9856
1250 2454 4124 5235 6755 8643 9960
1326 2534 4131 5284 6995 8731
1363 2557 4190 5379 7058 8790
1435 2560 4224 5414 7308 8984
1544 2732 4259 5659 7365 9241
1586 2926 4321 5694 7622 9308

**DAY - VAIRAM SERIES Dr No:72**
1st Prize Rs.50000/- 386971
2nd Prize Rs.7000/- 59193
3rd Prize Rs.3500/-
25495 27749 34250 46107 47452
58362 62130 80080 87941 90565
4th Prize Rs.200/-
2066 3013 4585 4708 4890 5876 6484
6987 7965 8247
5th Prize Rs.100/-
0039 0924 1263 3130 5012 5220 6096
7644 9414 9793
6th Prize Rs.50/-
0250 1787 3437 5284 6243 7747 8950
0310 1820 3457 5366 6415 7754 9272
0313 1831 3514 5377 6556 7931 9408
0353 1938 3592 5409 6821 7966 9532
0356 2141 3687 5522 6966 8234 9726
0366 2178 3761 5532 6998 8274 9768
0552 2372 4140 5542 7091 8297 9794
0788 2626 4141 5633 7096 8385 9874
1004 2768 4448 5704 7406 8390 9882
1076 2961 4581 5814 7420 8505 9923
1126 3010 4755 5894 7455 8587
1148 3127 4821 5999 7473 8637
1163 3226 4829 6009 7478 8733
1282 3283 5116 6145 7564 8763
1577 3412 5210 6183 7731 8873

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

**DAY - NALLANERAM SERIES Dr No:213**
1st Prize Rs.50000/- 534187
2nd Prize Rs.7000/- 66391
3rd Prize Rs.3500/-
02827 22711 24489 37802 40565
54378 73380 85857 91586 94581
4th Prize Rs.200/-
0968 1386 2745 2883 2945 3457 7002
7707 7853 9539
5th Prize Rs.100/-
3201 4377 4634 5036 5358 5602 5932
6269 6410 8547
6th Prize Rs.50/-
0056 1600 3646 4960 6262 8091 9265
0064 1796 3661 4961 6357 8110 9298
0167 1848 3714 5204 6542 8189 9365
0239 1856 3861 5241 6605 8452 9417
0274 1915 3989 5287 6642 8573 9435
0435 1923 4100 5369 6801 8826 9448
0626 1944 4149 5374 6829 8830 9491
0629 2299 4312 5472 7041 8844 9569
0725 2419 4328 5542 7182 8922 9718
0753 2430 4546 5562 7238 9145 9918
0961 2451 4630 5770 7374 9162
0994 2852 4791 5870 7599 9163
1221 3209 4859 6093 7858 9172
1514 3526 4900 6111 7921 9181
1563 3528 4934 6199 7990 9213

**DAY - MANI SERIES Dr No:72**
1st Prize Rs.50000/- 831850
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
05175 06368 15170 42719 49321
53783 61863 77366 79003 95817
4th Prize Rs.200/-
0269 2367 3174 3481 4847 5460 6758
7282 9260 9909
5th Prize Rs.100/-
0639 0876 0922 3625 4179 4273 4301
4816 4897 7381
6th Prize Rs.50/-
0078 1338 2489 4410 5971 7565 8998
0095 1359 2633 4560 6008 7663 9242
0099 1374 2790 4721 6089 8062 9301
0122 1393 3126 4800 6145 8071 9314
0422 1460 3258 4803 6233 8094 9554
0481 1744 3434 5099 6475 8255 9564
0515 1916 3454 5112 6500 8320 9584
0625 1922 3506 5148 6506 8401 9768
0691 2042 3640 5222 6643 8449 9817
0882 2128 3662 5267 6647 8475 9936
0913 2181 3992 5363 6710 8569
1009 2266 4016 5448 6949 8615
1077 2290 4141 5554 7221 8697
1159 2443 4156 5692 7229 8861
1268 2470 4208 5871 7398 8986

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/11/23

**DAY - KUMARAN SERIES Dr No:213**
1st Prize Rs.50000/- 332518
2nd Prize Rs.7000/- 45937
3rd Prize Rs.3500/-
23286 23946 39149 52075 70660
77167 79474 83381 88660 96905
4th Prize Rs.200/-
0927 2234 2841 3252 4102 5368 5683
6139 6670 8635
5th Prize Rs.100/-
0458 0495 1204 1637 1868 3439 3474
5965 7086 8852
6th Prize Rs.50/-
0032 2172 3553 4925 5685 6787 8205
0084 2181 3565 4993 5723 6896 8311
0210 2446 3575 5008 5761 7077 8651
0503 2481 3583 5048 5801 7393 8687
0620 2548 3745 5051 5809 7396 8741
0961 2620 3859 5077 5835 7462 8932
0974 3064 4046 5138 5885 7672 9490
1196 3082 4057 5161 5898 7811 9502
1413 3105 4116 5278 5927 7846 9542
1429 3161 4137 5409 5975 7944 9994
1573 3237 4143 5515 6157 7959
1945 3396 4552 5526 6389 7979
1946 3440 4627 5569 6620 7995
1980 3536 4790 5582 6624 8023
2071 3538 4911 5648 6625 8095

**DAY - VISHNU SERIES Dr No:213**
1st Prize Rs.50000/- 168451
2nd Prize Rs.7000/- 85631
3rd Prize Rs.3500/-
23238 30148 30567 51795 51858
64530 66420 68562 86389 93707
4th Prize Rs.200/-
1142 1557 2302 2490 3321 4255 4561
4922 6257 7882
5th Prize Rs.100/-
0193 0916 1189 1638 3759 6114 7031
7337 7531 7697
6th Prize Rs.50/-
0300 1687 3222 4105 5905 6949 8402
0397 1732 3260 4113 5924 6974 8475
0455 1887 3294 4153 5958 6978 8613
0484 2009 3408 4333 5984 7046 8733
0497 2181 3526 4462 6018 7048 8872
0502 2301 3621 4660 6043 7053 9006
0524 2388 3686 4827 6157 7091 9378
0658 2638 3734 4917 6194 7100 9886
1036 2754 3771 5098 6509 7266 9918
1058 2789 3876 5129 6515 7589 9957
1083 2825 3934 5487 6549 7600
1112 2902 3989 5617 6567 7712
1250 2912 4015 5802 6660 7908
1283 2937 4037 5813 6889 7939
1404 3181 4038 5895 6898 8272

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/11/23

**SWARNALAXMI SERIES Dr No:213**
1st Prize Rs.50000/- 454625
2nd Prize Rs.7000/- 19346
3rd Prize Rs.3500/-
14258 18906 24745 34742 45685
69632 73345 83675 91264 99425
4th Prize Rs.200/-
1753 2333 3185 5652 7511 9071 9356
9407 9745 9778
5th Prize Rs.100/-
0799 2031 2507 2733 3120 3484 4485
4624 4674 6483
6th Prize Rs.50/-
0145 2197 3098 4727 5805 7167 8659
0180 2288 3125 4760 5809 7369 8758
0200 2320 3397 4837 5906 7531 8795
0857 2361 3486 4841 6052 7537 8978
1020 2375 3531 4850 6062 7593 9053
1057 2511 3567 4913 6126 7838 9114
1131 2522 3644 4956 6263 7901 9297
1331 2547 3814 5026 6385 7970 9495
1355 2614 3884 5116 6400 8074 9760
1611 2753 3907 5118 6523 8182 9995
1716 2755 3939 5310 6632 8219
1733 2758 3984 5349 6652 8421
1758 2761 4082 5364 6795 8525
1768 3052 4147 5467 6804 8554
2165 3065 4362 5729 6850 8648

**DAY - LION SERIES Dr No:72**
1st Prize Rs.50000/- 929359
2nd Prize Rs.7000/- 64982
3rd Prize Rs.3500/-
13465 24705 39326 45454 46367
59317 68947 75891 88423 96810
4th Prize Rs.200/-
0617 1358 1780 5081 6938 7275 7376
7951 7968 8071
5th Prize Rs.100/-
0761 3055 3287 5719 6260 6271 6589
7211 9006 9827
6th Prize Rs.50/-
0404 1660 2680 4770 6256 7460 9073
0409 1671 2922 4773 6265 7545 9146
0580 1693 2945 4790 6379 7612 9171
0803 1730 2955 4897 6390 7665 9215
0907 1742 3119 5029 6438 7884 9221
0988 1831 3528 5115 6461 7920 9242
1009 1841 3569 5258 6733 8066 9320
1024 1894 3577 5384 6791 8297 9366
1142 1904 3663 5474 6952 8383 9790
1272 1982 3706 5492 7011 8617 9968
1302 2052 3764 5782 7091 8637
1321 2171 3768 5853 7208 8708
1403 2174 3836 5929 7381 8784
1455 2359 4583 6022 7424 8925
1527 2476 4619 6172 7457 9072

# బెదరింపు రాజకీయాలకు దిగిన కెసిఆర్

≫ ఇది తెలంగాణ భవిష్యత్తుకు సంబందించి ఎన్నికలు అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటేస్తే నష్టమే తప్ప ఎలాంటి మార్పుకాదన్నారు. కుటుంబ, అవినీతి పాలనను ఈ పార్టీలు కొనసాగిస్తున్నాయన్నారు. 10 రోజులుగా బిజెపికి ప్రజల నుంచి సానుకూల వాతావరణం కనబడుతుందన్నారు. కొందరు దొంగ కంపెనీలు పేరుతో సర్వేలు చేస్తున్నారన్నారు. ఇంట్లో కూర్చుని సర్వే నివేదికలు విడుదల చేస్తున్నారన్నారు. బిజెపి, జనసేన తరుపున మొత్తం బిసి అభ్యర్థులు బరిలో ఉన్నాయన్నారు. బిజెపి నుంచి 36 మంది, జనసేన నుంచి ముగ్గురు బిసి అభ్యర్థులు ఉన్నారన్నారు. కాంగ్రెస్ 22 మంది బిసిలకు మాత్రమే టికెట్ ఇచ్చిందన్నారు. బిఆర్ఎసన 23 మంది బిసిలకు టికెట్ ఇచ్చిందన్నారు. రెండు జనరల్ స్థానాలను కూడా దళితులకు ఇచ్చామన్నారు. 14 మంది మహిళలకు బిజెపి టికెట్లు ఇచ్చిందన్నారు.గజ్వేల్‌లో ఈటల పోటీ చేస్తారని ప్రకటించగానే ఓడిపోతామనే భయంతో కెసిఆర్ రెండు సీట్లలో పోటీ చేస్తున్నారన్నారు. ఈటల రాజేందర్ బరిలో ఉంటున్నారని చెప్పినప్పటికీ నుంచి కెసిఆర్ నిద్ర పట్టడం లేదన్నారు. కామారెడ్డిలోనూ వెంకటరామిరెడ్డి చేతిలో కెసిఆర్ ఓడిపోతారన్నారు. కెసిఆర్‌ను రక్షించడం కోసమే రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డిని రంగంలోకి దిగించాన్నారు. తండ్రికొడుకులు ఇద్దరు ఓడిపోవడం ఖాయం అన్నారు.

కెసిఆర్ కుటుంబం అంటే ప్రజల్లో కోపం ఏర్పడిందన్నారు. అందరూ వారిని వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు బానిస బతుకు మాత్రమే మిగిలిందన్నారు. గజ్వేల్, కామారెడ్డిలో కెసిఆర్‌పై వ్యతిరేకంగా చాలా మంది నామినేషన్ వేశారన్నారు. చాలా మందిని బెదిరించి నామినేషన్ ఉపసంహారణ చేయిస్తున్నారన్నారు. కెసిఆర్, అఖిలేష్ యాదవ్, శరద్‌పవార్, నితీష్‌కుమార్, క్రేజీవాల్, కుమారస్వామి ఇతర ప్రాంతీయ పార్టీల నేతలు కలిశారు. వారికి ప్రత్యేక విమానం పంపించి మరీ దావత్ ఇచ్చాడన్నారు. వారు ఒక్కరైనా ఇప్పుడు మద్దతు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ అడ్రస్ ఉండదన్నారు. పార్లమెంటు ఎన్నికల వరకు కారుకూతలు తప్ప కారు కనిపించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒక సిఎం అంటూ కెసిఆర్ విమర్శలు చేస్తునాన్రన్నారు. అదే ఢిల్లీలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే మూడు నెలలకు ఒక ప్రధాని మారతారు అన్నారు.

నవంబరు 17న రాత్రికి అమిత్ షా తెలంగాణాకు వస్తున్నారన్నారు. నవంబరు 18న నాలుగు జిల్లాల్లో సభలు ఉంటాయన్నారు. బిజెపి రాగానే మతపరమైన రిజర్వేషన్లు రద్దుచేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కూడా రపచారం చేస్తారన్నారు. కెసిఆర్ చేతకాని ముఖ్యమంత్రి అన్నారు. మెడికల్ కాలేజీలు, కెసిఆర్ చేతకాని తనం వల్లే రాలేదన్నారు. దరఖాస్తులు కూడా పెట్టలేదన్నారు. ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యాడన్నారు. ఇప్పుడు వచ్చి మెడికల్ కాలేజీలు అంటే ఎలా అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నంత వరకు అరిష్టమే. ఆయన వల్ల ప్రజలకు రవ్వంత కూడా ఉపయోగం లేదు. బిసికి ముఖ్యమంత్రిని చేయటమే బిజెపి లక్ష్యం అన్నారు.ఎన్‌డిఏ భాగస్వామిగా తెలంగాణలో పవన్ కళ్యాల్ ప్రచారం ఉంటోందన్నారు. సైన్స్‌సిటీ అంటే ఎంటో తెలియకుండా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్దమని అంబేద్కర్ చెప్పారన్నారు. ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీటలకు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేస్తామని, నా మంత్రిత్వశాఖలో పని కోసమే ఢిల్లీ వెళ్తున్నామన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందన్నారు. అయోధ్యలో హిందూ, ముస్లింల మధ్య ఘర్షణ పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. కాంగ్రెస్‌ది మైనార్టీ డిక్లరేషన్ కాదు, హిందూ, ముస్లింలను విభజించే డిక్లరేషన్ అన్నారు.

# భవిష్యత్‌కు పెద్ద పరీక్ష

≫ వారందరికీ దొడ్డు బియ్యం అందజేస్తున్నామని, డిసెంబర్ మూడో తేదీ నుంచి మేం అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 93లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉఆన్నయని, వీరందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటిస్తూ దొరల పాలన కావాలా... ప్రజల పాలన కావాలని మాట్లాడాడే గతంలో ఢిల్లీ దొరల రాష్ట్రాన్ని పాలించి ఏ విధంగా చేశారో చెప్పండి అన్నారు. ఒక్క కెసిఆర్‌ను గద్దె దింపేందుకు కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి కేంద్రం నుంచి ఎంతో మంది ప్రచారానికి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల అండదండలు ఉన్నంత సేపు ఏ ఢిల్లీ దొరలు వచ్చిన కెసిఆర్‌కు ఏం కాదని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వాలంటే హైదరాబాద్‌లో ఇవ్వరని, ఢిల్లీ నుంచే వారికి టికెట్ రావాలని, అలాంటి వారికి మనం ఎందుకు పట్టం కావాలి... ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి కావాల్సి ఉందని, కరోనా మహమ్మారి రావడం వల్ల ఆ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఆలస్యమైందని, రానున్న రోజుల్లో ప్రాజెక్ట్ నిర్మాణంలో ఆలస్యమైందని, రానున్న రోజుల్లో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నేనే పూర్తి చేసి 40 గ్రామాలకు సాగునీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. సిఎం కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాగానే మన్నెగూడెంను మండల కేంద్రం ఏర్పాటు చేసి, అక్కడ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇటీవల కాలంలో తుల ఉమ్మక్క తిరిగి సొంత పార్టీకి రావడం జరిగిందని, ఆమెకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఆమెకు బిజెపి పార్టీ వారు టికెట్ కేటాయించి బీ ఫామ్ ఇచ్చే సమయంలో బిజెపి నాయకత్వం మోసం చేసిందని, ఆడబిడ్డను మోసం చేసిన బిజెపి పార్టీకి డిపాజిట్ కూడా రాకుండా చేయాలని అన్నారు. ఆడ బిడ్డ కన్నీళ్లు పెడితే ఆ ఘోష వాళ్లకు తగులుతుందని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన గెలిస్తే వేములవాడ నియోజకవర్గంను నేను దత్తత తీసుకుంటానని అన్నారు. సిరిసిల్లను ఏరకంగా అభివృద్ధి చేశానో అదేరకంగా వేములవాడను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.




రాంచిలో బుధవారం డ్రమ్స్ వాయించి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

# కొత్త పాచికలతో పెద్ద 'సార్లు'

≫ చేయడంతో పాటు గెలిచేందుకు ఏ అవకాశం కూడా వదులుకోవ్దని కాంగ్రెస్ అగ్రనాయకత్వం తెలంగాణ కాంగ్రెస్ నేతలతో సమానంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నది. నామినేషన్ల ఉపసంహారణ ముగియడంతో బరిలో వుండే బలమైన అభ్యర్థులు ఎవరనే ముఖచిత్రం కూడా స్పష్టంగా ఆవిష్కరించబడింది. అభ్యర్థులు కూడా దానికి తగ్గట్టుగా ప్రచారసరళిని ఎంచుకుని అందులో తలమునకలైనారు. కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా వాతావర్ణం ఉండటంతో పూర్తి మెజార్టీతో అధికార పగ్గాలు పట్టడానికి బిఆర్ఎస్, బిజెపిని కట్టడి చేయడానికి జాగ్రత్తగా తెలంగాణ రాజకీయాలను గమనిస్తూ అర్థబలం, అంగబలం ఎక్కడ ఎక్కడ వినియోగించాలో కూడా కార్యచరణ చేస్తున్నారు. ఏఐసిసి ఏర్పాటు చేసిన వార్‌రూమ్‌లో నియోజకవర్గాల వారిగా బూత్‌స్థాయి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి ఈ అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళాలో మెళకువలు నేర్పినారు.ఆరు గ్యారెంటీలను ఇంటింటికి చేరేట్లు చూడటం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది ఇందులో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి ఇరువై వేల గ్యారెంటీ కార్డులను 119 నియోజకవర్గాలలో ఓటరు కుటుంబాలకుఅందజేశారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికి పంపిణీ చేసే సరళిని కూడా వార్ రూమ్ నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. అభ్యర్థులు ప్రచారంలో హడావిడిగా వుంటే తెరవెనుక జరుగాల్సిన కార్యక్రమాలను చక్కబెట్టేందుకు ఏఐసిసి వార్‌రూమ్ ప్రతినిధులు బాధ్యత తీసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. దాదాపు 78 నియోజకవర్గాల్లో బూత్‌స్థాయి కార్యకర్తలకుశిక్షణ ఇవ్వడం పూర్తైనదని కాంగ్రెస్ బూత్‌లెవల్ శిక్షణలో పాల్గొన్న మంథనికి చెందిన అజీమ్‌ఖాన్ తెలిపారు. మిగిలిన నియోజకవర్గాలకు చెందిన శిక్షణ కార్యక్రమాలు ఆదివారంలోగా పూర్తి చేసేందుకు వార్ రూమ్ యంత్రాంగం పనిచేస్తోంది. ఇప్పటి వరకు దాదాపు పదికిపైగా ఏఐసిసి బృందాలు వారం రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎక్కడెక్కడ లోటుపాట్లు వున్నాయో వాటిని అదిష్ఠానంకు రిపోర్టు చేస్తున్నాయి. అక్కడి నుంచి వాటిని దిద్దుబాటుకు అవసరమైన సలహాలతో కూడిన ఆదేశాలు వస్తున్నాయి. మరోవైపు పార్టీ అభ్యర్థిని ఈ బృందాలు కలిసి పోలింగ్ బూత్ కార్యకర్తలతో సమన్వయం చేసుకొనేందుకు వీలుగా మార్గదర్శకాలనుకూడా వివరిస్తున్నారు. వార్ రూమ్ నుంచి పోలింగ్ బూత్ కార్యకర్తతో సమీక్షలు జరపడంతో వచ్చిన ఫీడ్ బ్యాక్‌తో మరిన్ని కొత్త వ్యూహాలు చేపట్టి పోల్‌మేనేజ్‌మెంట్ తీరుకు పదను పట్టేందుకు ఏఐసిసి ప్రతినిధులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. తెలంగాణలో ఎన్నికల తేదిలు దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం మరింత ఊపందుకోనుంది. ఈనెల 17 తరువాత రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరా మల్లిఖార్జున ఖర్గే ఒక్కొక్కరు కనీసంఏడు రోజుల పాటు రాష్ట్రంలో ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పిసిసి ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల 7నుంచి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రతి రోజు మూడు నియోజకవర్గాలు ప్రచారం చేస్తున్నారు. దీని కోసం హెలికాప్టర్ సమకూర్చుకున్నారు. ఇప్పటికే ఒక హెలికాప్టర్ అద్దెకు తీసుకున్న ఏఐసిసి మరొక హెలికాప్టర్ కూడా అద్దెకు తీసుకోవాలని భావిస్తున్నది. మల్లికార్జునఖర్గే, రాహుల్, ప్రియాంక బహిరంగసభల్లో రోడ్‌షోలలో , పాదయాత్రల్లో పాల్గొంటారు. ప్రతిరోజు ఒక్కో అగ్రనేత మూడు నియోజకర్గలలో పాల్గొనేలా రూట్ మ్యాప్‌ను కూడా వార్ రూమ్‌లోని ఏఐసిసి ప్రతినిధులు సిద్దంచేస్తున్నారు. అగ్రనేతల ప్రయాణ ప్రణాళిక రూపొందించాక భద్రతాసిబ్బంది సూచనలమేరకు మార్పులు చేర్పులు జరుపుతారు.తెలంగాణలో అఖిల భారత కాంగ్రెస్ నేతలు వచ్చే పదిరోజులు ఇక్కడే మకాం వేసే అవకాశంవుంది.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
తదియ మ.12.34, మూల రా.2.16
వ.రా.12.43-2.16,
దు.ఉ.9.58-10.44
2) మ.2.30-3.15
శుభసమయం ఉ.7.50-8.20 విశాఖ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఈ రోజు మీ శక్తికి మించిన కార్యక్రమాలు నిర్వహించ వలసి వస్తుంది. అధికంగా శ్రమిస్తారు.

**వృషభం:** గౌరవనీయ స్థానాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. దైవ దర్శనం

**మిథునం:** స్థిరాస్తి వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆర్థిక పరిపుష్టిని సాధించగలుగుతారు.

**కర్కాటకం:** నిజమైన శ్రేయోభిలాషులు ఎవరన్నది తెలుసుకొనగలుగుతారు.

**సింహం:** వ్యాపారస్తులకు మధ్యస్థంగా ఉంటుంది. అసత్యమైన ఆరోపణలను త్రిప్పికొట్టగలుగుతారు.

**కన్య:** ధైర్యసాహసాలను కనబరుస్తారు. దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు.

**తుల:** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. ఇతరుల నుండి వాగ్దానాలను తీసుకుంటారు.

**వృశ్చికం:** మీకు చెడు చేయాలనుకునే వారికి కాలం తగిన గుణపాఠం చెబుతుంది. బదిలీ సూచనలు.

**ధనుస్సు:** ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మకరం:** మానసిక వత్తిడిని కలిగి ఉంటారు. ధన వ్యయాన్ని కలిగి ఉంటారు. అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** మనసుకు ఊరట కలిగించే శుభవార్తలను వింటారు. కీళ్ళనొప్పులు బాధించే సూచనలు.

**మీనం:** ఇంచుమించుగా అన్ని వనులు సానుకూల దిశలోనే ఉంటాయి. స్వగృహ యోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పల్లెల అభివృద్ధి

≫ కర్ఫ్యూలు లేని తెలంగాణ రాష్ట్రంను నేడు మనం చూస్తున్నామన్నారు. దేశంలోనే అతి ఎక్కువ వరిధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అంటే అది ఈ ప్రభుత్వ పనితీరు, కేసీఆర్ విజన్ మాత్రమేనని స్పష్టం చేశారు. రైతు బంధు సృష్టి కర్త కేసీఆర్ అని, రైతు బంధు కింద 73వేల కోట్ల రూపాయలు నేరుగా నగదు బదిలీ చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి, తెలంగాణ బిడ్డను ఓడించాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూతులో ఓటు ద్వారా ప్రజలు సమాధానం చెబుతారని, తప్పకుండా ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌నే ఆదరిస్తారని, కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అగ్రనేతలు రాక

≫ సర్కార్ 24 న ఖమ్మం, ముదిగొండ, 25 న వాజేడు, భద్రాచలం, 26 న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పోలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ 25 న వైరా, మధిర నియోజకవర్గంలోని బోనకల్, 27 న భద్రాచలం నియోజనవర్గంలోని దుమ్ముగూడెం,చర్ల, 28 న కోదాడ, హుజూర్‌నగర్‌లో పాల్గొంటారు. సుభాషిణీ అలీ 24 న జనగాం, హైదరాబాద్, విజయరాఘవన్ ఈ నెల 20 న భద్రాచలం నియోజనవర్గంలోని వెంకటాపూర్, బివి రాఘవులు 19 న పటాన్‌చెరు నియోజనవర్గాలలో జరిగే సభలు, రోడ్ షోలలో పాల్గొంటారు.

# కామారెడ్డిలో 39

≫ ఉన్నారు. 15 స్థానాల పరిధిలో 20 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అనంతరం పోటీలో ఉన్నవారి జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లాలోని 6 నియోజకవర్గాల పరిధిలో 173 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.ఇబ్రహీంపట్నంలో 28 మంది,ఎల్బీనగర్‌లో 38 మంది,మహేశ్వరంలో 27,రాజేంద్రనగర్‌లో 25,శేరిలింగంపల్లిలో 33,చేవెళ్లలో 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా



బుధవారం బోధన్‌లో జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

**● జాతీయ పార్టీలతో తెలంగాణకు ప్రయోజనం లేదు ● కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతంలోకి- రైతులు అరేబియా సముద్రంలోకి ● బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి ప్రజాఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతంలోకి... రైతులు అరేబియా సముద్రంలోకి వెళ్లడం ఖాయమని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హితవు పలికారు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి... ప్రజలు గెలిస్తేనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. విచక్షణతో ఓటు వేసి సరైన ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని... అభ్యర్థుల గుణగణాలను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ కృషి చేస్తోందని... రాష్ట్రానికి ప్రధాన శత్రువు కాంగ్రెస్‌నే అని అన్నారు. 1969లో 400 మంది ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆవేదన చెందారు. వందల మందిని పొట్టన పెట్టుకుని హస్తం పార్టీ తెలంగాణ ఇచ్చిందని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో నిజాంసాగర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టలేదా అంటూ ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే నిజాంసాగర్‌కు ఏడాది మొత్తం నిండుగా ఉంచే బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వాదేనని హామీ ఇచ్చారు. వ్యవసాయం స్థిరీకరణ జరగాలని బిఆర్ఎస్ శ్రమించిందని, వ్యవసాయ స్థిరీకరణ కోసం సాగునీటి పన్ను రద్దు చేశామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడైనా రైతుబంధు గురించి ఆలోచన చేసిందా? ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లోకి ఎలా వస్తాయి? ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దళారీ రాజ్యం మళ్లీ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతంలోకి... రైతులు ఆరేబియా సముద్రంలోకి వెళతారని సిఎం కెసిఆర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలని సిఎం కెసిఆర్ సూచించారు. రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ దుబారా అని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరి కాంగ్రెస్ గెలిస్తే రైతులకు 3 గంటల కరెంటుతో సరిపెడతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం... దళితబంధుకు జైభీమ్ అంటారని వ్యంగ్యంగా విమర్శించారు. దుర్మార్గపు కాంగ్రెస్‌ను రైతులు మట్టి కరిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లేనని ఆరోపించారు. ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో సైతం 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని సిఎం కెసిఆర్ తెలిపారు. గడిచిన పదేళ్లుగా రాష్ట్రంలో ఒక్కసారి కూడా మతకల్లోలాలు జరగలేదని బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ అన్నారు, అన్ని మతాల వారిని సమానంగా చూస్తున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సిఎం కెసిఆర్... కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకులు ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ బీడీ కార్మికులకు పింఛను ఇవ్వట్లేదని పేర్కొన్నారు. బీడీ కార్మికుల కష్టాలు స్వయంగా చూశానన్నారు. తన చిన్నతనంలో బీడి కార్మికుల ఇళ్లలో పెరిగినట్లు సిఎం చెప్పారు. బీడీ కార్మికులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ రైతుబంధు తీసేస్తామని అంటోందని కెసిఆర్ మండిపడ్డారు. రైతులకు 24 గంటల కరెంట్ వృథా అని కాంగ్రెస్ అంటోందన్న ఆయన రైతులకు 3 గంటల కరెంటే ఇస్తామని ఆ పార్టీ చెపుతుందని ధ్వజమెత్తారు. సంక్షేమ పథకాల్లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నామని సిఎంకెసిఆర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ముమ్మాటికీ లౌకికవాద పార్టీయేనని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం పదేళ్లలో రూ.12వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరికీ సంక్షేమ అందిస్తున్నామని వివరించారు. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని తెలిపారు. జాతీయ పార్టీలతో తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే హవా అని కెసిఆర్ స్పష్టం చేశారు.

ప్రజలు తమ చేతిలో ఉన్న వజ్రాయుధాన్ని సరిగా ఉపయోగించుకోవాలని సిఎం కెసిఆర్ పిలుపు నిచ్చారు. ఓటు వేసే ముందు అభ్యర్థులు, వారి పార్టీల చరిత్ర చూడాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సిఎం కెసిఆర్ ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమని పేర్కొన్నారు. ఈ పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని గమనించాలని కోరారు. పదేళ్ల క్రితం రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు, కరెంట్ లేదని ఆరోపించారు.

బిహార్‌లో ఉన్న ఆర్థిక వేత్తను తీసుకు వచ్చి సంక్షేమ పతకాలకు రూపకల్పన చేశానని సిఎం తెలిపారు. 2014లో తలసారి ఆదాయంలో తెలంగాణ 18వ ర్యాంకులో ఉండేదని, ఇవాళ తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఎదిగిందని ధీమాఇ వ్యక్తం చేశారు. ఈ పదేళ్లలో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని వివరించారు. ఇంటింటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో సాగునీటికి కొరత తీర్చేందుకే ఒక్కడ పోటీ చేస్తున్నానని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. కామారెడ్డితో పాటు ఎల్లారెడ్డిని కూడా తన నియోజకవర్గంగా భావిస్తున్నానని తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఎన్నో మోసాలు చేసిందని కెసిఆర్ విరుచుకుపడ్డారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. కాంగ్రెస్ సిఎంలు తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఆ పార్టీ నేతలెవ్వరూ ప్రశ్నించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చి ప్రజల సొమ్ము వృథా చేస్తున్నానని కాంగ్రెస్ నేతలు అంటున్నారని విమర్శించారు. రైతుబంధు వృథా కాదు అని మీరు బావిస్తే... కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలను కోరారు. రైతుబంధు అనేది దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదని వివరించారు. ఓటు వేసే ముందు అభ్యర్థులు, వారి పార్టీల చరిత్ర చూడాలని, ప్రజలు తమ చేతిలో ఉన్న వజ్రాయుధాన్ని సరిగా ఉపయోగించుకోవలని సూచించారు. రాష్ట్రంలో నీటి తీరువా, పాత బకాయిలు రద్దు చేశామని కెసిఆర్ పేర్కొన్నారు. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ధ్వజమెత్తారు.

# మధుయాష్కీ ఇంట్లో పోలీసు తనిఖీలు



అడిషనల్ డిసిపితో మాట్లాడుతున్న మధుయాష్కీ

**హాయత్‌నగర్‌లో అర్థరాత్రి ఉద్రిక్తత.. దాడులకు భయపడేది లేదు**

**హైదరాబాద్ (హాయత్‌నగర్), నవంబరు 15, ప్రభాతవార్త:** హాయత్‌నగర్‌లో ఎల్.బి.నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి నివాసంపై మంగళవారం అర్ధరాత్రి పోలీసులు దాడిచేయడం ఉద్రిక్తతకు దారితీసింది. నగదును పంచుతున్నారంటూ ఫిర్యాదు రావడంతో అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, ఏసీపీ భీంరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఓటీ, విజిలెన్స్, ఈసీ ఫ్వయింగ్‌స్క్వాడ్ పోలీసులు వినాయక్‌నగర్‌లో మధుయాష్కి బసచేసిన ఇంటిపై మూకుమ్మడి దాడికి దిగారు. ఈ క్రమంలో మధుయాష్కికి, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. మీకు ఎవరు ఫిర్యాదు ఇచ్చారు... సెర్చింగ్ వారంట్ లేకుండా ఇంట్లోకి ఎలా వస్తా రంటూ మధుయాష్కి పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ఓటమి భయంతో అధికార పార్టీ పోలీసులతో దాడులు చేయిస్తుందంటూ ఆరోపించారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. దాడుల సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది.

ఈ క్రమంలో మధు యాష్కి ఉంటున్న ఇంటి యజమాని ఇంట్లో సైతం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బీరువాలో 5.50 లక్షల రూపాయలు లభించాయి. అయితే ఇంటి యజమానికి సదరు నగదుకు సంబంధించిన ఆధారాలు చూపడంతో వాటిని అతనికే ఇచ్చివేసి వెళ్లిపోయారు. అనంతరం మధుయాష్కి మాట్లాడుతూ... దాడులకు భయపడేది లేదని... పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత పట్టుదలగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా... ఈ సంఘటనపై హాయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థి డబ్బులు పంచుతున్నారంటూ డయల్ 100కు ఫిర్యాదు వచ్చిందన్నారు. దీంతో ఎలక్షన్ కమిషన్‌కు సమాచారం అందించి వారి అనుమతి తోనే తనిఖీలు నిర్వహించామన్నారు. ఎవరికీ అనుకూలంగా... ఎవరికీ వ్యతిరేకంగా పని చేయమని... ఎలక్షన్ కమిషన్ ఆధీనంలో వారి ఆదేశాల మేరకు మాత్రమే తనిఖీలు చేశామన్నారు.

# ప్రముఖుల ఇళ్లలో ఐటి సోదాలు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర ప డుతున్న వేళ రాజకీయ పార్టీల నాయ కులు, ఫార్మా కంపెనీల నిర్వాహకులను ల క్ష్యం చేసుకుని ఐటి శాఖ సోమవారం నుంచి నిర్వహించిన దాడులు బుధవారంతో ముగిశాయి. రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి బంధువుల ఇళ్లతో పాటు ప్రముఖ ఫార్మా కంపెనీల నిర్వాహకుల ఇళ్లు, కార్యాలయాలలో ఈ దాడులు జరగడం తెలిసిందే.

ఈ దాడులు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో కొనసాగాయి. ప్రముఖ ఫార్మా కంపెనీ రెడ్డి ల్యాబ్స్ డైరక్టర్ నరేంద్ర రెడ్డి, మరో ఫార్మా కంపెనీ డైరక్టర్ ప్రదీప్‌రెడ్డి ఇంట్లో వరుసగా సోదా లు నిర్వహించారు. ప్ర దీప్ రెడ్డి సబితా ఇంద్రా రెడ్డి కుమారుడు కార్తిక్ రెడ్డికి సమీప బంధువు కావడం గమనార్హం. దాడుల సందర్భంగా మూడు రోజుల వ్యవధిలో పది కోట్ల రూపాయ ల వరకు నగదును, పెద్ద ఎత్తున పత్రాలను ఐటి అధికారులు జప్తు చేశారని తెలిసింది. కాగా ఈ దాడులకు సంబంధించి ఐటి శాఖ ఎలాంటి వివరాలు వెల్లడిం చేందుకు ఇష్టపడక పోవడం విశేషం. ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లాకు చెం దిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్, ఆ పార్టీ మహిళా నేత పారిజాత నరసింహా రెడ్డి, మరో సీనియర్ నేత జానారెడ్డి ఇళ్లతో పాటు కార్యాలయాలలోనూ ఐటి అధికా రులు సోదాలు నిర్వహించడం తెలిసిందే.

# బంగాళాఖాతంలో రెండు తుపాన్లు!

## ఇప్పటికే కొనసాగుతున్న అల్పపీడనం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో రెండు తుఫానులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం కొనసాగుతోంది. తాజాగా మరొక అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటించింది. వీటిలో ఒక అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని స్పష్టం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆ తర్వాత పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని తెలియచేసింది. రెండు చిన్న తుపానులు కలిపి ఒక పెద్ద తుపానుగా మారే వీలుందని తెలిపింది. మరోపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన రెండ అల్పపీడనాల ప్రభావంతో ఒడిశా తీర ప్రాంతంలో గంటలకు 45 కిలోమీటర్ల నుండి 65 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి గాలుల వేగం పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ల వద్దని హెచ్చరికలు జారీ చేసింది. అలాగే దీని ప్రభావంతో తెలంగాణలోనూ అక్కడక్కడా వర్షాలు కురిసే వీలుందని వివరించింది. కాగా ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ నికోబర్ దీవుల సమీపంలో ఉన్న అల్పపీడం ఈ నెల 16వ తేదీన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయు గుండంగా మారే ముందు పశ్చిమ వాయువ్య దిశగా పయని స్తుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అనంతరం ఇది ఉత్తర ఈశాన్య దిశగా తిరిగి వక్రంగా మారి ఈ నెల 17వ తేదీన ఒడిశా తీరంలో వాయువ్య బంగాళాఖాతం లోకి చేరుతుందని తెలిపింది. మరపక్క వాతావరణ శాఖ మరొక వాయు తుపాను ప్రసరణనను గుర్తించింది. బంగాళాఖాతం నైరుతి భాగాలపై ఏర్పడిన ఇది అల్పపీడనంగా మారే వీలుందని పేర్కొంది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలై ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త** కరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాములు వారి దర్శనార్థం వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సదరన్ రైల్వే ప్రయాణికుల ముఖ్య ట్రాఫిక్ మేనేజర్, దక్షిణ మధ్య య రైల్వే సంబంధిత ఉన్న తాధికారులకు రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకు ఈ మ ఏరకు సమ్మతి కోరినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. కాకినాడ నుంచి కొట్టయాం వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, 23, 30 తేదీల్లోను, డిసెంబర్ 7, 14, 22, 28, జనవరి 2024లో 04, 11, 18 తేదీల్లో ప్రతి గురువారాల్లోను, తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి కాకినాడలో మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18, 25, డిసెంబర్, 02, 09, 16, 23, 30, జనవరి 2024లో 6, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో నడుపుతున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కొల్లాంల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కోల్లాం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26, డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో నర్సాపూర్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో ఈ నెల 20, 27, డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో కొట్టయాం నుంచి నర్సాపూర్‌కు బయల్దేరుతుంది. మచిలీపట్నం నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13 తేదీల్లో ప్రతి శనివారాల్లో



మచిలీపట్నం నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయం నుంచి మచిలీపట్నంకు వెళ్లేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో బయల్దేరుతుంది. సికింద్రాబాద్ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25, డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం న ఉంచి కాచిగూడ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17, 24 డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 13, 20 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరుతుంది. విజయవాడ నుంచి క ఒట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో విజయవాడ నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. ఆదిలాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 11, 18, 25, జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో ఆదిలాబాద్ ను ంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్ స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరుతుంది. నాందేడ్-కొల్లం- నాందేడ్‌ల మ ధ్య కూడా శబరిమలైన ప్రత్యేక రైలు సర్వీసులను నడిపేందుకు కారిడార్ బ్లాక్ సాంకేతిక పనులు జరుగుతున్నందున ఈ రెండు రైలు సర్వీసులను ఈ రెండు మార్గాల్లో నడిపేందుకు సాధ్యం కాకపోవచ్చు అని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.



# జీయర్‌ను కలిసిన పాపా రాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** విజయవాడలో శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వికాస్ తరంగిణి అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపా రాయుడు బుధవారం కలిశారు. స్వామి వారి తిరు నక్షత్రం సందర్భంగా స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జియ్యర్ స్వామి వారి జన్మస్థలం మండపేట మండలం ఆర్తమురు కావడంతో స్వామి వారు గ్రామ యోగక్షేమాలు పాపా రాయుడిని అడిగి తెలుసుకున్నారు. పేరు పేరున అక్కడి వారిని అడిగారు. గ్రామం సుభిక్షంగా ఉంటుందని జియ్యర్ స్వామి ఆశీర్వదించారు.

# దస్తగిరి పిటిషన్‌పై విచారణ 20వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితు డుగా వుండి అప్రూవర్‌గా మారిన దస్తగిరి నాం పల్లి సిబిఐ కోర్టులో కొత్తగా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 20వ తేదీకి వాయి దా పడింది. వివేకా హత్య కేసులో తనను నింది తుడి జాబితా నుంచి తొలగించి కేవలం సాక్షిగానే పరిగణించాలని దస్తగిరి మంగళవారం పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్ బుధవారం విచారణకు వచ్చింది. ఈ కేసులో విచారణ సందర్భంగా కౌన్సిల్ లేకపోవడంతో దస్తగిరి తరపు న్యాయవాది సమయం కావాలని కోరారు. దీంతో నిందితులకు ఇచ్చిన హార్డ్ కాపీలను కూడా దస్తగిరి కోర్టు నుంచి తీసుకోలేదు.

# తిరుగుబాటుదారులను దారికి తెచ్చుకున్న కాంగ్రెస్

**హామీలు, బుజ్జగింపులతో రెబల్స్ మనసు మార్పు**
**ఉపసంహారణలతో ఊపిరి తీసుకున్న కాంగ్రెస్ నేతలు**

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ఉపసంహారణలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఊపిరి తీసుకొనేలా చేసింది. నామినేషన్ల ఉపసం హార ణకు బుధవారం చివరిరోజు కావడంతో తెల్లవారు జామునే తిరుగుబాటు అభ్యర్థుల ఇళ్ళకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం చేరుకొని బుజ్జగింపులపర్వం మొదలు పెట్టింది. కాంగ్రెస్ గెలిస్తే భవిష్యత్‌లో వరించే పదవులు వారికి వివరించి మభ్యపెట్టారు. కాంగ్రెస్ పార్టీకి కీలకమైన చోట్ల తిరుగుబాటు బెడద లేకుండా చేసుకోవడంతో కృతార్థులైనారు. కాంగ్రెస్ నాలుగు విడుతలుగా శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.

టికెట్టు రాని వారు కొందరు తమ రాజకీయభవిష్యత్ వెతుక్కొంటూ అదిష్ఠానంపై కోపంతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలో చేరినారు. అలా వివిధ పార్టీలలో చేరినవారిని కూడా జానారెడ్డి నాయకత్వంలోని బుజ్జగింపుల కమిటీ, కెసివేణుగోపాల్, మాణిక్యరావ్ ఠాక్రే నేతృత్వంలో దారిలోకి తెచ్చుకుని సొంత గూటికి తీసుకొచ్చారు. అయితే కొంత మంది నామినేషన్ల పర్వం కొనసాగేంతవరకు తిరుగుబాటుచేస్తూనే వచ్చినారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్టు రాని ఆ నాయకులు తిరుగుబాటు జెండా ఎత్తి ఎన్నికల బరిలో దిగడానికి నామినేషన్ వేశారు. కాని నామినేషన్ ఉపసంహారణ రోజు వారి కోపం నీళ్ళు చల్లిన పాలపొంగులా చల్లబడ్డది. సూర్యపేట నియోజకవర్గం అభ్యర్థి నిర్ణయం కత్తిమీద సాములా అదిష్ఠానంకు మారడంతో నామినేషన్ చివరి రోజున అభ్యర్థి పేరును ప్రకటించారు. దానితో సూర్యపేటలో టికెట్టుదక్కని పటేల్ రమేష్ తిరుగుబాగుటు అభ్యర్థిగా బరిలో నిలిచారు. దీనితో రాష్ట్రం మొత్తం సూర్యపేట వైపు దృష్టి పెట్టింది. ఏఐసిసికి కార్యదర్శి రోహిత్‌చౌదరి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి సూర్యపేటకు బుధవారం తెల్లవారుజామునకు చేరుకొని ఉపసంహారణ కోసం ప్రాధేయపడ్డారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వచ్చే అవకాశాలు వివరించారు. దామో దర్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని ఆయన మొత్తానికి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో దండెం రామిరెడ్డి అనే తిరుగుబాటు అభ్యర్థి కూడా ఉపసంహారణ చేసుకున్నారు. ఇదే నియోజక వర్గంలో బిఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి డబ్బికార్ శ్రీనివాస్ అతని అనుచరులు నామినేషన్ ఉపసంహారణచేసుకొని కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం ఇచ్చేలా కృషిచేస్తామని రంగారెడ్డి శ్రీనివాస్‌కు హామి ఇచ్చారు. జుక్కల్‌లో గంగారం, బాన్సువాడలో బాలరాజు, డోర్నకల్‌లో నెహ్రూనాయక్, వరంగల్ వెస్ట్‌లో జంగా రాఘవరెడ్డి, సిరిసిల్లలో ఉమేష్‌రావు నామినేషన్ ఉపసంహారణ చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎల్‌బినగర్‌లో కొమరవెల్లి రాజిరెడ్డి అనే స్వ తంత్ర అభ్యర్థి మధుయాష్కీకి మద్దతుగా నామి నేషన్ ఉపసంహారణ చేసుకున్నారు. ఆర్టీసి కార్మి కులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇప్పించాలనే డిమాండ్ తో ఆయన ఎన్నికల బరిలో నిలబడటంతో మధుయాష్కీ ఆయన డిమాండ్ న్యాయమైనదని దానికి కాంగ్రెస్ మద్దతు ఉంటదని తెలపడంతో ఆయన నామినేషన్ ఉపసంహారణ చేసి మధుయాష్కీకి మద్దతు తెలిపారు.

కాంగ్రెస్ మొత్తానికి సొంతపార్టీ తిరుగుబాటు దారులను మాత్రమే కాకుండా ఇతర కారణాలతో నామినేషన్లు వేసిన వివిధ స్వతంత్ర అభ్యర్థులను పోటీ నుంచి విరమింప జేయడంలో అదిష్ఠానం విజయం సాధించింది,

# సోమవారాల్లో కార్తీకదీపోత్సవం

## 3వేలమంది గృహస్థులకు అవకాశం

**తిరుమల, నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే సోమవారాల్లో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లు భక్తిభావం ఉట్టిపడేలా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఈనెల 20వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వెనుక ఉన్న మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే నవంబర్ 27న కర్నూలులోని ఏపిఎస్‌పి మైదానంలో, డిసెంబర్ 11వతేదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లోని కాళీమాత ఆలయానికి ఎదురుగా దీపోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రెండేళ్ళుగా దాతల సహకారంతో దీపోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా తిరుపతిలో 2వేలమంది, మిగిలిన రెండు చోట్ల 3వేలమంది గృహస్థభక్తులకు అవకాశం కల్పిస్తామని అంచనా వేస్తున్నామన్నారు. కార్తీకమాస సోమవారం దీపోత్సవాలు నిర్వహణపై బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, సుబ్రమణ్యం, విజిఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులుతో కలసి ఆమె సమీక్షించారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మిపూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

వార్త


లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

- మాథ్యూగ్రీన్

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?


మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమేకానీ పోరాటం త్రికరణశుద్ధి లేదనేచెప్పాలి. ఈ రెండు వ్యసనాలు ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మంచానికే పరిమితమై కృంగి కృశించిపోతున్నారు. లక్షలసంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో,ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలం మోసం చేయొచ్చు కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసినవారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు,రాజులు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఆదరాభిమానం పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. అక్రమ సారాను నిరోధించలేక చీప్ లిక్కర్లను ప్రవేశపెట్టారు. బెల్ట్‌షాపుల పేరుతో చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్‌లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు దర్యాప్తులలో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడినవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారేననేది పోలీసుల గణాంకాలే వెల్లడిస్తున్నాయి.వీటన్నింటిని విస్మరించి మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. రాబోయే యేడాది ఒక్క తెలంగాణలోనే నలభైవేల కోట్ల రూపాయలకుపైగా మద్యం ఆదాయం ఉండవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసమే పెంచిపోషిస్తున్నట్లు పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. అవేమీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింపచేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు.పొగతాగేవారే కాదు వారుతాగి వదిలిన పొగను పీల్చే చుట్టుపక్కల ఉన్నవారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగతాగడం ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని, అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటినుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు.బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధించే ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. ఆ చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడి పరిశ్రమ ప్రత్యక్షంగానో పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకు తెరువుఇస్తున్నమాట కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రులకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈవాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. మరెంతోమంది కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకపెద్దలు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అందుకే అది ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. దీనికి అప్పుడే పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణ సాధ్యంకాని, అమలు చేయలేని చట్టాలు చేస్తే ప్రభుత్వమే నవ్వులపాలుకాక తప్పదు.

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపోక్రేట్స్

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువుల పట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీ కృష్ణదేవరాయలు

# ప్రజావాక్కు

## మొక్కలు నాటేందుకు జాతీయ సెలవు

తూర్పు ఆఫ్రికాఖండ దేశమైన కెన్యా పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. దేశ విస్తీర్ణంలో ప్రస్తుతం ఏడు శాతంగా ఉన్న అడవులను రాబోవు పదేళ్లలో 10 శాతానికి పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల13న దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ విధిగా పాల్గొనడానికి ఆరోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించింది. కెన్యా ప్రభుత్వం 2032 నాటికి దేశవ్యాప్తంగా 15 బిలియన్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రతి కెన్యాపౌరుడు కనీసం రెండు మొక్కలు విధిగా నాటాలని పర్యావరణ మంత్రి పిలుపునిచ్చారు. పర్యా వరణ మార్పులు, అడవుల నరికివేత, వాయుకాలుష్యం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తదితర సమస్యల నుంచి కొంత మేర బయటపడడానికి ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## డిఎస్సీ నోటిఫికేషన్ ఇంకెప్పుడు?

ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర యేళ్లు పూర్తయినా ఇప్పటి వరకు ఒక్కడిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం నిరుద్యోగులను ఆందోళనలో ముంచివేసింది. వయస్సు మీరి అభ్యర్థులు ఏంచేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ విద్యాశాఖ మంత్రి పొంతనలేని మాటలు, ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి మెగా డిఎస్సీ అంటూ ఇప్పుడు నోరు మెదపకపోవడం, కనీసం మినీడిఎస్సీ అయినా ప్రకటించకపోవడం తో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. 2024 ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అయినా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

## ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలాకీలకమైనవి. డెమోక్రసీగురించి అందరికీతెలియాలి.రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపనచేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది.ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

- ఎం.చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

## ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలి

కొవిడ్ కారణంగా మరణించిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హతగలవ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశంఇవ్వాలి.ఈ యేడాది జులైలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగుల కుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతిక కారణాలు అడ్డు తగులుతున్నాయి.తగు సవరణలద్వారా ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయులు కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వంఇవ్వాలి. 164 ఆదర్శపాఠశాలలు ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్ పిజిటిలు, టిజిటిలు డిఎస్సీ ద్వారా ఎంపికైన సిబ్బంది పనిచేస్తున్నారు. 2014 నుండి 2023 మధ్యకాలంలో ఇతర కారణాలతో చనిపోయిన సిబ్బంది కుటుంబాలు కూడా కారుణ్యనియామకాల కోసం ఎదురు చూస్తునారు.

-బడగల సురేశ్, శ్రీకాకుళంజిల్లా

## మెరుగైన సేవలు అందించాలి

సెల్‌ఫోన్ కంపెనీలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి.ప్రతి సెల్‌ఫోన్ కంపెనీలు రీచార్జ్ ఛార్జీలు పెంచి వేస్తున్నాయి. రీచార్జ్ పేరుతో అధిక డబ్బులు వస్తున్నప్పటికీ సేవలు అందించడంలో విఫలమవుతున్నాయి. వినియోగదారులు పెరిగిపోవడంతో సెల్ సిగ్నల్స్ అందకపోవడం, మొబైల్ ఫోన్ ఆన్‌లో ఉన్నప్పటికీ స్విచ్ ఆఫ్ అని కూడా వస్తుంది.పెరుగుతున్న సెల్‌ఫోన్ వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టు సెల్‌టవర్లు పెంచి మెరుగైన సేవలు అందిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రజల కోసం పనిచేయాలి

ప్రతి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసంపనిచేయాలి. తమ సొంతలాభాల కోసంకాదు. చాలామంది మంత్రులు కోట్లాది రూపాయలు ప్రజలధనాన్ని కొల్లకొట్టి వారి పొట్టనింపుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు, వితంతువు పింఛన్లు వగైరా వారికి అందకుండా మధ్యలోనే స్వాహా చేస్తున్నారు. ఇలావారు పదవిపోయినప్పుడు ఇవి బయటకు వస్తున్నాయి. పదవిలో ఉండగా పెద్ద మనుషుల్లా చెలామణి అవుతున్నారు. పాలకుల ధోరణిలో మార్పు రావాలి.

-ఇ.వి సుందరి, కంచరపాలెం, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న కాలుష్యాలతో జీవ మనుగడకు ముప్పు!

*హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గిం చేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసా యన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి.*

దుంగ జయరాం

జీవం ఉన్న మనుషులు, జంతువులు, మొక్కలతోపాటుగా జీవం లేని గాలి, నీరు, నేల, వాతావరణాల సమాహారాన్నే పర్యావరణం అని అంటారు. మన చుట్టూ ఉండే పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం శారీరకంగా, మానసికంగా అంత ఆరోగ్యంగా ఆనందంగా ఉంటాం.ఒక నిర్దిష్ట ప్రాంతం రసాయన, భౌతిక, సాంస్కృతిక వాతావరణాన్ని ఆప్రాంత పర్యావరణం ఆరోగ్యం అని అంటారు. ఇది ఆ ప్రాంత కాలుష్యస్థాయి, జీవావరణంలో వైవిధ్యం పరిశుభ్రమైన తాగునీరు అందుబాటు, పారిశుధ్యం పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. మానవాళి జీవనానికి పర్యావరణానికి దగ్గర సంబంధం ఉంది. ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలకారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకుపైగా మరణాలు సంభవించడమే గాక 100 కంటే ఎక్కువ అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని, కనీసం 155దేశాలు తమ పౌరులకు జాతీయ చట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూమి, వాయు, జల, రసాయనిక కాలుష్యం వంటి పర్యావరణ ప్రమాదాలతో ముడిపడి ఉన్న సమస్యలతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాల్లో 23శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో నివేదించబడింది. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధి, ఆహార భద్రతకు ముప్పుతెస్తుంది. గత పదిసంవత్సరాల నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూవస్తుంది. శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ఈ యేడు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు, తుఫానులు, సాధారణం అయిపోయాయి. పర్యావరణంలో మార్పులు సూక్ష్మజీవుల మనుగడను ప్రభావితం చేయడమే కాకుండా వైరస్‌ల వ్యాధిని సులభతరం చేస్తుంది.180 దేశాల పర్యావరణ పనితీరుకు సంబంధించి యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలు 40 సూచీల ప్రామాణికంగా ఆయా దేశాల ర్యాంకులను ప్రపంచ పర్యావరణ పనితీరు సూచీ (ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ -ఇ.పి.ఐ) 2022ను ప్రకటించాయి. ఈ నివేదికలో మొదటి ఐదు స్థానాల్లో డెన్మార్క్ 77.90 స్కోరుతో మొదటిస్థానంలో నిలువగా యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, మాల్టా,స్వీడన్ దేశాలు తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. ఆయా దేశాల స్కోరులు 72.70 నుండి 77.90 మధ్యలో ఉన్నాయి. ఇండియా 18.9 స్వల్ప స్కోరుతో చిట్టచివర స్థానాన్ని పొందింది. మనముందు మయన్మార్ 179, వియత్నాం 178, బంగ్లాదేశ్ 177, పాకిస్థాన్ 176వ స్థానాలలో ఉన్నాయి. మే 2023 నాటికి వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుంది.అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు 20డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో మంచు కరుగుతుంది.




క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల సంఖ్య 1970, 2016 మధ్య సగటున 68శాతం క్షీణించాయని ప్రపంచ వన్యప్రాణి నిధి (వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్) ఇటీవల ఒక నివేదికలో తెలిపింది. వీటి తగ్గుదల వలన జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి, కాగితాలు తయారు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక కోటి హెక్టార్లకు పైగాచెట్లను నరకడం వలన అటవీ ప్రాంతం తగ్గుతుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇది ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10 శాతం మాత్రమే కలిగి ఉండవచ్చు. ఇదిఇలా కొనసాగితే రాబోయే 100 సంవత్సరాల్లో అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. సముద్రాలు ఇప్పుడు సంవత్సరానికి సగటున 3.2 మి.మీ మట్టం పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వీటి మట్టం దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల తీర ప్రాంత ముంపునకు కారణమై అక్కడ నివాసముండే 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వలసవెళ్లడం జరుగుతున్నది. దీని కారణంగా వీరు వెళ్లేప్రాంతాల్లో జనాభా పెరగడమే కాకుండా అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతున్నాయి. మహాసముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డైయాక్సైడ్‌లో 30శాతాన్ని గ్రహిస్తున్నాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన జలచరాలకు ముప్పుతోపాటుగా 2050నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. దీనివలన సముద్రాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3-6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దానికంటే చాలా తక్కువగా ఈ పదార్థం ఉంది. ఇది నేల కోతకు సంకేతం. నేల కోత వలన నేల కాలుష్యం ఏర్పడుతుంది. వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి.విద్యుత్ ఆధారిత వాహనాలను విరివిగా వాడాలి. హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గించేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసాయన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వకూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి. ●

# సమస్యల పరిష్కారానికి సహనమే శరణ్యం

ఐ.ప్రసాదరావు


హత్యలు, ఆత్మహత్యలు,దాడులు, ప్రతిదాడులు, ఘర్షణలు, సంఘర్షణలు, యుద్ధాలు, ప్రచ్ఛన్నయుద్ధాలు ఇటువంటి అన్ని సంఘటనలకు ప్రధాన కారణం సహనం లేకపోవడమే. కుటుంబ సమస్యలు మొదలుకొని ప్రపంచ దేశాల సమస్యల వరకూ సాధారణంగా కనిపించే కారణం సహనం లేకపోవడమే. భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కుటుంబ సభ్యుల మధ్య అనైక్యత,వివిధదేశాల మధ్య ఘర్షణలకు కారణం సహనం లేకపోవడమే అని గ్రహించాలి.సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం,ఆర్థిక అరాచకాలకు, అహంకారానికి, మూర్ఖత్వానికి, నియంతృత్వ విధానాలకు రకరకాల ఇగోల వలన ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అనేక సమస్యలకు కారణం. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-పాలస్తీనాపై దాడులకు కారణాలు కూడా సహనం లేకపోవడమే. అదుపులేని దాడుల ద్వారానే సంభవిస్తున్న అనేక మరణాలకు, విపత్తులకు కారణం అవుతుంది. మానవాళి మనుగడకు ప్రమాదం అడుగడుగునా వెంటాడుతూనేఉంది. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశానికి శాంతి,అహింస,సత్యంవంటి ఆయుధాల ద్వారాస్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాలు ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి నవంబర్ 16వ తేదీనప్రపంచ సహన దినోత్సవం జరుపుతుంది. అందరూ ఆచరించినప్పుడు మాత్రమే ఈ జగత్తు అంతా 'సర్వే జనా సుఖినోభవంతు' అనే భావన వర్ధిల్లుతుంది. భార్య టి.వి ఛానల్ మార్చలేదు అని భర్త ఆత్మహత్య చేసుకోవడం, తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య చేసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెళ్లైన మూడు రోజులకే విడాకులు వంటి వార్తలు తరచూ ఇటీవలకాలంలో అనేక సామాజికమాధ్యమాల్లో చూస్తున్నాం, వింటున్నాం. ఎంత బాధాకరం.చిన్న చిన్న విషయాలకు తెగతెంపులు, మరణమే మార్గం అనే భావన నేటి సమాజంలో పెరిగిపోవడానికి ప్రధాన కారణం సహనం లేకపోవడమే.దీనికి ప్రధానకారణం వివేచన కోల్పోవడం. మంచి చెడుల మధ్య వ్యత్యాసం గమనించకపోవడం.శారీరక శ్రమతగ్గి,మానసిక ఒత్తిడి పెరగడం అనిఅందరూ గ్రహించాలి. ప్రస్తుత ప్రపంచంలో చిన్న వయస్సునుంచే చదువు పేరుతో, ర్యాంకులు గ్రేడులు అనే లక్ష్యంతో ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. తదుపరి లక్షలు సంపాదించుటయే జీవితగమ్యంగా మారడంతో అసలు సమాజంలో ఎలా బతకాలి? తోటివారితో కలిసి మెలిసి ఎలా జీవించాలి. కష్టసుఖాలు ఎలా ఎదుర్కోవాలి. అనేభావన లేకుండా నేటితరం ఎదగటమే అనేక సమస్యలకు కారణం అనిగ్రహించాలి.కుటుంబ సభ్యుల మధ్య తల్లిదండ్రులు, పిల్లలకు మధ్యసంబంధాలు బలహీనపడటమే అసహనానికి కారణం అని అందరూ గ్రహించాలి. సహనం, సర్దుబాటు ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారం అని గుర్తించాలి.నీతికథలు, నైతిక విలువలు, మానవీయ విలువలు నేర్పాలి. సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేయాలి. సిలబస్‌లో వీటిప్రాధాన్యత పెంచాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలకు,దాడులకు కూడా ప్రధాన కారణం సహనం లేకపోవడమే. పాలకులు శాంతి,సహనం ద్వారా సమస్యలకు పరిష్కారం చేయకుండా,ఏకపక్షంగా యుద్ధాలకు పాల్పడటం, ఇటువంటి దేశాలకు సామ్రాజ్యవాద దేశాలు సహకరించడం వలన ప్రతీ రోజూ ప్రపంచంలో ఏదో ఒకచోట దాడులు అణిచివేతలు, హింసలు జరుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి కూడా నిస్సహాయంగా చూస్తూ ఉన్నపరిస్థితి మనం అందరం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం.భవిష్యత్తు ఆధిపత్య దేశాల చేతుల్లో ఇతర దేశాల ప్రజలు బలైపోవడమేనా?ఇకనైనా అన్ని దేశాలు అంతర్జాతీయ న్యాయసూత్రాలు ఆచరించాలి. సమస్యలు పరిష్కారానికి శాంతి,సహనం, సర్దుబాటు, స్నేహ సంబంధాలే మార్గాలు అని గ్రహించాలి. పాటించాలి. కళింగయుద్ధంలో విజయం సాధించిన అశోకుడుకూడా యుద్ధాలవలన కలిగే ప్రయోజనం శూన్యం అని గ్రహించి, సమస్త మానవాళికి శాంతి, సహనం వంటి అంశాల ప్రచారానికి ప్రాముఖ్యత ఇచ్చిన మాట మరువరాదు. మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ మాటలు ప్రతీఒక్కరూ ఆచరించాలి. పుట్టిన ప్రతిజీవి ఈ భూమిపై శాంతియుతంగా జీవించాలంటే సహనం ద్వారానే సాధ్యమని గ్రహించాలి.అలాగే మానవుడు మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి వ్యాయామం, యోగా, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి.నిద్రకు తగిన సమయం కేటాయించాలి. కుటుంబ సభ్యుల మధ్యసంబంధాలు మెరుగుపడాలి. హింసను ప్రేరేపించే సీరియల్స్, సినిమాలను నిషేధించాలి. పిల్లల స్నేహాలపై, సామాజిక మాధ్యమాలు, అలవాట్లు,ప్రవర్తనలపై తల్లిదండ్రులు అజమాయిషీ ఉంచాలి. సంపాదనకంటే శాంతి, సహనం, సర్దుబాటు, సమాజంలో ఆనందంగా జీవించడానికి, మానవ నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయడమే ఈ సహన దినోత్సవ పరమార్థం అని గ్రహించాలి. ●

# బస్తర్‌లో మావోల ప్రభావం తగ్గేనా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్ రాష్ట్ర శాసనసభకు ఈ నెల 17న రెండవ విడత పోలింగ్ జరగనున్నది. తొలివిడత పోలింగ్ ఈ నెల 7న జరిగింది. కాంగ్రెసు, బిజెపి, సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, అజిత్ జోగి కుమారుడు అవిత్ నేతృత్వంలోని పార్టీ ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నాయి. మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీల ప్రచారహోరు జోరులో మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ పిలుపు వెలవెలబోయింది. మావోల కంచుకోటగా భావించే బస్తర్‌లోని 12 నియోజకవర్గాల్లో జరిగిన తొలివిడత పోలింగ్‌లో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 71శాతం ఓట్లు పోలైనట్టు అధికారులు ప్రకటించారు. భానుప్రతాప్ పూర్‌లో ఏకంగా 79 శాతం పోలింగ్ జరిగింది. ఆ రకంగా బస్తర్‌లో సమాంతర ప్రభుత్వం కొనసాగుతోందన్న మావోయిస్టుల ప్రాభవం, ప్రభావం పూర్తిగా మసకబారిన విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తమ ఉనికిఏదో మేరకు ప్రదర్శించాలనుకుని పోలింగ్ రోజు కొన్ని హింసాత్మక సంఘటనలకు తెగబడ్డారు. ఐఈడి బాంబు పేల్చగా కొందరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఇన్‌ఫార్మర్ల పేర ముగ్గురు అమాయక ఆదివాసీలను హత్యచేశారు. ఓ బిజెపి నాయకుడిని కాల్చి చంపారు. అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగినా ఎక్కడా పోలింగ్ ప్రక్రియ ఆగలేదు. నవంబర్ 2న ప్రధాని మోడీ బస్తర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. అదేరోజు మావోలు పోలీసు ఇన్‌ఫార్మర్లు అంటూ ముగ్గురు గ్రామీణుల్ని కాల్చిచంపారు. అలాగే నారాయణపూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దూబేను హతమార్చారు. ఈ ఘటనల అనంతరం భద్రతా బలగాలు గాలింపు జరపగా మావోల డంప్ ఒకటి బయటపడింది. అందులో మావోయిస్టు సాహిత్యం, వివిధ డాక్యుమెంట్లతోపాటు కొంత సామాగ్రి లభ్యమై నట్టు పోలీసులు ప్రకటించారు. అందులోని 'విస్తార్' పేర బస్తర్‌లో ఎలా విస్తరించాలో, ఎలా దూసుకుపోవాలో తెలిపే డాక్యుమెంట్ కీలకమైనదిగా భావిస్తున్నారు. రెడ్‌జోన్‌ను మరింత పటిష్టపరిచే ప్రణాళిక సైతం వారికి లభించిందని తెలుస్తోంది.వాస్తవానికి బస్తర్ తమ కంచుకోటగా, విముక్తి ప్రాంతాలున్న ప్రదేశంగా అబూజ్ మార్చి ఉన్న శత్రుదుర్భేధ్య అడవిగా భావిస్తూ బయటి ప్రపంచానికి బస్తర్‌లో తమ (మావోల సమాంతర) ప్రభుత్వమే కొనసాగుతోందని, దాని పరిధి ప్రతి సంవత్సరం విస్తరిస్తోందని ఆ విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నామని అదే విస్తార్ ప్రణాళిక అని ఎంత గొప్పలు చెప్పుకున్నా అదంతా డొల్ల అనిమొన్నటి పోలింగ్ సరళి తెలియచేస్తోంది. 71 శాతం పోలింగ్ జరిగిందంటే మావోల ఎన్నికల బహిష్కరణ నినాదం ఏమాత్రం పనిచేయలేదని ప్రధాని మోడీ స్వయంగా బస్తర్ ప్రాంతంలో ప్రచారం చేశారంటే ఇక మావోల సమాంతర ప్రభుత్వం ఉనికి ఎక్కడఉన్నట్టు? ఎన్నికల పోరు-హోరు అంతటా మార్మోగుతుండగా తొలిసారి పెద్దసంఖ్యలో లోతట్టు అడవి బిడ్డలు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న దృశ్యాలు వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంటే మావోయిస్టులు చెప్పుకుంటున్న మాటలకు గొప్పలకు మాన్యత



ఎక్కడుంటుంది? నిజానికి మావోలు భ్రమల్లో బతుకుతున్నారనిపిస్తోంది. ఊహాలోకాల్లో జీవిస్తున్నారని భావించాల్సి వస్తోంది. వర్తమానంలో దేశంలోని ఐదురాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలోప్రజలు తమ ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియలో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న విషయాన్ని గమనిస్తూనే, ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయాధికారం అంతిమం అని రాజకీయ పార్టీలన్నీ ఘోషిస్తుంటే మావోయిస్టులు ఇలా ఎన్నికల్ని బహిష్కరించి సాయుధ పోరాట ఉద్యమాల్లో సమీకృతం కావాలని ఆదివాసీలను రెచ్చగొడితేఅదెలా వాస్తవిక సమకాలీన సామాజిక రాజకీయ ప్రాధాన్యతగల అంశం అవుతుంది? అలాంటి వాతావరణం దేశంలో టార్చ్‌లైట్ వేసి వెతికినా ఎక్కడ కనిపించదు. ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతూ ఆ ప్రక్రియ మరింత చిక్కబడుతున్నవేళ మావోయిస్టులు అడవుల్లో ఉంటూ, సాయుధంగా తిరుగుతూ ఎన్నికల్ని బహిష్కరించాలని, ఓటువేసిన వారి చూపుడు వేలు నరికేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ తమ ఫత్వాను ఖాతరు చేయనివారిని పోలీసు ఇన్‌ఫార్మర్ పేర కాల్చిచంపడం ఎంతవరకు సమంజసం? ఈ రకమైన చర్య ఏవిధంగా ఆమోదనీయమవుతుంది? ప్రజలే సుప్రీం అని రాజకీయం చేసే వారు ఇలా ప్రజల ప్రాణాలనే బలిగొంది. దశాబ్దాలుగా ఆ రాక్షసక్రీడను కొనసాగించడం ఆధునిక యుగంలో పూర్తిగా నిందనీయం! మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు జీవించే స్వేచ్ఛ భావవ్యక్తీకరణకు పెద్దపీట వేస్తూ గౌరవిస్తున్న వర్తమాన తరుణంలో అదేపనిగా హత్యాకాండకు తెగబడుతూ, ఇది ప్రజల రాజ్యాధికారం కోసమేనని బుకాయిస్తే అదెలా పవిత్రతను పొందుతుంది? ఏ చైనామోడల్ విప్లవం ముందుపెట్టుకుని దండకారణ్యంలో గెరిల్లా దళాలు నిర్మిస్తున్నారో ఆ ఆలోచన పూర్తిగా కాలంచెల్లిందన్న స్పృహ లేకపోవడం విడ్డూరం.చైనా విప్లవం వంద సంవత్సరాల క్రితంనాటిది. ఈ వందేళ్లలో ప్రపంచంలో మూడుపారిశ్రామిక విప్లవాలు వెలుగుచూసి వాటి ఫలితాలు పూర్తిగా ప్రజాపరమవుతున్న వాస్తవాన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇంకా కార్మికుడు- శ్రమజీవి -పెట్టుబడిదారు, వారి మధ్య వర్గ వైరుధ్యం వైషమ్యం,ద్వేషం పతాకస్థాయికి చేరుకుని గొప్పశ్రామిక-కార్మికవిప్లవం పురుడు పోసుకుంటుందని తాము మంత్రసానితనం నెరపడానికి సిద్ధంగా ఉన్నామని అబూజ్‌మాడ్‌లో శిబిరాలు,రహస్య గుహాల్లో కేంద్రాలు ఏర్పాటుచేసుకుని కలలు కనడంచూస్తేవారివన్నీ రంగులకలలని సాధారణ రాజకీయ జీవికి సైతం తెలుస్తోంది. సైన్స్-టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ గరిష్టంగా అభివృద్ధి సాధించి కృత్రిమ మేథ, డిజిటల్ విప్లవం ప్రజల జీవితాల్లో భాగమై పరిఢవిల్లుతున్న చిత్రం కళ్లకు కనిపిస్తుండగా మావోల కలలు ఎలా నిజమయ్యే అవకాశముంది? ప్రపంచమంతటా జ్ఞానసమాజం కనిపిస్తోంది. దీన్ని కాదని కార్మికవర్గ నియంతృత్వంలో సమసమాజాన్ని నిర్మిస్తామని సాయుధ దాడులకు తెగబడితే, సిద్ధాంత గంతలు కట్టుకుని సమకాలీన సమాజాన్ని చూస్తే ప్రజల ఆకాంక్షలు ఆలో చనల 'నాడీ' ఎలా పట్టుకోగలుగుతారు? సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్టించుకోకుండా, ప్రజలపై, వారి జీవితాలపై, వారి ఆలోచనల ప్రక్రియపై అదెలా ప్రభావం చూపుతుందో పట్టించుకో కుండా గతంలో కాంగ్రెసు (మహాసభ)లో తీసుకున్న నిర్ణయాలే శిలాశాసనమని, శిరోధార్యమని భావిస్తూ బస్తర్ అడవుల్ని ఇలా ఎర్రబార్చడం, ఎన్నికలవేళ మరింతగా ఎర్రబార్చేందుకు యత్నిం చడం పూర్తిగా రాజకీయ అవివేకం తప్ప అద్భుతం అనిపించు కోదు.ప్రజల జీవితాలను తమ విశ్వాసాలకు, కాలం చెల్లిన సిద్ధాంతాలకు బలి ఇవ్వడం న్యాయంకాదు. అందులో పేద ప్రజల, శ్రామిక వర్గాల మేలుదాగున్నదని ఇంకా ఎన్ని దశాబ్దాలు బుకాయిస్తారు? శ్రామిక -కార్మికవర్గం నిర్వచనం పూర్తిగా మారిం దన్న స్పృహ లేకుండా విశృంఖలంగా వ్యవహరించడం విషాదం తప్ప విజ్ఞత అనిపించుకోదు. ●




## జమ్మూకాశ్మీర్ లోయలో పడిన బస్సు

# 36మంది దుర్మరణం

**శ్రీనగర్,నవంబరు 15:** బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం చెందిన ఘటన జమ్మూ కశ్మీర్‌లో చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. కిష్త్వాడ్ నుంచి జమ్మూ వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోయిన ఘటనలో 36 మంది దుర్మరణం చెందారు. మరో 19 మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం జమ్మూలోని డోడాజిల్లాలో బటోత్-కిష్త్వాడ్ జాతీయరహదారిపై ఈ ఘోరం చోటుచేసుకుంది. కిష్త్వాడ్‌నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో బుధవారంఉదయం బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్ అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే దాదాపు 300అడుగుల లోయలో బస్సు జారిపడింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికితరలించి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

డోడా బస్సు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుంటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.



## ఆరునెలలు కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత

**డెహ్రాడూన్, నవంబరు 15:** ఉత్తరాఖండ్‌లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదారీశ్వరుడి ఆలయ తలుపులు మూసివేశారు. కేదార్‌నాథ్ అత్యధికంగా సందర్శించే మతపరమైన ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. ఈ ఆలయాన్ని సందర్శించేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రతి యేటా దీపావళి రెండు రోజులు తరువాత మూసివేయడం జరుగుతుంది. ఈ యేడాది కూడా అదే పద్ధతిని, అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆలయం మూసివేత కార్యక్రమంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు కూడా భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ మూసివేత కార్యక్రమం ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమాన్ని ఆలయపూజారులు ఎంతో సంప్రదాయంగా వేదమంత్రాలను పఠిస్తూ ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కేదార్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యత ఏంటంటే ఆలయ తలుపులు తెరిచే కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహిస్తారో, అలాగే ఆలయ మూసివేత కార్యక్రమం ఉంటుంది. ఆరు నెలలపాటు ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఈ ఆరునెలలు శివయ్య పంచముఖీ దేవత విగ్రహాన్ని ఉఃమత్‌కు మారుస్తారు. ఈసారి కూడా అదే పద్ధతిన ఎంతో వైభవంగా జరిపారు. భక్తుల కోలాహలంతో ఆ ప్రాంగణమంతా హరహరమహదేవా అంటూ శివనామస్మరణతో మారుమోగింది. యాత్రికులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ఉఃమత్‌కు మార్చడం జరిగింది. ఆ సమయంలో వేలాదిమంది భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ నడిచారు. ఇక, ఈ ఆరునెలలు ఉఃమత్‌లోని భోలేనాథ్‌కు పూజ కార్యక్రమాలు చేస్తారు. ఈ ఆరునెలలు ముగిసిన అనంతరం ఎవరైతే ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించాలనుకుంటారో ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదే వెబ్‌సైట్ నుండి తమ ఇ పాస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

అయితే కొత్త మార్గదర్శకాల ప్రకారం, ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే సందర్శకులను అనుమతించడం జరుగు తుంది. ఆ ఆలయం గౌరీకుండ్ నుండి సుమారు 18కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. శీతాకాలంలో భారీ హిమపాతం కారణంగా ఆలయానికి వెళ్లే అన్ని మార్గాలు ఆరునెలలపాటు మూసివేస్తారు. తిరిగి ఏప్రిల్, మేనెలల్లో ఈ ఆలయ తలుపులు, మార్గాలు తీయడం జరుగుతుంది.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కన్నుమూత

## 25న ఓటింగ్ రద్దు

**జైపూర్, నవంబరు 15:** త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూసారు. శ్రీగంగానగర్ జిల్లాలోని శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ కుమారుడు రూబీకున్నార్ తండ్రి మరణవార్తను మీడియాకు తెలిపారు. 75 యేళ్ల గుర్మీత్ సింగ్ కున్నార్ అనారోగ్యంతో ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. గుర్మీత్‌సింగ్ మృతితో కుటుంబసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మద్దతుదారుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎన్నికలకు ముందు అభ్యర్థి మృతి చెందడంతో శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ నెల 25న జరగాల్సిన పోలింగ్ వాయిదా పడింది. శ్రీకరణపూర్ అసెంబ్లీస్థానానికి 2018లో జరిగిన ఎన్నికల్లో



కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కున్నార్ విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి పృథ్వీపాల్ సింగ్ సంధు రెండో స్థానంలో నిలవగా, బిజెపికి చెందిన సురేంద్రపాల్‌సింగ్ టీటీ మూడోస్థానంలో నిలిచారు. ఇప్పుడు ఈ ముగ్గురూ మళ్లీ ముఖాముఃగా తలపడేందుకు సిద్ధం అయ్యారు. కాగా సంధు ఆమ్ ఆద్మీ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు. అయితే త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూశారు.

# ఆల్ షిఫా ఆసుపత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్: అమెరికా

**వాషింగ్‌టన్,నవంబరు 15:** గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని అమెరికా ప్రకటించింది. ఇన్నాళ్లు ఆస్పత్రి చుట్టుకప్కల దాడులు చేసిన ఇజ్రాయెల్ దళాలు నేడు.. మరో అడుగు ముందుకేశాయి. దీంతో అల్‌షిపా వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫాపై అమెరికా తొలి సంచనల ప్రకటన చేసింది. ఆ ఆస్ప్రతి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం లభించిందని పేర్కొంది. ఈ మేరకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ జాన్ కిర్బీ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ భారీగా ఆయుధాలను భద్రపర్చిందని వివరించారు. ఆ ఆస్పత్రిని చుట్టుముట్టిన తర్వాత తొలిసారి అమెరికా నుంచి ఇజ్రాయెల్ దళాలకు మద్దతు లభించింది. ఓ పక్క పౌరఆస్పత్రులను రక్షించాలని ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడగం గమనార్హం. హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లో వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లోవచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని అల్‌షిఫా ఆస్పత్రి నుంచి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అక్కడ వారు ఆయుధాలను దాచారు. ఇజ్రాయెల్ దాడులకు బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ప్రజల్లో పూర్తిగా కలిసిపోయే కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అమాయక ప్రజలు ఉన్నచోట వైమానిక దాడులు చేయడాన్ని, కాల్పులు జరపడాన్ని మేము సమర్థించం. ఆస్పత్రులు, పేషంట్లను కచ్చితంగా కాపాడాలి. హమాస్ చర్యలు గాజ పౌరులను రక్షించాల్సిన బాధ్యత నుంచి ఇజ్రాయెల్‌ను దూరం చేయలేవు. ఈ విషయాన్ని మేం చాలా సందర్భాల్లో చెప్పాం అని కిర్బీ చెప్పారు. మరోవైపు శ్వేత సౌధం ప్రకటనపై హమాస్ స్పందిస్తూ.. ఆస్పత్రులపై తీవ్రమైన



చర్యలు తీసుకోవడానికి, గాజా వైద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి శ్వేతసౌధం ఇజ్రాయెల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆరోపించింది. హమాస్ కమాండ్ సెంటర్ ఉన్నట్లు చెబుతున్న అల్-షిఫా ఆస్పత్రిలోకి ఇజ్రాయెల్ దళాలు ప్రవేశించాయి. ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం ట్యాంకులు, సైన్యం ఆస్పత్రిలోకి చేరుకొని అత్యవసర విభాగంలోకి ప్రవేశించాయి. ఆస్పత్రిలో దాక్కొన్న హమాస్ దళాలు లొంగిపోవాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హెచ్చరికలు జారీ చేసింది. అంతకు ముందే ఈ ఆస్పత్రిలో కచ్చితమైన సమాచారంతో లక్ష్యలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడిలో వైద్యసిబ్బంది, అరబిక్ భాష తెలిసిన వారిని వెంట తీసుకెళ్లినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఇక్కడ దాడి నిర్వహించడం కోసం దళాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితి దారుణంగా ఉందని అక్కడ సహాయకులు చెబుతున్నారు. హమాస్ ఆధ్వర్యంలోని గాజా ఆరోగ్యశాఖ ప్రతినిధి డాక్టర్ ఆల్ ఖుద్రా స్పందిస్తూ వేలమంది నిరాశ్రయులు తలదాచుకొంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిశీలకులు ఈ ఆస్పత్రికి రావచ్చని ఆహ్వానించారు. ఇజ్రాయెల్ దళాల ఆపరేషన్‌కు మూడు గంట ముందు ఈప్రకటన వెలువడింది. ఈ ఆస్పత్రిలో 1500మంది వైద్య సిబ్బంది, 7000 మంది నిరాశ్రయులు ఉన్నారని అల్‌ఖుద్రా వెల్లడించారు.

### దాడులను ఆపండి, చిన్నారులు చనిపోతున్నారు:జస్టిన్ ట్రూడో

**టోరోంటో,నవంబరు 15 :** హమాస్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం బాధాకరం. ఇజ్రాయెల్ చర్యలపై కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో స్పందించారు. హమాస్‌ను సమూలంగా నాశనం చేసేందుకు గాజాపై ముప్పేట దాడులను చేస్తోంది. ఈ దాడులో ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై యావద్ ప్రపంచం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం కారణంగా గాజాలో చిన్నారులు, మహిళలు మృత్యువాత పడడంపై కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో స్పందించారు. స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని కోరుతున్నా. యుద్ధం కారణంగా కుటుంబాల నుంచి విడిపోయిన వారిని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల్ని చూస్తున్నాం. మహిళలు, చిన్నారుల హత్యలను కూడా చూస్తున్నాం. దయచేసి తక్షణమే ఈ చర్యలను ఆపాల్లి అని ట్రూడో కోరారు. అంతేకాకుండా, హమాస్‌ను ఉద్దేశించి ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో అమాయక పాలస్తీనా ప్రజలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదులు రక్షణ పొందడం సరికాదన్నారు. వారి వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెట్టాలన్నారు. ట్రూడో వ్యాఖ్యాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తమ పౌరులపై హమాస్ జరిపిన మారణహోమాన్ని గుర్తుచేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరపడం లేదు. హమాస్ ఉద్దేశపూర్వకంగా పౌరులకు హాని కలిగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత చర్యలకు బాధ్యత వహించాల్సింది ఇజ్రాయెల్ కాదు. అన్యాయంగా సామాన్యపౌరులను ఊచకోత కోశారు. గాజా ప్రజలకోసం ఇజ్రాయెల్ మానవతా కారిడార్లు, సేఫ్‌జోన్లను అందిస్తుంటే హమాస్ వాటిని అడ్డు పెట్టుకుని నేరాలకు పాల్పడుతోంది. హమాస్‌ను ఓడించేందుకు అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలి అని కోరారు. ఇదిలా ఉండగా గాజాలోని అతి పెద్ద అల్-షిఫా ఆస్పత్రి కేంద్రంగా ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య భీకర



ఇజ్రాయెల్ చర్యలను ట్రూడో తప్పుబట్టారు. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను సోషల్ మీడియా ద్వారా ప్రపంచమంతా చూస్తోంది. పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో జనరేటర్ పనిచేయకపోవడంతో ముగ్గురు శిశువులతోపాటు నలుగురు రోగులు మృతిచెందారు.

# గిరిజనుల సంక్షేమానికి రూ.24,000కోట్లతో కొత్త పథకం


**భోపాల్, నవంబరు 15:** గిరిజనుల సంక్షేమం కోసం రూ.24,000 కోట్లతో కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం సాధించడం ఖాయమని పునరుద్ఘాటించారు. తమ పార్టీ సభలకు జనం భారీ ఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీ పట్ల అపూర్వమైన విశ్వాసం, మమకారం చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం జనజాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకోబోతున్నామని, జార్ఖండ్‌లో భగవాన్ బిర్సా ముండాకు నివాళులు అర్పించబోతున్నాని తెలిపారు. గిరిజను సంక్షేమమే ధ్యేయంగా రూ.24,000 కోట్ల పథకాన్ని ప్రకటించనున్నట్లు వివరించారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పరాజయాన్ని ఇప్పటికే అంగీకరించిందని ప్రధాని మోడీ చెప్పారు. మోడీ గ్యారంటీల ముందు కాంగ్రెస్ నకిలీ హామీలు పనిచేయవని



తేల్చి చెప్పారు. ఆ విషయం కాంగ్రెస్‌కు కూడా తెలుసన్నారు. ఆ పార్టీ ఇక అదృష్టాన్ని నమ్ముకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం గురించి కాంగ్రెస్ ఏనాడు ఆలోచించలేదని తప్పుబట్టారు. వాటన్నింటినీ తమ ప్రభుత్వం ఆచరణలో చేసి చూపించిందని పేర్కొ న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని, ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. ప్రజల జేబుల్లో మేడ్ ఇన్ చైనా ఫోన్లు మాత్రమే కనిపిస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య లను ప్రధాని మోడీ తిప్పికొట్టారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనదేశం ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకుందని వెల్లడించారు. అలాంటి మూర్ఖుల సర్దార్ ప్రపంచంలో ఉంటారా? అని రాహుల్‌పై మండిపడ్డారు. భారత్ నుంచి ఏటా రూ.లక్ష కోట్ల విలువైన ఫోన్లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఆకాశంలో విహరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు వాస్తవాలు ఏమిటో తెలియవని ఎద్దేవా చేశారు. మనదేశం సాధిస్తున్న విజయాలను కళ్లతో చూడలేని జబ్బు వారికి ఉందని విమర్శించారు. భారత్ వోకల్ ఫర్ లోకల్‌గా మారిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులు మార్కెట్లను ముంచెత్తుతున్నాయని, ఈ పరిణామంపై వ్యాపార, వాణిజ్య వర్గాలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయని ప్రధానమంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే అవుతుందని ఓటర్లను అప్రమత్తం చేశారు.

# మరో కొత్తక్షిపణిని పరీక్షించిన ఉత్తరకొరియా

**ప్యాంగాంగ్,నవంబర్15:** ఉత్తర కొరియా మరో సరికొత్త క్షిపిణి ఇంజిన్‌ను పరీక్షించింది. ఆ దేశంపై ఇప్పటికే ఐరాస ఆంక్షలు ఉన్నా ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఇది తమ వ్యూహాత్మక దాడి సామర్థ్యాన్ని పెంచుతుందని ఉత్తకొరియా చెబుతోంది. విమర్శలను లెక్కచేయకుండా ఉత్తర కొరియా క్షిపిణి అభివృద్ధికార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. తాజాగా కిమ్ సర్కారు ఓ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపిణి కోసం ఘన ఇంధనం ఆధారంగా నడిచే ఇంజిన్‌ను పరీక్షించింది. ఈవిషయాన్ని ఆదేశ మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ క్షిపణుల వినియోగానికి సంబంధించి ఉత్తర కొరియాపై ఆంక్షలు ఉన్నాయి. 'ఉత్తర కొరియా మరోసారి మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపుణుల (ఐఆర్‌బీఎం) కోసం సరికొత్త హైథ్రస్ట్ సాలిడ్‌ఫ్యూయల్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. ఇవి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనవి. ఈ పరీక్షతో నమ్మకమైన, ఆధారపడదగిన ఐఆర్‌బీఎంల తయారీ వేగవంతం అవుతుంది' అని కేసీఎన్‌ఏ పత్రిక పేర్కొంది. ఈ పరీక్ష నవంబర్11-14 మధ్యలో జరిగినట్లు వెల్లడించింది. ఈపరీక్షలపై కేసీఎన్‌ఏ కథనం ప్రకారం ఉత్తకొరియా జనరల్ మిసైల్ బ్యూరో స్పందిస్తూ.. 'దేశం అత్యంత దారుణమైన అస్థిర పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో వ్యూహాత్మక దాడులు చేసే



సామర్థ్యాన్ని సైన్యానికి అందించడంలో ఈ పరీక్షలు చాలా కీలకం' అని పేర్కొంది. క్షిపుణుల్లో ఘన ఇంధన ఇంజిన్ల వినియోగంతో వాటి రవాణా తేలికవుతుంది. అంతేకాదు. వీటిని ప్రయోగించడం కూడా తేలిక. ఈ ఫీచర్ల కారణంగా ఈ క్షిపుణులను గుర్తించడం కూడా ప్రత్యేర్థులకు కష్టంగా మారుతుంది. ఇటీవల కాలంలో ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలను వేగవంతం చేసింది. కొన్నాళ్ల క్రితమే తొలిసారి ఘన ఇంధన సాయంతో ప్రయోగించే ఖండాతర క్షిపణి, సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించే మిసైల్‌ను పరీక్షించింది. వాస్తవానికి ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలపై ఐరాస ఆంక్షలు ఉన్నాయి. మరోవైపు రష్యా సహజవనరుల శాఖ మంత్రి అలెగ్జాండర్ కొజెలోవ్ ప్యాంగ్యాంగ్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ పరీక్ష జరపడం గమనార్హం. ఆయన పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, టెక్నాలజీ వంటి అంశాల్లో సహకారంపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు రష్యాకు ఈ దేశం నుంచి భారీగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయి. ఆగస్టులోనే దాదాపు 10లక్షల ఫిరంగి గుండ్లను ఉత్తర కొరియా పంపించి ఉండవచ్చని దక్షిణకొరియా నిఘా విభాగం ఇటీవల అంచనా వేసింది. నౌకలు, ఇతర మార్గాల ద్వారా ఈ ఫిరంగి గుండ్లు తరలించినట్లు దక్షిణ కొరియా జాతీయ నిఘా విభాగం భావిస్తున్నట్లు స్థానిక చట్టసభ్యుడు యూ సాంగ్-బుమ్ పేర్కొన్నారు.

# భారతీయ విద్యార్థులకు రష్యా స్కాలర్ షిప్‌లు



**చైన్నై,నవంబర్15:** రష్యాలోని పలు యూనివర్సిటీలు భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ విషయాన్ని చెన్నైలోని రష్యన్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు రష్యా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. తమ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు చెన్నైలోని రష్యన్ హౌస్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'రష్యాలో ఉన్నత విద్యనుచదవాలనుకునే భారతీయ విద్యార్థులు.. మా యూనివర్సిటీలు అందించే స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు' అని తెలిపింది. ఈ ప్రోగ్రామ్ కింద 89 ప్రాంతాల్లోని 766 రష్యన్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు 200గ్రాంట్ల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నారు. జనరల్ మెడిసిన్, ఫిజిక్స్, న్యూక్లియర్ పవర్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. అండర్ గ్రాడ్యుయేట్, రీసర్చ్ ప్రొగ్రామ్‌కు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని రష్యన్ హౌస్ తమ ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం www.education-in-russia.com వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

# ఎపిలో సచివాలయాలను సందర్శించిన ఢిల్లీ ప్రత్యేక బృందం

### ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ

**తొట్టంబేడు, నవంబర్ 15 ప్రభాతవార్త:** పట్టణంలోని కాసాగార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ బుధవారం దోసిరెడ్డి సందర్శించారు. ఢిల్లీ నుంచి ఎంపిక చేసిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్యశాఖలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయి స్థితిగతులను తెలుసుకోవడానికి ఈశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్ఐఆర్‌డి అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఏవిధంగా అమలు జరుగుతున్నాయి వాటి స్థితిగ తులు ఏమిటి, వాటి ఫలితంగా సత్ఫలితాలు లభిస్తున్నాయా?లేదా తదితర అంశాలను అధ్యయనం చేయడానికి కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబందించి చర్చించారు. వారికి అవసరమైన మార్గదర్శకాలు సూచించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఎఎస్ఓలకు అవగాహన కల్పనలో భాగంగా 35మందిని రాయలసీమ జిల్లాలోను క్షేత్ర పరిశీలనకు పంపగా, మరోబ్యాచ్ విజయవాడలోను, 34మందిని కోస్తా జిల్లాలో పరిశీలనకు పంపామని అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి తెలిపారు. ఈనేపథ్యంలో బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు గ్రామాన్ని సందర్శించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పక్కనే ఉన్న చెత్తనుంచి సంపద తయారీకేంద్రం, రైతు భరోసా కేంద్రం, సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలు ఎలా చేరవేస్తున్నారన్న అంశాలపై ఆరాతీశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు, అందిస్తున్న మందులను పరిశీలించి సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. సచివాలయంలో ఎన్ని పథకాలు అమలు చేస్తున్నారు. అవి ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయో తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పథకాలు చేరవేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఇది పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యిందని డిల్లీ బృందానికి వివరించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. భారత్ దర్శన్‌లో భాగంగా తాము ఇక్కడకు వచ్చామని అమలు చేస్తున్న పథకాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నామన్నారు. బృందంలోని సభ్యులు అంజుతన్వార్, అనిషాజైన్, దివ్యాన్సి త్రిపాఠి, సునీల్ కుమార్, మీనా, ప్రియాంక, మీనా, అరవింద్ కుమార్‌కర్వలుమాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకునేందుకు శిక్షణకు వచ్చామన్నారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో తమకు అన్ని వసతులు సమకూర్చారన్నారు. ఈనెల 25 వరకు ఒక్కొక్క మండలంలో పర్యటిస్తారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డితో పాటు, ఈటిసి ప్రిన్సిపల్ నాగపద్మజ, ఎంపిడిఓ సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.




తొట్టంబేడులో ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం

# అరుణాచలం భక్తుల కోసం టిఎస్ఆర్టీసి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** అరుణాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించే భక్తులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నుంచి తమిళనాడులోని అరుణాచలానికి వెళ్లాల్సిన భక్తుల కోసం ఈ నెల 25 నుంచి ప్రత్యేక బస్సులు నడుపనుంది. గతంలో ఇదే సందర్భంలో గిరిప్రదక్షిణ టూర్ ప్యాకేజీకి విశేష స్పందన వచ్చింది. ఈ ప్యాకేజీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సుల్లో బుకింగ్‌లు ప్రారంభించిన వెంటనే సీట్లన్నీ నిండిపోయాయి. దీంతో ఈ యేడాది కూడా అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. గతంలో ప్రయాణికుల నుంచి వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని మళ్లీ ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులు ఈ నెల 25న ఎంజీబీఎస్, బీహెచ్ఈఎల్, ఈసీఐఎల్ నుంచి బయల్దేరతాయని పేర్కొన్నారు. అలాగే బస్సుల్లో ఒక్కో సీటుకు రూ.3,690 చొప్పున చెల్లించి ప్రత్యేక బస్సులను బుక్ చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరిన బస్సులు అదేరోజు సాయంత్రం కర్మకాండలు ముగించుకుని అరుణాచలం తిరుగు ప్రయాణం అవుతాయని పేర్కొన్నారు. అరుణాచలం వెళ్లాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కౌంటర్లలో లేదా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా టికెట్‌లను కన్ఫామ్ చేసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

# అరాచక పాలన సాగించిన బిఆర్ఎస్‌ను గద్దెదించాలి

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు హర్షణీయం

ఎఐసిసి మీడియా కమిటీ చైర్మన్ అజయ్,

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్

17నుంచి వి.హనుమంతరావు ఎన్నికల ప్రచారం

**నిజామాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో తొమ్మిదేళ్లుగా అరాచక పాలన కొనసాగించిన బిఆర్ఎస్‌ను గద్దెదించాలని ఏఐసిసి మీడియా కమిటీ చైర్మన్ అజయ్ ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం హర్షణీయమని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అందుకే ఏ సర్వే చూసినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాయని అన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లో ఈశ్వరిబాయి నెలకొల్పినదని వారు గుర్తుచేసుకున్నారు. ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యేగా ఆమె ఎంతగానో సేవలు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో అభివృద్ధి జరిగింది.

ఉద్యోగ కల్పన భూసంస్కరణలు పరిశ్రమల వృద్ధి ఇళ్ళనిర్మాణం భూపంపిణీ ఇందిరాగాంధీ హయాం నుంచి కాంగ్రెస్ పాలనలోనే జరుగుతూ వచ్చాయి. ప్రజలు కోరుకొనే బంగారు తెలంగాణ కేవలం కాంగ్రెస్‌తో సాధ్యం అవుతుంది.17నుంచి స్టార్‌కాంపైనర్ వి.హనుమంతరావు ప్రచారం చేస్తారు.

హనుమంతరావు నిజమైన కాంగ్రెస్ వాది. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన పరిస్థితి ఉన్నాయని అజయ్, మహేష్‌లు అభిప్రాయ పడ్డారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తెలంగాణ విజయం ఒక పునాది అవుతుందని అన్నారు. మహాలక్ష్మీపథకం ద్వారా రూ.2500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుంది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మహేష్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరుగ్యారెంటీ పథకాలు,లౌకిక విలువలు స్పందితంచి మా కార్యకర్తలు ఆ పార్టీకి మద్దతు తెలపడానికి నిర్ణయించామని అన్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించని కెసిఆర్

ఇసికి ఫిర్యాదు చేసినా

పట్టించుకోవడం లేదు.. కట్టడి చేయండి

హైకోర్టులో బల్మూరి వెంకట్ పిటిషన్

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఎన్నికల నిబంధలను పాటించటం లేదని, ప్రజలను రెచ్చగొట్టేవిధంగా విమర్శలు చేస్తున్నారని, అయనను కట్టడి చేయాలని అభ్యర్థిస్తూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కేసీఆర్ బహిరంగ సభల్లో చేస్తున్న ప్రసంగాల్లో అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని తన పిటిషన్‌లో ఆయన కోర్టుకు నివేదించారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్‌కు విన్నవించినప్పటికీ పట్టించుకోవటం లేదని విన్నవించారు. ముఖ్యంగా దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర రెడ్డిపై దాడి, ఆ తర్వాత బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగం తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. పిటిషన్‌కు అవసరమైన ఆధారాలు సమర్పించానని విచారణ జరిపి తగు ఆదేశాలు జారి చేయాలని అభ్యర్థించారు. అయితే, ఈ పిటిషన్ విచారణార్హతపై అనుమానాలు ఉన్నాయి. పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరిస్తుందా ? లేదా ? అనే విషయం ఈ నెల 15 న (గురువారం) తేలనుంది.

# అంబుడ్స్‌మెన్ వ్యవస్థపై పాలసీదారులకు అవగాహన పెంపొందాలి




ఇన్సూరెన్స్ రెగ్యులరేటరీ విజిలెన్స్ చైర్‌పర్సన్ బిపి ఆచార్య

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ఇన్సూరెన్స్ కంపెనీకి పాలసీ దారులకు మధ్య తలెత్తిన వివాదాలు పరిష్కరించడానికి ఉన్న అంబుడ్స్‌మెన్ వ్యవస్థపై ఇన్సూరెన్స్ వినియోగదారులకు స్పష్టమైన అవగాహన కలిగి వుండేలా అవగాహన పెంచాలని అంబుడ్స్‌మెన్ ఇన్సూరెన్స్ రెగ్యులరేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా విజిలెన్స్ డిపార్టుమెంట్ చైర్‌పర్సన్, తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ బిపి ఆచార్య అన్నారు. బుధవారం తెలంగాణ చాంబర్‌ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ హౌజ్ సూరన్న హాల్‌లో పాలసీదారుతరుపు బీమాలోక్‌పాల్ నిర్వహించిన కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. పాలసీ క్లైం, పాలసీదారులకు ఇన్సురెన్స్ కంపెనీలతో తలెత్తే సంకట పరిస్థితిని వివాదాలు తొలగించడానికి అంబుడ్స్‌మెన్ నిష్పక్షపాతంగా వ్యవ హరిస్తూ ఇరు పార్టీలకు సంబంధించిన వివాదాలు పరిష్కారం న్యాయమైన రీతిలో వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా ఐఆర్‌డిఏఐ బీమాలోక్‌పాల్ పాలసీదారుల హక్కుల పరిరక్షణకు వారి సమస్యపరిష్కారంకు సకాలంలో స్పందించి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఐఆర్‌డిఏ చైర్మన్ దెబాషిష్‌పాండా మాట్లాడుతూ పాలసీదారుల హక్కుల పరిరక్షణకు బాధ్యతతో వుంటామని చెప్పారు. ఎల్ఐసి దక్షణ భారత జోనల్ మేనేజర్ ఎల్ కె.శ్యాంసుందర్ మాట్లాడుతూ వేగంగాపాలసీదారుల సమస్యలు పరిష్కరించే వ్యవస్థను రూపొందించి పటిష్ఠంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కేంద్ర అంబుడ్స్‌మెన్ ఎన్.శంకర్, మాజీ అంబుడ్స్‌మెన్ పిఎ చౌదరి, కె.గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐడిబిఐ వాటా విక్రయ ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ బ్యాంకు ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐడీబీఐ)లో వాటా విక్రయానికి సంబంధించిన ప్రక్రియను రిజర్వ్ బ్యాంక్ వేగవంతం చేసింది. ఈ నెలాఖరుకల్లా ఐడీబీఐ బ్యాంక్ కొనుగోలుదారులను పరిశీలించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు బ్యాంక్ అధికవర్గాలు వెల్లడించాయి.

రిజర్వ్ బ్యాంక్ నుండి కూడా సంబంధిత క్లియరెన్స్‌లు వస్తే తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయ ప్రక్రియ జోరందుకుంటుందని తెలిపారు. ఈ మేరకు కేంద్రంతో జరిగిన చర్చల్లో నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అంగీకరించినట్లు తెలియవచ్చింది. దీని వల్ల వచ్చే ఏడాది జనవరి నుండి మార్చి నెల మధ్యలో బిడ్‌లను అహ్వానించేందుకు అనుమతించే అవకాశాలు ఉన్నాయి.

అనంతరం 2024 మార్చి నెల చివరి నాటికి ఐడీబీఐ వాటా విక్రయాన్ని ముగించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. కాగా ఐడీబీఐ బ్యాంకులో ఎల్ఐసీకి ప్రస్తుతం 49.24 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 45.48 శాతం వాటాలు ఉన్నాయి.

ప్రైవేటీకరణలో భాగంగా 30.48 శాతం ఎల్ఐసీ వాటా, 30.24 శాతం కేంద్ర ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నారు. ఈ వాటాల విక్రయం తర్వాత కేంద్ర ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసీకి 19 శాతం వాటాలు మిగిలిఉంటాయని బ్యాంకు అధికారవర్గాలు పేర్కొన్నాయి.

# గీతవృత్తి అభివృద్ధికి చర్యలు తీసుకోండి

పిసిసి చీఫ్‌కు రాష్ట్ర గౌడ సంఘం లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గీత కార్మికుల సమస్యలు, గీతవృత్తి అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడసంఘం నేతలు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు బుధవారం కల్లుగీత పరిశ్రమల యూనియన్ అధ్యక్షులు కె.హన్మాండ్లు గౌడ్, తెలంగాణ గౌడసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పులి లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి ముంజ సతీష్‌ల ఆధ్వర్యంలో 5డిమాండ్లతో కూడిన లేఖను రేవంత్‌రెడ్డికి రాశారు. రాష్ట్రంలో లక్షలాదిమంది గీతవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందక గీతవృత్తి క్షీణించి పోతుందన్నారు. దీంతో గీత కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బతుకులు మారుతాని ఆశలుపెట్టుకున్నాని ఈనేపథ్యంలో తమడిమాండ్లపై కాంగ్రెస్ పెద్దలుదృష్టిపెట్టాలని కోరారు.

# రైతులకు ఎన్ని(కల) కష్టాలు!

● పంట సొమ్ములకు అవాంతరాలు ● తనిఖీల పేరుతో ఇబ్బందులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్‌తో అన్నదాతలకు కష్టాలు ఎదురవుతున్నాయి. ఎన్నికల వేళ తాము పండించిన పంటలను మార్కెట్లో అమ్మాలంటే రైతులు భయపడుతున్నారు. అలాగే ఎన్నిక కోడ్ పుణ్యమా అని వ్యవసాయ రుణాల మాఫీకి అడ్డంకి ఏర్పడటంతో కొత్త రుణాలు మంజూరును బ్యాంకులు నిలిపివేశాయి. పంట అమ్మిన సొమ్ములను ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికల తనిఖీల నేపథ్యంలో పంటలు అమ్మిన సొమ్మును తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సరుకు విక్రయించిన డబ్బుతో ఇళ్లకు వెళుతున్న రైతులను వివిధ ప్రాంతాల్లో తనిఖీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కోసారి రశీదులు చూపించినా వాటిని పట్టించుకోవడం లేదు. ఇటీవల ఏటూరునాగారంకు చెందిన 15 మంది రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం అమ్మిన సొమ్ముతో తిరిగి వెళుతుండగా వారిని పోలీసులు పట్టుకున్నారు. ఒక్కొక్కరి వద్ద 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకూ సొమ్ము ఉండడాన్ని గుర్తించారు. ఈ విధంగా వారంతా కలిసి పెద్ద మొత్తంలో డబ్బు తరలిస్తున్నారనే కారణంతో ఇబ్బందులకు గురిచేశారు. ఇదే విధంగా తొర్రూరులో మరో రైతును పంటల అమ్మిన సొమ్ము తీసుకెళుతుండా అడ్డుకున్నారు. అలాగే నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో కూడా పంటలు విక్రయించి సొమ్ము తీసుకెళుతుండగా ఎన్నికల తనిఖీలో భాగంగా రైతులను ఇబ్బందులకు గురి చేసినట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇటీవల రైతుల నుండి పంటలను కొనుగోలు చేసేందుకు నిరాకరించారు. పంటలను విక్రయించిన డబ్బులతో ఇళ్లకు వెళుతున్న రైతులను తనిఖీల పేరిట ఇబ్బందులు పెడుతున్నారనే కారణంతో లావాదేవీలను చేపట్టబోమని మార్కెట్ యార్డులోని వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. మరోపక్క ఎన్నికల ముందు ప్రభుత్వం పంట రుణాల మాఫీని అమలు చేయడం, తదుపరి ఎన్నికల కోడ్ రావడంతో అది అర్థంతరంగా ఆగిపోయి. దీంతో పంట రుణాల బకాయిలు మాఫీ కాకపోవడంతో బ్యాంకులు రైతులకు కొత్త రుణాలను నివ్వడాన్ని నిలిపివేశాయి. దీంతో వ్యవసాయ పెట్టుబడులకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతేకాకుండా వ్యవసాయ రుణాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలంటూ వాణిజ్య, సహకార బ్యాంకులు, సహకార సంఘాలు రైతులకు నోటీసులు పంపిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక రైతులు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

# నెరవేరని తెలంగాణ ఆకాంక్ష

## నిరుద్యోగుల బస్సుయాత్రను ప్రారంభించిన ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు అయినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవడంతో తెలం గాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బుధవారం గన్‌పార్క్ నుంచి మొదలైన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు నిరుద్యోగులు పల్లెల్లోకి వెళ్ళి ప్రజలకి వాస్తవాలు చెప్పి వారిని చైతన్యం చేయాలని ఆయన కోరారు.ఉద్యోగ ప్రకటనలు ఆశించినంతగా జరగలేదు. అరకొర నోటి ఫికేషన్‌లు వచ్చినా అవి కూడా ఆ పరీక్షలు కూడా అవకతకలుగా జరిపారు. ప్రభుత్వ పాలన చూస్తే షాకింగ్‌లా వుంది.ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఎన్నికలు ప్రజాస్వా మ్యంలో ఒక భాగం మాత్రమే అని ఆయన అన్నారు. ఉద్యోగ నియామ కానికి జాబ్ క్యాలెండర్ ఏర్పాటుకు ఎవరైతే ముందుకు వచ్చి ఆచరిస్తారో వారిని ప్రజలు గెలిపించేలా చైతన్యం చేయాలని హరగోపాల్ కోరారు. ఉద్యోగ నియమాకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారంను ప్రజాకోర్టులో వివరించి ప్రజలను అ భ్రమల నుంచి బయటకు తీసుకొని రావాలని కోరారు. టిఎస్‌పిఎస్‌ను ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. బుధవారం నుంచి 25వరకు నిరుద్యోగ యాత్ర 10 రోజుల పాటు కొనసాగుతున్నది. నిరుద్యోగులు విద్యార్థులు అనేకమంది వచ్చారు.

# మానవాళికి గమ్యాలను నిర్దేశించే రచనలు చేయాలి

సాహితీ పురస్కారాల ప్రదానోత్సవంలో అల్లం నారాయణ

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 15, ప్రభాతవార్త :** ప్రపంచానికి రచయి తలు చాలా అవసరమని, మానవాళికి ధైర్యాన్ని, గమనాన్ని, గమ్యాన్ని నిర్దేశించే విధంగా రచయితలు తమ రచనలు చేయాలని తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విస్తరణ సేవావిభాగం హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం సాయంత్రం 2021 సంవత్సరానికి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాల రచయితలకు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది.

విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జి రింగు రామమూర్తి సమన్వయపరచగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ స్వాగతం పలికిన అనంతరం ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా అందిస్తున్న విశిష్ట, ప్రతిభ, కీర్తి పురస్కారాలకు భిన్నంగా సాహితీ పురస్కారాలను అందజేస్తుందని, రచయితల ప్రచురణ గ్రంథాలను పాఠకులు ఉత్తమంగా భావించిన ప్రామాణిక మౌళిక గ్రంథాలను వివిధ ప్రక్రియల్లో నిష్ణాతులైన న్యాయనిర్ణేతలు ఎంపికచేసి సాహితీ పురస్కారాలు అందించడం జరుగుతుందని, సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ రచనలను, రచయితలను ప్రోత్సహించడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని ఆయన వివరించారు. చివరిగా ముఖ్యఅతిథి అల్లం నారాయణ, తదితర అతిథుల చేతులమీదుగా పద్యకవితలో డా. మాదుగుల అనిల్‌కుమార్; వచన కవితలో తండ హరీష్‌గౌడ్; బాలసాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు; కథానికలో అల్లాడి శ్రీనివాస్; నవలలో అట్టాడ అప్పలనాయుడు; సాహిత్య విమర్శలో కె.పి.అశోక్‌కుమార్; నాటకంలో ఎస్.డి.వి.అజీజ్;



సాహితీ పురస్కారగ్రహీతలతో అల్లం నారాయణ, కిషన్‌రావు, రమేష్, రామమూర్తి తదితరులు

అనువాదంలో స్వర్ణకిలారి; వచన రచనలో కోడం పవన్‌కుమార్; రచయిత్రి ఉత్తమ గ్రంథంలో విజయ భండారులకు సాహితీ పురస్కారం, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 20,116 రూపాయల నగదు అందజేసి ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాసగౌడ్

# రాష్ట్రంలో కులగణనపై స్పష్టమైన ప్రకటన చేయాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ కుల గణనపై స్పష్టమైన ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం దోమల గూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్ బీసీల కులగణన చేపట్టటం అభినందనీయమని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో సమగ్ర కులగణన చేపట్టాలని తాము ఎన్నో ఏండ్లుగా పోరా టాలు చేస్తుండగా, ఆ పోరాటాలు ఇప్పుడు ఫలిస్తున్నాయని, దాని ఫలితంగానే బీహార్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసేందుకు అక్కడ ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడులో బీసీ కులాల లెక్కలు ఉన్నందువల్ల ఆ రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 69 శాతం రిజర్వేషన్లు అందుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టవలసిన అవసరం ఉందని, బీసీ కులాల లెక్కలు చేపట్టకపోతే మరో ఆరు నెలల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 50శాతం తగ్గడం ఖాయమన్నారు. బీసీల ఓట్ల కోసం పరితపిస్తున్న రాజకీయ పార్టీలకు నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తాము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సమగ్ర బీసీ కులగణన చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేస్తామనే పార్టీలకే ఈ ఎన్నికలలో బీసీల ఆదరణ ఉంటుందని స్పష్టం చేశారు. బీసీ కులగణనపై ప్రకటన చేయని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. త్వరలోనే దేశంలోని అన్ని రాష్ట్రాలలో పర్యటించి, ఆయా ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి, అన్ని రాష్ట్రాలలో బీసీ కులాల లెక్కలు తీయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మ, బీసీ జనసైన్యం అధ్యక్షులు సింగం నగేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, భాస్కర్, వరికుప్పల మధు, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున యాదవ్, గనం నరసింహ, వీరమల్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పొరుగు రాష్ట్రాల అక్రమ మద్యంపై నిఘా

కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఎపి సరిహద్దుల్లో

పోలీసు, అబ్కారీ శాఖల ప్రత్యేక చెక్‌పోస్టులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నవేళ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదుతోపాటు ఇతర వస్తువులను తరలించడాన్ని చాలా వరకు నిరోధించిన పోలీసు శాఖ ఇప్పుడు పొరుగు రాష్ట్రాల నుంచి సరిహద్దు జిల్లాలకు అక్రమ మద్యం రాకుండా వుండేందుకు నిఘా పెట్టింది. డబ్బు, వస్తువులతో పోలిస్తే అక్రమ మద్యం ప్రమాదకరమవడంతో దీనిపై కఠినంగా వ్యవహరించేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. అక్రమ మద్యంలో ఏమాత్రం తేడా వచ్చినా దీనిని తాగినవారు చనిపోయే అవకాశాలుండడంతో పొరుగు రాష్ట్రాల మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో రాకుండా చూసేందుకు సరిహద్దు జిల్లాల్లో అబ్కారీ శాఖతో కలిసి ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా తనిఖీ చేసేందుకు పోలీసు నిర్ణయించింది. ఈ తనిఖీలు ఇప్పటికే మొదలుకాగా ఎన్నికల నాటికి మరింత వేగంగా, పగడ్బందీగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

రాష్ట్రంలో అక్రమ మద్యం అమ్మకాలు చాలా కాలంగా జరుగుతుండడం తెలిసిందే. ఇతర రాష్ట్రాలకు చెందిన చీఫ్ లిక్కర్ మద్యం సీసాలను అక్రమంగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు తరలించి వాటిని కొంత ఎక్కువ ధరకు అమ్మడం అనేది చాలా కాలంగా సాగుతుండడం విదితమే. గత యేడాది మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు జరిగినట్లు స్వయంగా అబ్కారీ శాఖ అధికారులే వెల్లడించడం గమనార్హం. అప్పటి ఎన్నికల్లో అబ్కారీ శాఖకు కూడా మద్యం అమ్మకాల ద్వారా భారీగానే ఆదాయం సమకూరినా అక్రమ మద్యం పెద్దఎత్తున జరిగినట్లు వెలుగులోకి రావడం ఆ శాఖలో కలకలం రేపింది. మునుగోడులోని అనేక ప్రాంతాలలో రాష్ట్రంలో అమ్మకాలు లేని అనేక రకాల బ్రాండ్ల మద్యం సీసాలు ఖాళీవి పెద్ద ఎత్తున రోడ్ల పక్కన పడ వుండగా ఇందులో కొన్నింటిని అబ్కారీ శాఖ స్వాధీనం చేసుకుని పరిశీలించగా ఇవన్నీ అక్రమ మద్యంగా తేలింది. ఈ మద్యం బాటిళ్ళు, ఎపి, కర్ణాటకలకు చెందినవిగా కూడా తేలింది.

మును గోడులో అక్రమ మద్యం అమ్మకాల వెనుక కొందరు రాజకీయ నాయకుల పాత్రపై ఫిర్యాదులు వచ్చినా వీటిపై పోలీసుల విచారణ ముందుకు సాగలేదు. అంతకు ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల అక్రమ మద్యం అమ్మకాలు జరిగాయని ఫిర్యాదులు రాగా ఇందులో నిజం వుందని పోలీసు, అబ్కారీ శాఖలు తేల్చినా ఒకరిద్దరు అనుమానితులు పట్టుబడ్డా దీనివెనుక వున్న బడా బాబులెవరన్నదీ ఇప్పటి వరకు వెలుగు చూడక పోవడం గమనార్హం. రాష్ట్రంలో పలుచోట్ల గతంలో కూడా అక్రమ మద్యం అమ్మకాలు జరగడం, వీటిపై ఆయా ప్రాంతాలలో పోలీసు, అబ్కారీ శాఖలు కేసులు న మోదు చేయడం జరిగినా వీటి వెనుక వున్న రింగు లీడర్లు ఎవర్నదీ తెలియరాలేదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 14 రోజుల వ్యవధి మాత్రమే వుంది. ఓటింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు ఈ తతంగం మొదలవుతుంది, ఈ క్రమంలోనే చాలా మంది నాయకులు, వారి అనుచర గణం పొరుగు రాష్ట్రాల నుంచి బ్రాండెడ్ మద్యంతో పాటు అక్రమ మద్యం బాటిళ్లను ముందుగానే తెచ్చి రహస్య ప్రాంతాలలో వుంచి ఓటింగ్‌కు ఒకటి రెండురోజుల ముందు పంపిణీ చేస్తుంటారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన అక్రమ మద్యం తరలింపు వి షయంలో తనిఖీలు లేకుంటే వాటి పంపిణీని అడ్డుకోవడం కష్టమైనదిగా అధికారులు కూడా అంగీకరిస్తున్న విషయం. అక్రమ మద్యం ముందుగా సరిహద్దు జిల్లాలకు ఆ తరువాత అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విడతల వారిగా తరలించేందుకు ఆయా పార్టీల నాయకులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు పోలీసు శాఖకు సమాచారం అందింది.

### సరిహద్దుల్లో తనిఖీలతో అక్రమ మద్యం తరలింపునకు అడ్డుకట్ట

ఇదిలావుండగా ఎన్నికలవేళ పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాకుండా చూసేందుకు సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది. అక్రమ మద్యం వల్ల రాష్ట్ర ఖజానాకు జరిగే నష్టంతో పాటు ఒకవేళ ప్రమాదకర మద్యం వుంటే దానిని తాగేవారు చనిపోయే వీలుండడంతో తనిఖీలను పక్కాగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆయా జిల్లాల ఎస్‌పిలకు ఆదేశించారు.

# చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సమయంలో అప్పటికే హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రబాబు కంటికి ఐవోఎల్ శస్త్రచికిత్స,ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి అందజేసారు.వైద్యుల సూచనల మేరకు నివేదికను న్యాయవాదులు మెమె ద్వారా హైకోర్టుకు సమర్పించారు.ఐ చంద్రబాబు కుడి కంటికిఇ శస్త్రచికిత్సను నిర్వహించాం,ఆయన కోలుకోవడానికి తప్పని సరిగా మందులు వాడాలి,ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం, కంటికి 5 వారాలపాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్‌చేసుకోవాల్సి ఉంటుంది.5 వారాలపాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి, చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు.గుండె పరిణామం పెరిగింది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్త నాళాల్లో సమస్యలున్నాయి.మధు మేహం అదుపులోనే ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంతవిశ్రాంతి అవసరం అనివైద్యులు తమ నివేదికలో వివరించారు.ఈ కేసు విచారణ సందర్భంలో సీఐడీ తరపున అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోసం అనారోగ్యసమస్యలను సాకుగా చూపిస్తున్నారని ఆయన వాదించారు.కోర్టు కోరినట్లుగానే ఆయన ఆరోగ్యస్థితిపై వైద్యుల నివేదికను అందించామని,చంద్రబాబుకు పూర్తి స్థాయి బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. ఉభయుల వాదనలు విన్న హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

### కోడికత్తి కేసును ఈ నెల 23కు వాయిదా వేసిన ఎపి హైకోర్టు

సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై నాలుగున్నర ఏళ్ళ కితం విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తితో హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు ఈ నెల 23వ తేదికి వాయిదా వేసింది. నాలుగేళ్ళకుపైగా తనకు బెయిల్ మంజూరు చేసే విషయంలో కింద కోర్టులు ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నాయని పిటిషనర్ తరపున అతని న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.తన కేసులో బెయిల్ మంజూరులో జాప్యం వలన మానసికంగా,శారీరకంగా ఇబ్బంది పడుతున్నట్లు తన న్యాయవాదుల ద్వారా కోడికత్తి కేసు నిందితుడు కోర్టుకు వివరించారు.ఈ కేసులో తదపురి విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

# ఇక సాగులో సంస్కరణలు

## ప్రస్తుత నిబంధనల్లో మార్పులు
## రైతాంగానికి మరింత ఆదాయం
## సవాళ్లను అధిగమించేందుకు యత్నం
## వ్యవసాయంలో సులభతర విధానం
## రాష్ట్రాలతో సమన్వయం అవసరం
## కేంద్రానికి నీతి ఆయోగ్ సిఫార్సులు



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. ప్రధానంగా వ్యవసాయాన్ని సులభతరం చేయాలని చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇందుకు రైతాంగానికి ప్రోత్సాహాన్ని అందించాలని సూచించింది. వ్యవసాయం యొక్క భవిష్యత్తు, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న వివిధ అంశాల్లో సమన్వయం అవసరమని తెలియచేసింది. వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ తాజాగా ఒక కీలకమైన నివేదికను సమర్పించింది. వ్యవసాయ కార్యకలాపాలు, అనుబంధ వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి రాష్ట్రాల మధ్య పోటీని పెంపొందించాలని తెలిపింది. తద్వారా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం యొక్క ప్రయాణంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. అంతేకాకుండా సమ్మిళత అభివృద్ధి, హరిత వృద్ధి మరియు లాభదాయక ఉపాధిని సాధించవచ్చని పేర్కొంది. ఆధునిక, శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు తేవాలని ఆ నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యవసాయ రంగంలో సరళీకరణ కూడా అత్యవసరమని పేర్కొంది. నివేదికలో వెల్లడించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే 'ప్రస్తుతం వ్యవసాయ రంగం మూడు అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రధానంగా వాతావరణ మార్పు, దోపిడీ మరియు సహజ వనరుల క్షీణత. వ్యవసాయ పద్ధతులు వీటిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. అభివృద్ధి వైపు భారతదేశం చేస్తున్న ప్రయాణంలో కీలక పాత్ర పోషించడానికి వ్యవసాయానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఉటంకించింది. రైతుల ఆదాయంలో గణనీయమైన, స్థిరమైన పెరుగుదల, వ్యవసాయ పరివర్తనకు ఈ రంగానికి సంబంధించిన విధానంలో ఒక నమూనా మార్పు అవసరమని' నివేదిక పేర్కొంది. 'అమృత కాల్ సమయంలో ఆధునిక మరియు శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు మరియు ఈ రంగంలో సరళీకరణ అవసరం' అని నివేదిక వెల్లడించింది.

అలాగే పంట కోతకు ముందుకు, అనంతర దశలలో ప్రైవేట్ రంగానికి మెరుగైన పాత్ర, సరళీకృత అవుట్‌పుట్ మార్కెట్‌లు, చురుకైన భూమి లీజు వంటి అంశాలపై దృష్టిసారించాలని ఇవి వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తాయని నివేదికలో స్పష్టం చేసింది. మరోపక్క వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రాష్ట్రాల మధ్య పోటీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వ్యవసాయ భవిష్యత్, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న అనేక అంశాల్లో చర్యలు అవసరమని తేల్చిచెప్పింది. ఇతర రంగాలతో పాటు, వ్యవసాయాభివృద్ధిలో తదుపరి దశకు వెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చక్కటి సమన్వయం, వ్యూహం అవసరమని నొక్కి చెప్పింది.

ఇవే కాకుండా వ్యవసాయంలో ఆధునీకరణ వైపు మళ్లాల్సిన అసరం ఉందని, ఇందుకు ఈ రంగంలో ప్రైవేటు, కార్పొరేట్ రంగ పెట్టుబడులు, ఉత్పత్తిదారుల కొత్త సంస్థలు, సమీకృత ఆహార వ్యవస్థ ఆధారిత యంత్రాంగాలు, ఉత్పత్తిదారులు, వినియోగ దారుల మధ్య కొత్త రకాల అనుసంధానాలను కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. సులభతరమైన నియంత్రణ వాతావరణాన్ని, బాధ్యతాయుతమైన ప్రభుత్వ, ప్రవేటు పెట్టుబడులను అందించే రూపంలో వ్యవసాయంలో సరళీకరణ అవసరమని నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది.

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు



## రూ.340 కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన
## దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం దాకా తీసుకెళ్తాం
## మాచర్ల బహిరంగ సభలో ఎపి సిఎం జగన్

**అమరావతి, నవంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని ఆయన తెలిపారు.పల్నాటిసీమ రూపురేఖలు సమూలంగా మార్చే దిశగా అడుగులువేస్తూ పల్నాడుజిల్లా మాచర్ల వద్ద వరికపు డిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. బుధవారం మాచర్ల నియోజకవర్గంలో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు ఆయన శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. ప్రస్తుతం అన్ని అనుమతులువచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని సిఎం తెలిపారు. ఏదైనా పనిచేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సిఎం తెలిపారు. ఈ ప్రాజెక్టును దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మంచినీరు, సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలతోపాటు మహిళా సాధికారతకు కృషి చేశామని సిఎం తెలిపారు. రూ. 2లక్షల 40వేల కోట్లు అక్క, చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డిబిటి నాన్‌డిబిటి ద్వారా రూ.4లక్షల 10వేల కోట్లుఅందించామని తెలిపారు. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలుఅందించామని పేర్కొన్నారు.

### దశాబ్దాల నీటి ఎద్దడి నివారణ..వరికపూడిశెల

ఈ మాచర్ల నియోజకవర్గంలో పక్కనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నాకూడ సాగునీటికి, మంచినీటికి దశాబ్దాలుగా ఎద్దడి మన కళ్లెదుట కన్పిస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. ఈరోజు పుట్టిన బిడ్డకు అందని తల్లిపాల మాదిరిగానే సముద్రంలో ప్రయాణిస్తున్నవారికి దక్కని గుక్కెడు మంచినీటి మాదిరిగానే ఇన్ని దశాబ్దాలపాటు కృష్ణమ్మ ఒడ్డున ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణానది నీరు దక్కని పరిస్థితి ఈ ప్రాంతంలో ఉందన్నారు.. ఇవాళ రూ.340 కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతల ద్వారా పల్నాడుకు కృష్ణమ్మనీరు అందించటం జరుగుతుందని గర్వం చెబుతున్నానని అన్నారు.

# విభజన హామీల అమలు ఏదీ?

## గత పదేళ్లలో ఎపికి ఒరిగిందేమీ లేదు
## హక్కుల సాధన కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయలేని రాష్ట్ర సర్కార్
## ఇడి, సిబిఐలంటే భయం వల్లనా?
## అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను తయారుచేసిన ప్రధాని మోడీ
## విజయవాడ ప్రజారక్షణ భేరి సభలో సీతారాం ఏచూరి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను ప్రధాని నరేంద్రమోడీ తయారు చేసారని సీపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు.గత పదేళ్లలో ఏపీకి జరిగిందేమీ లేదని,విభజన హామీలు అమలు చేయడంలో కేంద్రం శ్రద్ధచూపాలేదన్నారు.కేంద్రంపై హక్కులసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వాల పరంగా జరిగిన ఒత్తిడి లేదన్నారు.విజయవాడలో సీఎంఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం విజయవాడ ఎంబీ స్టేడియంలో జరిగిన ప్రజారక్షణభేరి బహిరంగ సబలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను ఏపీలో స్థానిక పార్టీలు నిలదీయలేని స్థితిలో ఉన్నాయన్నారు.వారికి ఈడీ, సీబీఐ అంటే భయమా అని ప్రశ్నించారు. మోదీ అంటే రుచి ఉందా మీకు అని ఆయన ఏద్దేవా చేసారు.దేశవ్యాప్తంగా ప్రతి రోజు హింసాత్మక సంఘటనలు మహిళలపై జరుగుతున్నానయన్నారు.మణిపూర్ ఘటనలపై స్పందించిన దుర్మార్గపు స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. పాలస్తీనా వారికి వారి దేశాలను ఇవ్వాల్సి ఉండాలన్నారు.ఈ విషయంలో ఇండియా తన వాదనను విన్పించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.మోడీ అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మార్గాలకు మద్దతుదారుడిగా మారాడన్నారు.గవర్నర్‌లు శాసన సభ చట్టాలు తప్పు అనడం సరికాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు.తమిళనాడు గవర్నర్ శంకరయ్యకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడానికి ఫైలు పెట్టుకున్నాడన్నారు.

శంకరయ్య ఇవాళ గౌరవ డాక్టరేట్ అందకుండానే మరణించారన్నారు. ఒక ప్రజల మనిషిని గౌరవించుకోవాల్సిన సంస్కారంలేని దిశలో కేంద్రం చేతిలో కీలు బొమ్మలు వంటి గవర్నర్లు వ్యవహరిస్తున్నారు.ప్రజా సంక్షేమ అంశాల విషయంలో గవర్నర్ల జోక్యం సరికాదన్నారు. ప్రజా ఉద్య మాలను బలపర్చడం ద్వారా మోడీని గద్దె దింపాలన్నారు.ఇప్పుడు ఉన్న అనాధికారిక అత్యావసర పరిస్థితి నుంచి బయటపడాలంటే మోడీని గద్దె దించాలన్నారు.ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేస్తూ ఎమర్జెనీ పెట్టారన్నారు.ప్రజలు ఆమెను ఓడించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. హెచ్‌డీపీ, జీడీపీలలో జి-20దేశాల్లో ఇండియా అందరికంటే కింద ఉందన్నారు.ఏపీకి విభజన సమయంలో 10యేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామన్న భారతీయ జనతాపార్టీ మాట తప్పిందన్నారు.రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను ఈ సభలో సీతారాం ఏచూరి వేదికపై ఉన్న సీపీఎం నేతలందరితో కలిసి ఆవిష్కరించారు. సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలో పదవులు, కుర్చీల కోసం ఆరాటపడుతున్నారన్నారు.వారికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు.

ప్రజా సమస్యలపై ప్రణాళికను ముందుకుఉ తీసుకుని వెళ్ళేందుకే ఈ ప్రజారక్షణ బేరి కార్యక్రమన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా సీపీఎం ముందుకు పోతొందన్నారు.రాష్టానికి మోడీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు. మతోన్మాద విధానాలను ప్రతి ఘటించడంలో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు విఫలమయ్యాయన్నారు.ప్రజలు కరువుతో అల్లాడుతుంటే 'ఏపీ నీడ్స జగన్' కార్యక్రమాన్ని కార్పొరేట్ యాడ్ తరహాలో ప్రచారం చేసుకుంటుందన్నారు.నేను ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చామన్న పవన్ కల్యాణ్ ఎందుకు మోడీని ప్రశ్నించలేదన్నారు.సీపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మాట్లాడుతూ దేశంలోను,రాష్ట్రంలోను కొనసాగుతున్న అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.సీపిఎం అధికార రాజకీయాలకన్నా ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రాధాన్యతను ఇస్తోంది.సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ క్షుద్ర రాజకీయాలు అంతం కావాలన్నారు.ఏపీలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందాలన్నారు.సీపీఎం సీనియర్‌నేత అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే విషయంలో సీపీఎంది రాజీలేని వైఖరని స్పష్టం చేసారు.సీపీఎం అమరావతి ప్రాంతకార్యదర్శి చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ వామపక్ష ప్రజా తంత్ర ఉద్యమాలకు ప్రజాదరణ గణనీయంగా ఉందన్నారుపాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళ్తామన్నారు..పార్టీ నేత వి.ఉమామహేశ్వరరావుతో సహా పలువురు సీపీఎం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీపిఎం ప్రజారక్షణ భేరీ సభ ప్రారంభానికి ముందుసభావేదికపై ప్రజా చైతన్యగీతాలాపనలు,వివిధ ప్రాంత సంప్రదాయక నృత్యాలు ప్రదర్శించారు.



బుధవారం విజయవాడలో ప్రజారక్షణభేరి సభలో మాట్లాడుతున్న సీతారామ్ ఏచూరి,చిత్రంలో రాఘవులు, మధు తదితరులు

# తెలంగాణ రాజకీయాల్లో కన్నడ ఫీవర్

## గ్యారెంటీలపై మాటల యుద్ధం
## సవాళ్లు, ప్రతిసవాళ్లతో
## రక్తి కడుతున్న ఎన్నికల రాజకీయం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాజకీయాల్లో కన్నడ ఫీవర్ నడుస్తోంది. ఎన్నికల బరిలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ కూడా కర్నాటక జపం చేస్తున్నాయి. అక్కడ అమలవుతున్న గ్యారెంటీలు, కరంట్‌లపైనే చర్చ పెడుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని రోజురోజుకూ ఉధృతం చేస్తున్నాయి. దీంతో ఈ పార్టీల మధ్య పోరు హోరా హోరీగా సాగుతోంది. ఒక పార్టీపై ఇంకో పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేసుకుంటూ ఎన్నికల రాజకీయాన్ని రక్తి కట్టిస్తున్నారు. ఈ మూడు పార్టీలూ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రజాకర్షక పథకాలనే ప్రధాన అస్త్రాలుగా చేసుకుంటున్నాయి. తాజాగా, కర్నాటక శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అక్కడ ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీ పథకాల అమలు హామీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సఫలమైంది. దీంతో ఆ గ్యారెంటీ పథకాలకు ఇంకొకటి అదనంగా కలిపి అదే ఫార్ములాను తెలంగాణలోనూ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నేతలు తెలంగాణలోనూ ఈ గ్యారెంటీ పథకాలను బ్రోచర్లు, పాంప్లెట్ల రూపంలో ముద్రించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళుతున్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కేవలం వంద రోజుల్లో ఆ పథకాలను ఇక్కడ సైతం అమలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ కన్నడ ఫార్ములా అంతా బోగస్ అనీ దానిని తెలంగాణ ప్రజలు ఆమోదించరని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వాదిస్తున్నాయి.

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ పథకాల అమలులో చేతులెత్తేసిందని విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలతో తెలంగాణలో ఇచ్చిన 6 గ్యారెంటీలపై భరోసా ఇవ్వడానికి కర్నాటక మంత్రులు రంగంలో దిగారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సహకరించనప్పటికీ తమ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా 5 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామనీ, అంతగా సందేహం ఉంటే మేమే బస్సులు సమకూరుస్తాం మా రాష్ట్రంలో గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయో లేదో చూపిస్తాం రండి అంటూ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు సవాల్ విసురుతున్నారు. కర్నాటకలో అమలవుతున్న గ్యారెంటీ పథకాల గురించి బీఆర్ఎస్, బీజేపీలు బోగస్ ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అంటుండగా, కర్నాటకలో కరెంటు ఇవ్వడం లేదన్నది వాస్తవమనీ, దీనిపై కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెబుతోందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎదురు దాడి చేస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య రచ్చ నడుస్తుండగానే కర్నాటక రైతులు రంగంలోకి దిగారు.

తమకు విద్యుత్ సరఫరా సరిగా జరగడం లేదంటూ హైదరాబాద్‌లో ధర్నాకు అనుమతి ఇవ్వాలంటూ ఈసీకి విజ్ఞప్తి చేశారు. అయితే, దీనికి ఈసీ నిరాకరించింది. అయితే, దీని వెనక కూడా రాజకీయ కుట్ర కోణం ఉందంటూ కాంగ్రెస్ అధికార బీఆర్ఎస్‌పై విమర్శల దాడికి దిగింది. మొత్తానికి తెలంగాణ రాజకీయాలు కర్నాటక చుట్టూనే తిరుగుతున్నాయి. దీంతో కర్నాటక నినాదం ఎవరికి వరంగా మారబోతోంది ? ఎవరికి నష్టం చేయబోతోంది ? అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన గాలి అనిల్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. తాజాగా టిపిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నర్సాపూర్ టికెట్ ఆశించారు. టికెట్ దక్కక పోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు గుర్తింపు లేదని వ్యక్తం చేశారు. గత ఐదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్యారాచుట్ నేతలకు ప్రాధాన్యతనిస్తూ డబ్బులకు టిక్కెట్లు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 10

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 10 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,492కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,045మంది కోలుకోగా 155 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,295కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,918కి చేరగా, 80,23,347మంది వరకు కోలుకున్నారు. 1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,507కి చేరింది.అందులో 68,35,405 మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు.

# 'గ్లోబల్ ఇండియన్ అవార్డు' అందుకున్న తొలి భారతీయురాలు..



తన పిల్లలను ఉన్నతంగా తీర్చి దిద్దే తల్లులుంటారు. అందరూ నా పిల్లల్లాంటివారే! వారికి మంచి భవిష్యత్తు ఇవ్వా లనుకుంటారు కొందరు. ఆ రెండో కోవకి చెందినవారే సుధామూర్తి పుస్తకాలు రచించినా, దాతృత్వం ప్రదర్శించినా.. ఆమె దృష్టెప్పుడూ భావితరాలపైనే! దానికి గుర్తింపుగానే తాజాగా ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఇండియన్ అవార్డు అందుకున్నారామె. 'సుధమ్మా.. అకస్మాత్తుగా నీకు రెక్కలొచ్చాయనుకో ఏం చేస్తావ్?' అని సుధామూర్తిని ఆమె తాత అడిగితే ' వెంటనే పక్క ఊళ్లో ఉన్న గ్రంథాలయానికి ఎగిరెళ్లి.. అక్కడున్న పుస్తకాలన్నీ చదివేస్తా'నని చెప్పారట. ఆ సమాధానానికి మురిసిపోయిన ఆవిడ తాతగారు పెద్దయ్యాక ఏదైనా గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలను విరాళంగా ఇస్తావా తల్లీ' అనడిగారు. ఆయనకు ఇచ్చిన మాటకోసం పుస్తకాలు ఇవ్వడం కాదు. భావితరాల కోసం వేల గ్రంథాలయాలనే కట్టించారామె. విద్యావంతుల కుటుంబం

పుస్తకం, చదువు విలువ ఆవిడకు బాగా తెలుసు. పెళ్లయ్యేనాటికి భర్త నారాయణమూర్తి నిరుద్యోగి. అలాంటి ఆయన దిగ్గజ సంస్థ 'ఇన్ఫోసిస్'ని నెలకొల్పినా.. సంపదలో తులతూగుతున్నా సుధామూర్తి మాత్రం నిరాడంబర జీవితానికే ప్రాధాన్యమిచ్చారు. 45 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించి పేదల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఆర్థికంగా వెనకబడిన వారికి విద్య, వైద్య, సహకారం, గ్రామీణాభివృద్ధి, కళలు, సంస్కృతి, స్వయం ప్రతిపత్తి సాధించేలా శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌కి పదవీ విరమణ చేసినా మూర్తి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నారు. సంపదను ఖరీదైన జీవితాలకు కేటాయించడం కాదు. సేవకు వినియోగించినప్పుడే సార్థకత. దాన్నీ పిల్లల్ని పెంచినంత బాధ్యతగా చేయాలంటారీమె. అందుకు తనకు టాటానే ఆదర్శమంటారు. ఏమాత్రం వీలుచిక్కినా పుస్తకాలను చదివే సుధామూర్తి తన రచనలతో మంచి రచయితగా పేరు తెచ్చుకున్నారు. ఈమె సేవలకు మెచ్చి, కెనడా ఇండియన్ ఫౌండేషన్ ' గ్లోబల్ ఇండియన్ అవార్డు'తో సత్కరించింది. ఏటా తమ తమ రంగాల్లో చెరగని ముద్ర వేసిన భారతీయులని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందిస్తారు. దీన్ని అందుకున్న తొలి భారతీయురాలీమె. అవార్డుతోపాటు వచ్చిన రూ.30 లక్షలకు పైగా మొత్తాన్నీ దానమిచ్చి, తన దాతృత్వ గుణాన్ని మరోసారి ప్రదర్శించారామె. ❑

# దృక్పథం మారితే డిప్రెషన్ దూరం !



డాక్టర్ ఎన్.బి.సుధాకరరెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: ఉన్నత లక్ష్యాలు కల మా అమ్మాయి ఇప్పుడు డిప్రెషన్ బారిన పడింది. రోజంతా దిగులుగా, దీనంగా కనిపిస్తోంది. తన గదిలో ఒంటరిగా కూర్చుని రీల్స్ చూస్తూనో లేదా పబ్జీ ఆడుతూనో గడుపుతుంది. చదువులో బాగా వెనకబడింది. నిద్ర, ఆహారంలో తేడాలు వచ్చాయి. కాలేజీలో కూడ ఆమె ప్రవర్తన బాగా లేదని ప్రిన్సిపాల్ ఫోన్ చేసి చెప్పారు. ఆమెకు ఏదైనా హితవు చెప్పాలని ప్రయత్నిస్తే విసుక్కుంటున్నది. తన బతుకు తనను బతకనీయమంటుంది. ఒక్కోసారి ఏడుస్తుంది. ఆత్మహత్య చేసుకుని చనిపోతే ఎవరికీ ఏ బాధ ఉండదు అంటూ వేదాంతం మాట్లాడుతుంది. మాకు అబ్బాయి, ఒక అమ్మాయి, అబ్బాయి బిటెక్ పూర్తిచేసి లండన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మాయి బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నది మావారు ఒక ప్రైవేటు కంపెనీలో మేనేజర్‌గా ఉన్నారు. అమ్మాయి విషయం పట్టించుకునే తీరిక మా వారికి లేదు. మా అబ్బాయి దూరంగా ఉన్నాడు. ఎప్పుడైనా ఫోన్‌చేసినపుడు క్షేమసమాచారాలు అడిగి నిట్టూర్పువిడిచి వదిలేస్తారు. దీనితో నేను ఒక్కతే ఆమెతో వేగాల్సివస్తోంది. మంచి మాటలు చెపితే ఆమె పట్టించు కోవడంలేదు. నెలక్రితం నా స్నేహితురాలి సలహా మేరకు అమ్మాయిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళాను ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె డిప్రెషన్‌తో బాధ పడుతోందని చెప్పిమందులు రాసిచ్చారు. అవి వేసుకుంటే మత్తుగా ఉంటోందని నాలుగురోజు వాడి మానేసింది. అమ్మాయికి గ్రహ దోషం ఏదైనా ఉందేమో అన్న ఉద్దేశ్యంతో తాయత్తు కూడ కట్టించాను. అయినా ప్రయోజనం లేదు. ఆమె ఎలాగైనా ఐఐటిలో సీట్టు తెచ్చు కోవాలన్న లక్ష్యంతో ఉండేది. అందుకే ఇంటర్‌లో రాత్రి పగలు పట్టుదలగా చదివింది. అయితే పరీక్షల సమయంలో తల నొప్పి, వాంతులు, విరేచనాలు రావడం వల్ల సరిగా రాయలేక పోయింది. దీంతో ఆమె కోర్కె ప్రకారమే పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించాము. శక్తికి మించి ఖర్చుపెట్టి చదివిస్తున్నాము. మొదటి ఏడాది కొంత బాగానేచదివింది స్నేహితుల ప్రభావంతో సోషియల్ మీడియాకు అలవాటు పడింది. చదువు పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్‌తో కాలం గడపడం అలవాటు చేసుకున్నది. ఇప్పుడు అదొక వ్యసనంగా మారి, కృంగు బాటుకు గురవుతున్నది. ఈ దశలో ఆమెను మార్చడానికి తగిన మార్గం చెప్పండి.

- ఒక సోదరి, హైదరాబాద్

వ్యధ



జవాబు: అమ్మా యవ్వన దశలో వచ్చే అనేక మార్పుల వల్ల కొందరు యువతలో డిప్రెషన్ తలెత్తుతుంటుంది. అనుకున్న లక్ష్యాలు సాధించ లేకపోవడం అందులో ఒక అంశం అలాగే హార్మోన్లలో వచ్చేమార్పులు, స్నేహితులతో పోల్చుకోవడం, జీవనశైలిలో వచ్చే తేడాలు తదితర అంశాలు కూడ డిప్రెషన్‌కు దారితీయవచ్చు. మానసిక ఒత్తిడి డిప్రెషన్ నుంచి బయటపడటానికి లేదా ఉపశమనం పొందడానికి కొందరు వ్యసనాలకు గురవుతుంటారు. కొన్ని సందర్భాలలో స్నేహితుల ప్రభావం వల్ల కూడ వ్యసనాలకు ఆకర్షితులు అవుతుంటారు. కొన్ని సందర్భాలలో ఆశ బారెడు సామర్థ్యం మూరెడు అన్నట్టు లక్ష్యాల సాధనకు తగిన సామర్థ్యం లేక చతికలపడి కృంగి పోతారు. అంటే డిప్రెషన్‌కు గురికావడానికి అనేక అంశాలు మూలాలుగా ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఆధునిక సమాజంలో వచ్చిన అనేక పోకడల వల్ల యువతలో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. నిద్రలేమి, పోషకాహారలేమి, శారీరక శ్రమలేక పోవడం, ఎండతగలలేక పోవడం, ఒంటరితనం, అతి గారాభం, అత్యాశలు లాంటి పలు అంశాలు యువతకు శాపాలుగా పరిణమిస్తున్నాయి. జీవితం అంటే డబ్బు సంపాదించడం విలాసవంతంగా గడపడం అన్న దృక్పథం పెరిగి పోతున్నది. మానవ సంబంధాలు, విలువలు, సామాజిక స్పృహ మృగ్యం అవుతున్నది. కుటుంబం సంబంధాలు కూడ దెబ్బదింటున్నాయి. స్వార్థ ప్రయోజనాలకోసం తపించడం ఎక్కువ అవుతున్నది. అన్ని వెరసి కొంత మంది యువతీ, యువకులలో మానసిక సమస్యలకు మూలాలుగా మారుతున్నాయి. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె సమస్యకు నిద్రలేమి, ఆహారలేమి, లక్ష్యం నెరవేరకపోవడం కారణంగా చెప్పవచ్చు. ఆమె ఐఐటిలో చదవాలన్న కోర్కెతో నిద్రలేని రాత్రులు గడిపిందని అర్థం అవుతుంది. రాత్రిమేలుకోవడానికి కొందరు కడుపు మాడ్చుకుంటుంటారు. అలాగే టీలు,కాఫీలు ఎక్కువగా తాగుతూ ఉంటారు. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత తలెత్తుతుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత తలలెత్తుతుంది. శరీరం నీరసించి పోతుంది. పరీక్షల సమయంలో భయం, ఆందోళన, ఒత్తిడి పెరిగి సామర్థ్యం క్షీణిస్తుంది. పరీక్షల సమయంలో తలనొప్పి, వాంతులు, విరేచనాలకు నిద్రలేమి, మానసిక ఒత్తిడి ప్రధాన కారణం అన్నది కాదనలేని వాస్తవం. దీనివల్ల ఆమె పరీక్షలు సరిగా రాయలేకపోయింది. మీరూ ఎంతపేరున్న కళాశాలలో చదివించినా ఐఐటిలో సీటు సాధించలేక పోయానన్న ఆత్మన్యూనత దిగులు ఆమెను ఆవహించి ఉంటుంది. దీనివల్ల చదువులో కొంత వెనకబడి ఉంటుంది. ఈ నేపథ్యంలో అందనిద్రాక్ష పుల్లన అన్నట్టు ఆమె చదవుపట్ల విరక్తి పెంచుకుని స్మార్ట్ ఫోన్ వ్యసనానికి బానిస అయి ఉంటుంది. క్రమంగా డిప్రెషన్‌కు గురయి ఉంటుంది. ముందు ఆమె దృక్పథం మార్చడానికి ప్రయత్నం చేయండి. ఐఐటి ఒకటే జీవితం కాదన్న భావన కల్పించండి. నిద్ర, ఆహారం, వ్యాయామం, మానవ సంబంధాలు పెంపొందించండి. సైకియాట్రిస్టు ఇచ్చిన మందులు క్రమం తప్పకుండా వాడండి. అవసరమైతే కౌన్సెలింగ్ చేయించండి. దృక్పథం మారి డిప్రెషన్‌ను ఢీ కొట్టవచ్చని గమనించండి. ❑

# షిరిడీ మసీదులో శ్రీరామనవమి



సాయిబాబా చేష్టలన్నీ వింతగా ఉంటాయి. తాను నివసించే పాడుబడిన మసీదును 'ద్వారకామాయి' అన్నాడు. ఉర్సు ఉత్సవాన్ని శ్రీ రామనవమి రోజు (ప్రతి శ్రీరామనవమినాడు) జరపటానికి అంగీకరించాడు. ఫకీరు దుస్తుల్లో ఉండే తాను శ్రీరామునిగా దర్శనమిచ్చాడు. 1912 శ్రీ రామనవమి ఇంకా కొద్ది రోజులుందనగా కొందరికి పగటిపూట శ్రీరామనవమి ఉత్సవం జరిపించితే ఎలా ఉంటుందన్న ఆలోచన కలిగింది, ఎందుకంటే సాయంకాలం నుండి ఉర్సు ఎలాగూ చేస్తారు కాబట్టి. సాయి అంగీకరించారు. సాయి అంగీకరించారంటే ఆ పని సానుకూలమయినట్టే. 1912, మే 27 బుధవారంనాడు షిరిడీలో ప్రథమ శ్రీరామనవమి జరిగింది. అప్పటికప్పుడు అనుకున్నారు కాబట్టి కొన్ని, కొన్ని సమస్యలు రాక తప్పవు. అయినా వాటిని గూర్చి పట్టించుకోనక్కర లేదు. రామనవమి జరిపించాలనే శ్రీ కృష్ణ భీష్మ ఆలోచనకు, కాక మహాజని మద్దతిచ్చాడు. హరిదాసు దొరకకుంటే, భీష్మయే హరిదాసు అయ్యాడు. ఇక హరికథా వస్తువు విషయానికి వస్తే, కాకా మహాజని విరచిత గాథయే ఉన్నది. ఇక రాధాకృష్ణమాయి ఊయలనిచ్చింది, ప్రసాదం కూడా చేసి ఇచ్చింది. హరికథ మొదలుపెట్టబోతున్నారు. మరో విషయం : సాయి కంట్లో గులాల్ పడ్డది. సాయి నరసింహ అవతారం ఎత్తాడా అనిపించింది చూచేవారికి, ఊయలను విరగకొడతాడేమోనని, ఊయలను ఊడదీయబోతుంటే, సాయి వారించాడు. అదెట్లా విప్పుతారు దాని అవసరం ఇంకా ఉన్నది అన్నాడు. అలా సాయి అనగానే ఆయన అంతర్యం అందరకూ తెలిసి పోయింది. నిన్న శ్రీరాముడిని నేడు శ్రీకృష్ణడిని అర్చించుకోవటం అందరికీ ఆనంద హేతువైంది. కుండలో అటుకులు, బెల్లం పెట్టి, దానిని ఉట్టిలో ఉంచి, ఉత్సామంతో ఎగిరెగిరి కొట్టి అందులోని అటుకులు, బెల్లం తినటం మధురమైన సన్నివేశం. ఉత్సవం పూర్తి కాగానే, ఊయలను విప్పివేశారు. సాక్షీభూతుడుగా చూస్తున్నాడు సాయిరామకృష్ణ !

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# అల్లంతో ఆరోగ్యం..

వెక్కిళ్లుఆగకుండా వస్తుంటే చిన్న అల్లం ముక్కను తింటే ఫలితం ఉంటుంది. ● అల్లం ముక్క, తేనే కలిపిన మిశ్రమాన్ని రోజూ తీసుకుంటే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ● అల్లంలో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ● జీర్ణక్రియ జరిగే సమయంలో క్యాలరీలు బాగా కరిగేలా చేస్తుంది. ● వ్యాయామాలు చేయడం వల్ల తలెత్తే నొప్పుల నుంచి అల్లం శరీరానికి సాంత్వననిస్తుంది. ❑

# అటుకులతో స్వీట్ రెసిపి..



కావల్సినవి : అటుకులు - అర కప్పు, (మిక్సీ పట్టుకుని పొడిలా చేసుకోవాలి ) మైదా- 2 కప్పులు, పంచదార- అరకప్పు, నెయ్యి- 6 టేబుల్ స్పూన్లు నెయ్యి-6 టేబుల్ స్పూన్లు నీళ్లు-కావాల్సినన్ని , నువ్వులు-కొద్దిగా, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా : ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో పంచదార, కొద్దిగా నీళ్లు పోసుకుని పంచదార కరిగేవరకు కలుపుకోవాలి. ఇప్పుడు అందులో నెయ్యి వేసుకుని బాగా కలుపుకోవాలి. తర్వాత మైదాపిండి, అటుకుల పొడి, నువ్వులు వేసుకుని ముద్దలా చేసుకుని సుమారు గంటన్నర సేపు పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఆ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసుకుని చపాతీల్లా ఒత్తుకుని నచ్చిన షేప్‌లో కట్ చేసుకోవాలి. వాటిని నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. ❑

# నాగచైతన్య తొలి వెబ్‌సిరీస్...

విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించిన సిరీస్ 'ధూత'.. సూపర్ నాచురల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో నాగచైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్, ప్రాచీదేశాయ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్‌కు డిసెంబర్ 1నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సిరీస్‌లోని మొత్తం 8 ఎపిసోడ్స్ ప్రసారం కానున్నాయి. నాగచైతన్య నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్.. ఇందులో సక్సెస్‌ఫుల్ జర్నలిస్టు పాత్రలో ఆయన కన్పించనున్నారు.. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరియల్ మరణాల ,అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి... ఎనిమిది



ఎపిసోడ్స్ సిరీస్‌లో పార్వతి తిరువోతు , ప్రియాభవానీశంకర్, ప్రాచీ దేశాయ్ కీలకపాత్రల్లో నటించారు. థ్రిల్లర్ డ్రామా ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రైమ్ వీడియోలో, ప్రపంచ వ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాల్లో డిసెంబర్ 1న ప్రసారం కానుంది.. నిర్మాత శరత్ మరార్ మాట్లాడుతూ, ధూత అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలుగు సిరీస్‌ల్లో ఒకటని అన్నారు. ఎంతోకాలం శ్రమ, అపారమైన అంకితభావం, అవిశ్రాంత ప్రభుత్వాల ఫలితం ,మొదటి నుంచి , దర్శకుడు విక్రమ్ ఊహించినంతలోతుగా వివరంగా ఒక కాన్సెప్ట్ కథ అన్నారు. పూర్తి సామర్థ్యాన్ని చూపించే విధంగా సిరీస్‌ను మలిచారని అన్నారు. నాగచైతన్యకు గొప్ప స్ట్రీమింగ్ అరంగేట్రం అవుతుందన్నారు. ఈ విషయంలో మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# సుధీర్‌బాబు 'హరోం హర'లో దేవిగా మాళవిక శర్మ

పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం నవంబర్ 22న విడుదల కానుంది.. అంతకంటే ముందు సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తున్నారు. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్ఎస్‌సి పతాకంపై సుమంత్ జి.నాయుడు నిర్మిస్తున్నారు..



తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న మాళవిక శర్మను దేవిగా పరిచయంచేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేవారు. మాళవిక చీరలో అందంగా సాంప్రదాయ బద్దంగా ఆకట్టుకుంది.. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్యస్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కన్పిస్తోంది.. ఈసినిమాలో సునీల్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే హరోం హర కథలో సుధీర్‌బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. సుధీర్ బాబు కెరీర్‌లో హై బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీలో విడుదల కానుంది.

తెర

# అవకాశం ఇవ్వమని అజయ్‌భూపతి వెంటపడ్డా: పాయల్ రాజ్‌పుత్

ఆర్ఎక్స్100 సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయమైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్.. తెలుగుకు తనను పరిచయం చేసిన అజయ్‌భూపతి దర్శకత్వంలో మళ్లీ ఇపుడు ఆమె నటించిన సినిమా 'మంగళవారం'... ఆమెకు జోడీగా అజ్మల్ అమీర్ నటించారు. ఈచిత్రం ఈనెల 17న విడుదలకానుంది. ఈనేపథ్యంలో పాయల్‌రాజ్ పుత్ మీడియాతో మాట్లాడారు.



**ఆర్ఎక్స్ 100 తర్వాత అజయ్ దర్శకత్వంలో మీరు నటించిన చిత్రమిది.. ఈసినిమా ఎలా మొదలైంది?**

సార్ నాకు ఒక సినిమా ఇవ్వండి ఒక అవకాశం కావాలి..అని అజయ్‌భూపతి వెంటపడ్డాను.. మంచి క్యారెక్టర్ వస్తేతప్పకుండా ఫోన్‌చేస్తా అని అన్నారు.. చిన్నచిన్న పాత్రలకు నిన్ను తీసుకోలేనని స్పష్టంచేశారు.. అయనకు నా పొటెన్షియల్, నా టాలెంట్ తెలుసు.. ఆయన నుంచి ఫోన్ రాగానే ఒకే చేశా... తెలుగు ఇండస్ట్రీలో ఇది నా టర్నింగ్ పాయింట్... కమ్ బ్యాక్ అవుతుందని ఆశిస్తున్నా... మంగళవారం సినిమా విడుదలకు ఎంత ఎగ్జయిట్ ఫీలవుతున్నానో అంతే నెర్వస్ కూడ ఉంది. ఇండియాలో ఈ టైపు క్యారెక్టర్, కథతోఎవరూ సినిమా చేయలేదు.

**మీ క్యారెక్టర్ నెగటివిటీతో ఉంటుందా చెప్పండి?**

అసలు కాదు. సినిమా విడుదలకు ఒక్కరోజు మాత్రమే ఉంది.. మంగళవారం లోనేను శైలు పాత్రలో నటించా.. సినిమాచూశాక ఆ అమ్మాయి మీద మీకు సింపతీ వస్తుంది.సినిమాలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి. చాలా సెన్సిటివ్ టాపిక్ డిస్కస్ చేశాం.. రెస్పెక్ట్ ఇస్తూ సెన్సిటివితో సినిమా తీశాం..

**సినిమాలో పల్లెటూరి అమ్మాయి పాత్ర చేశారు. ఆ లుక్, క్యారెక్టర్ గురించి చెప్పండి?**

శైలు క్యారెక్టర్ హెయిర్, మేకప్ కోసం ప్రతిరోజు రెండు గంటలు పట్టింది. మేకప్‌కంటే క్యారెక్టర్ ఎమోషనల్ జర్నీ నుంచి బయటకు రావటానికి ఎక్కువ టైం పట్టింది.. షూటింగ్‌కంప్లీట్ చేశాక, 15 రోజులు దాన్నుంచి బయటకు రాలేదు.. మా అమ్మదగ్గరకు వెళ్లి అక్కడ ఉన్నాను.. చేతి మీద గాట్లు, నాలుక్ చూసి నీకు ఏమైంది? అని అమ్మ అడిగింది.. పక్కా పల్లెటూరి అమ్మాయిలా ఉన్నావ్ అని చెప్పింది.

**ప్రీరిలీజ్ వేదికపై అల్లు అర్జున్‌తోసెల్ఫీలు దిగారు. ఆయనతో ఏం మాట్లాడారు?**

అల్లు అర్జున్ గారిని కలిసినపుడు బ్లష్ అవుతూ ఉన్నాను. పాయల్..నిన్నుచూస్తే గర్వంగా ఉంది..

# 'మహేంద్రగిరి వారాహి' టైటిల్ ఫిక్స్

రాజశ్యామల బ్యానర్‌పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం2 సినిమాకు పేరును ఖరారుచేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్రస్వామి సమక్షంలో మహేంద్రగిరి వారాహి అనే పేరుతో సినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈమేరకు యూనిట్ తాజాగా శారదా పీఠాన్ని సందర్శించారు.. హీరో సుమంత్, హీరోయిన్‌మీనాక్షి, చిత్ర దర్శకుడు జాగర్లపూడి సంతోష్, కాలిపు మధు, ఎంసుబ్బారెడ్డి తది తరులు



రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన పీఠాధిపతిని కలిశారు.. రాజశ్యా మల అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాం శాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రాన్ని రూపొం దిస్తున్నా మని దర్శకుడు సంతోష్ తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో షూటింగ్ ప్రారంభమైందని, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు.. తమ బ్యానర్‌లో రెండో చిత్రమని నిర్మాత కాలిపు మధు, ఎం.సుబ్బారెడ్డి తెలిపారు.

# 'బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం సాధించాలి'

సస్పెన్స్, క్రైమ్ జానర్లో అన్ని రకాల ఎమోషన్స్‌తో తెరకెక్కించిన చిత్రం అధర్వ.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. ఈసినిమాలో కార్తీకతక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాస్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. డిసెం బర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈమూవీ ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు శశికుమార్ తిక్కా, హీరో చైతన్య రావు ముఖ్యఅతిథులుగా పాల్గొనానరు. ట్రైలర్ రిలీజ్ చేసిన



అనంతరం శశికిరణ్ మాట్లాడారు.. అధర్వ నుంచి జావెద్ ఆలీ పాడిన పాటను నేను ఎపుడూ వింటూనే ఉంటానని అన్నారు. ఆపాట తప్పా నాకు ఇంకేమీ తెలియదన్నారు. ట్రైలర్‌ను చూశానని, ప్రతివిషయాన్ని ఎంతో డిటైలింగ్‌గా చూపించారన్నారు.. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఇంత ఉంటుందా? ఇంత పరిశీలనగా చూస్తారా? క్లూస్‌టీం గురించి వివరించారని అన్నారు. సినిమాపై ఆసక్తి కల్గిందన్నారు. డైరెక్టర్ మహేష్‌గారు, నిర్మాత సుభాష్‌గారు, సినిమాకు పనిచేసిన అందరికీ ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు మహేష్‌రెడ్డ, నిర్మాత సుభాష్, చైతన్యరావు, కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, హీరోయిన్ ఐరా ,సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, కెమెరామెన్ చరణ్ తదితరులు మాట్లాడారు.

# 'ఎక్కడికెళ్లినా ఆ పాట గురించే అడుగుతున్నారు'

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషించిన చిత్రం కోట బొమ్మాళి పిఎస్.. తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదల అవుతున్న సందర్భంగా శివాని రాజశేఖర్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.,. ఆర్టికల్ 15 తమిళ్ రీమేక్‌లో నా నటన చూసి తేజ నాకు ఈ కథ చెప్పారు.. అందులో ట్రైలర్ అమ్మాయి పాత్ర పోషించాను.. ఇందులోనూ అలాంటి తరహా పాత్ర కావటంతో ఆయన నన్ను సంప్రదించారు. నాయట్టు చిత్రానికి రీమేక్ అయినా తెలుగు ప్రేక్షకులకు అర్థమయ్యేలా ఎన్నో మార్పులు చేశారు. షూటింగ్ మొలయ్యాక సినిమాపై నాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది.. ఈసినిమా కోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడ నేర్చుకున్నా. ఒరిజినల్ వెర్షన్ చూశాను.. విలేజ్‌లో కన్పించే లేడీ పోలీస్ కానిస్టేబుల్ పాత్రలోనటించాను. మా ఫ్యామిలీలో తాతగారు పోలీసు కావటం అలాగే నాన్నగారు చాలా చిత్రాల్లో పోలీసు ఆఫీసర్‌గా నటించటంతో వారి నుంచి తెలియకుండానే ఎన్నో విషయాలు నేర్చుకున్నా.. ఈసినిమా విషయంలో నా గెటప్ కోసం నాన్నగారు కూడ కొన్ని సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఆర్టిస్టుకు తన సినిమా బాగుండాలి, సినిమాలని పాటలు సక్సెస్ కావాలని కోరిక ఉంటుంది.. నాకు ఇందులోని లింగిడి లింగిడి పాటతో ఆ హ్యాపీనెస్ వచ్చింది. ఈసాంగ్ వల్ల నాకు



మరింత గుర్తింపు వచ్చింది. ఎక్కడికి వెళ్లినా ఆ పాట గురించే మాట్లాడు తున్నారు.. అసలు లింగిడి పాట వల్లే కోటబొమ్మాళి సినిమాకు మంచి బజ్ వచ్చింది. ఇంతలా ఈ పాటను జనాల్లోకి తీసుకెళ్లిన సంగీత దర్శకుడికి స్పెషల్ థాంక్స్. ఒరిజినల్ క్యారెక్టర్స్‌తో నేను ఎకునకవగా ఇన్వాల్వ్‌కాను.. సినిమాగా చూసి వదిలేస్తాను.. అంతే తప్ప వారిని ఫాలోఅవ్వను. ఎందుకంటే ఇమిటేషన్ ఉండకూడదని అనుకుంటా.. అయినా ఆ చిత్రానికి ఈసినిమా కు చాలా తేడా ఉంటుంది.. ఒరిజినల్ చూసినవారు కూడ ఈసినిమాను ఫ్రెష్‌గా ఫీల్ అవుతారు. అలా అని ఒరిజినల్ సోల్‌కు ఏమాత్రం తక్కువ ఉండదు. నా కథల విషయంలోగానీ, శివాత్మిక కథల విషయంలోగానీ అమ్మానాన్నలు జోక్యం చేసుకోరు.. మాపై వారికి నమ్మకం ఉంది.. వాళ్లు ఎపుడూ మా కథలు వినలేదు.. చివరి నిర్ణయం మాకే వదిలేస్తారు.




# అసెంబ్లీ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు

హైదరాబాద్, ప్రభాతవార్త నెట్‌వర్క్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల రంగంలో నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తరువాత వివిధ పార్టీలు, స్వతంత్రులు రంగంలో నిలిచారు. పోటీ ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యే ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రెబల్స్ రంగంలో ఉండటంతో ఉత్కంఠత నెలకొంది. ఎంఐఎం. ఫార్వర్డ్ బ్లాక్‌తో పాటు పలువురు సభ్యులు రంగంలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా సిగ్మెంట్లలో రంగంలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

### ఆదిలాబాద్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| సిర్పూర్ | కోనేరు కోనప్ప | ఆర్ శ్రీనివాస్ | పి.హరీష్‌బాబు |
| చెన్నూరు(ఎస్సీ) | బాల్కసుమన్‌డా. | జి.వివేకానంద్ | దుర్గం అశోక్ |
| బెల్లంపల్లి(ఎస్సీ) | దుర్గం చెన్నయ్య | గడ్డం వినోద్ | ఎ.శ్రీదేవి |
| మంచిర్యాల | దివాకర్‌రావు | కే.ప్రేమ్‌సాగర్‌రావు | వి.రఘునాథ్ |
| ఆసిఫాబాద్(ఎస్టీ) | కోవాలక్ష్మి | అజ్మీరా శ్యామ్ | అజ్మీరా రాము నాయక్ |
| ఖానాపూర్(ఎస్టీ) | జాన్సన్ నాయక్ | వి.బొజ్జు | రమేష్ రాథోడ్ |
| ఆదిలాబాద్ | జోగు రామన్న | కంది శ్రీనివాస్‌రెడ్డి | పి.శంకర్ |
| బోథ్(ఎస్టీ) | అనిల్ జాదవ్ | గజేందర్ | సోయం బాబూరావు |
| నిర్మల్ | అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి | కే.శ్రీహరిరావు | ఎ.మహేశ్వర్‌రెడ్డి |
| ముథోల్ | గడ్డిగారి విఠల్‌రెడ్డి | బి.నారాయణరావు పటేల్ | రామారావు పటేల్ |

### నిజామాబాద్

| | | | |
|---|---|---|---|
| ఆర్మూర్ | ఆశన్నగారి జీవన్‌రెడ్డి | కే.వినయ్‌కుమార్‌రెడ్డి | పి,రాకేష్‌రెడ్డి |
| బోధన్ | మహమూద్ షకీల్ అమీర్ | పిసుదర్శన్‌రెడ్డి | వడ్డి మోహన్‌రావు |
| జుక్కల్(ఎస్సీ) | హనుమంతు షిండే | లక్ష్మికాంతరావు | టి.అరుణతార |
| బాన్సువాడ | పోచారం శ్రీనివాస్‌రెడ్డి | వై.రవీందర్‌రెడ్డి | వై.లక్ష్మినారాయణ |
| ఎల్లారెడ్డి | జాజుల సురేందర్ | కె.మదన్‌మోహన్‌రావు | వి.సుభాష్‌రెడ్డి |
| కామారెడ్డి | కె.చంద్రశేఖరరావు(కెసిఆర్) | రేవంత్‌రెడ్డి | వి.రమణారెడ్డి |
| నిజామాబాద్ అర్బన్ | బిగాల గణేష్ గుప్తా | షబ్బీర్ అలీ | సూర్యనారాయణ గుప్తా |
| నిజామాబాద్ రూరల్ | గోవర్ధన్ బాజిరెడ్డి | డా.భూపతిరెడ్డి | డి.కులాచారి |
| బాల్కొండ | వేముల ప్రశాంత్‌రెడ్డి | ఎం.సునీల్‌కుమార్ | ఎ.అన్నపూర్ణమ్మ |

### కరీంనగర్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| కోరుట్ల | కల్వకుంట్ల సంజయ్ | నర్సింగరావు | ధర్మపురి అరవింద్ |
| జగిత్యాల | ఎం.సంజయ్‌కుమార్ | జీవన్‌రెడ్డి | శ్రావణి |
| రామగుండం | కోరుకంటి చందర్ | ఎంఎస్‌రాజ్ ఠాకూర్ | సంధ్యారాణి |
| మంథని | పుట్టామధు | దుద్దిళ్ల శ్రీధర్‌బాబు | సునీల్‌రెడ్డి |
| పెద్దపల్లి | దాసరి మనోహర్‌రెడ్డి | సిహెచ్.విజయరమణారావు | డి.ప్రదీప్‌కుమార్ |
| కరీంనగర్ | గంగుల కమలాకర్ | పి.శ్రీనివాస్ | బండి సంజయ్ కుమార్ |
| చొప్పదండి(ఎస్సీ) | సుంకె రవిశంకర్ | ఎం.సత్యం | శ్రీమతి బొడిగ శోభ |
| వేములవాడ | చెల్మడ లక్ష్మీ నరసింహారావు | ఆది వాస్ | సి,హెచ్,వికాస్‌రావు |
| సిరిసిల్ల | (కెటిఆర్) | కే.కే.మహేందర్‌రెడ్డి | రాణి రుద్రమరెడ్డి |
| మానకొండూరు(ఎస్సీ) | రసమయి బాలకిషన్ | కే.సత్యనారాయణ | అరేపల్లి మోహన్ |
| హుజురాబాద్ | పాడి కౌశిక్‌రెడ్డి | వి.ప్రణవ్ | ఈటెల రాజేందర్ |
| హుస్నాబాద్ | వొడితెల సతీష్‌కుమార్ | పొన్నం ప్రభాకర్ | బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి |

### మెదక్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| సిద్దిపేట | తన్నీరు హరీశ్‌రావు | హరికృష్ణ | డి.శ్రీకాంత్‌రెడ్డి |
| మెదక్ | ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి | మైనంపల్లి రోహిత్‌రావు | పి.విజయ్‌కుమార్ |
| నారాయణఖేడ్ | ఎం.భూపాల్‌రెడ్డి | సురేష్‌కుమార్ షెట్కర్ | జె.సంగప్ప |
| ఆంథోల్(ఎస్సీ) | చంటి క్రాంతి కిరణ్ | దామోదర్ రాజనర్సింహా | బాబూమోహన్ |
| నర్సాపూర్ | సునీతా లక్ష్మారెడ్డి | ఎ.రాజిరెడ్డి | ఇ.మురళీ యాదవ్ |
| జహీరాబాద్(ఎస్సీ) | మాణిక్‌రావు | చంద్రశేఖర్ | రాజనర్సింహా |
| సంగారెడ్డి | చింతా ప్రభాకర్ | జగ్గారెడ్డి | పి.రాజు |
| పఠాన్‌చెరు | గూడెంమహిపాల్‌రెడ్డి | నీలం మధు | టి.నరేందర్ గౌడ్ |
| దుబ్బాక | కొత్త ప్రభాకర్‌రెడ్డి | సిహెచ్.శ్రీనివాసరెడ్డి | రఘునందన్‌రావు |
| గజ్వేల్ | కె.చంద్రశేఖరరావు | నర్సారెడ్డి | ఈటెల రాజేందర్ |

### రంగారెడ్డి జిల్లా

| | | | |
|---|---|---|---|
| మేడ్చల్ | చామకూర మల్లారెడ్డి | వజ్రేశ్ యాదవ్ | – |
| మల్కాజ్‌గిరి | మర్రి రాజశేఖరరెడ్డి | మైనంపల్లి హనుమంతరావు | రామచంద్రారావు |
| కుత్బుల్లాపూర్ | కెపి వివేకానందగౌడ్ | హన్మంతరెడ్డి | కోన శ్రీశైలం గౌడ్ |
| కూకట్‌పల్లి | మాధవరం కృష్ణారావు | బండి రమేష్ | ప్రేమ్‌కుమార్ (జెఎస్‌పి) |
| ఉప్పల్ | బండారు లక్ష్మారెడ్డి | పరమేశ్వర్‌రెడ్డి | ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ |
| ఇబ్రహీంపట్నం | మంచిరెడ్డి కిషన్‌రెడ్డి | మల్‌రెడ్డి రంగారెడ్డి | దయానంద గౌడ్ |
| ఎల్బీనగర్ | దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి | మధు యాష్కి | సామా రంగారెడ్డి |
| మహేశ్వరం | పి.సబితా ఇంద్రారెడ్డి | కే.ఎల్.ఆర్ | శ్రీరాములు యాదవ్ |
| రాజేంద్రనగర్ | టి.ప్రకాశ్‌గౌడ్ | కే.నరేందర్ | పి.శ్రీనివాస్‌రెడ్డి |
| శేరిలింగంపల్లి | అరికెపూడి గాంధీ | జగదీశ్వర్ గౌడ్ | రవికుమార్ యాదవ్ |
| చేవెళ్ల(ఎస్సీ) | కాలె యాదయ్య | భీమా భరత్ | కే.ఎస్.రత్నం |
| పరిగి | కొప్పుల మహేశ్వర్‌రెడ్డి | రామ్మోహన్‌రెడ్డి | బి.మారుతీ మోహన్ |
| వికారాబాద్(ఎస్సీ) | డాక్టర్ మెతుకు ఆనంద్ | గడ్డం ప్రసాద్‌కుమార్ | పి.నవీన్‌కుమార్ |
| తాండూర్ | పైలట్ రోహిత్‌రెడ్డి | మోహన్‌రెడ్డి | శంకర్‌గౌడ్ (జెఎస్‌పి) |

### హైదరాబాద్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| ముషీరాబాద్ | ముఠాగోపాల్ | అంజన్‌కుమార్ యాదవ్ | పి.రాజే |
| మలక్‌పేట్ | తీగల అజిత్‌రెడ్డి | ఎస్‌కే అక్బర్ | ఎస్.సురేందర్‌రెడ్డి |
| అంబర్‌పేట | కాలేరు వెంకటేశ్ | రోహన్‌రెడ్డి | కృష్ణయాదవ్ |
| ఖైరతాబాద్ | దానం నాగేందర్ | ఎం.ఎస్.విజయారెడ్డి | సిహెచ్ రామచంద్రారెడ్డి |
| జూబ్లీహిల్స్ | మాగంటి గోపినాథ్ | అజారుద్దీన్ | ఎల్.దీపక్‌రెడ్డి |
| సనత్‌నగర్ | తలసాని శ్రీనివాస్ యాదవ్ | కోట నీలిమ | మర్రి శశిధర్‌రెడ్డి |
| నాంపల్లి | సిహెచ్.ఆనందకుమార్ గౌడ్ | ఫిరోజ్‌ఖాన్ | రాహుల్ చంద్ర |
| కార్వాన్ | ఐందాల క్రిష్టయ్య | ఉస్మాన్ మహ్మద్ | అమర్‌సింగ్ |
| గోషామహల్ | నందకిశోర్ వ్యాస్ | ఎం.సునీతారావు | టి,రాజాసింగ్ |
| చార్మినార్ | ఇబ్రహీంలోడీ | ఉల్లా షరీఫ్ | మేఘారాణి |
| చంద్రాయణగుట్ట | ఎం.సీతారాంరెడ్డి | బోయా నరేష్ | కే.సత్యనారాయణ |
| యాకత్‌పుర | సామ సుందర్‌రెడ్డి | కే.రవిరాజు | వీరేంద్రయాదవ్ |
| బహదూర్‌పుర | అలీ బక్రీ | రాజేష్‌కుమార్ | వై.నరేష్‌కుమార్ |
| సికింద్రాబాద్ | టి.పద్మారావు | సంతోష్‌కుమార్ | ఎం.సారంగపాణి |
| కంటోన్మెంట్(ఎస్సీ) | లాస్య నందిత | డాక్టర్ ఎంఎస్ వెన్నెల | కృష్ణ ప్రసాద్ |

### మహబూబ్‌నగర్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| కొడంగల్ | పట్నం నరేందర్‌రెడ్డి | ఏ.రేవంత్‌రెడ్డి | బి.రమేష్‌కుమార్ |
| నారాయణ్‌పేట్ | ఎస్.రాజేందర్‌రెడ్డి | పిసి రెడ్డి | కే.ఆర్. పాండురెడ్డి |
| మహబూబ్‌నగర్ | వి.శ్రీనివాస్‌గౌడ్ | యెన్నం శ్రీనివాసరెడ్డి | మిథున్‌రెడ్డి |
| జడ్చర్ల | సి.లక్ష్మారెడ్డి | అనిరుద్ రెడ్డి | చిత్తరంజన్‌దాస్ |
| దేవరకద్ర | ఆల్ల వెంకటేశ్వర్‌రెడ్డి | మధుసూదన్‌రెడ్డి | కొండ ప్రశాంత్‌రెడ్డి |
| మక్తల్ | చిట్టెం రామ్మోహన్‌రెడ్డి | వి.శ్రీహరి | జలందర్‌రెడ్డి |
| వనపర్తి | సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి | టి.మేఘారెడ్డి | అశ్వథామారెడ్డి |
| గద్వాల్ | బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి | శాంతా తిరుపతయ్య | బోయ శివ |
| అలంపూర్(ఎస్సీ) | విజయుడు | డాక్టర్ ఎస్.ఎ.సంపత్ | - |
| నాగర్‌కర్నూల్ | మర్రి జనార్దన్‌రెడ్డి | రాజేశ్వర్‌రెడ్డి | లక్ష్మణ్ గౌడ్ (జెఎస్‌పి) |
| అచ్చంపేట(ఎస్సీ) | గువ్వల బాలరాజు | సిహెచ్.వంశీకృష్ణ | సతీష్ మాదిగ |
| కల్వకుర్తి | జి.జైపాల్ యాదవ్ | కే.నారాయణరెడ్డి | ఆచారి |
| షాద్‌నగర్ | అంజయ్య యాదవ్ | శంకరయ్య | అందె బాలయ్య |
| కొల్లాపూర్ | బీరం హర్షవర్ధన్‌రెడ్డి | జూపల్లి కృష్ణారావు | ఎ.సుధాకర్‌రావు |

### నల్లగొండ జిల్లా

| | | | |
|---|---|---|---|
| దేవరకొండ(ఎస్టీ) | రమావత్ రవీంద్రకుమార్ | బాలూనాయక్ | లాలూ నాయక్ |
| నాగార్జునసాగర్ | నోముల భగత్ | కె.జయవీర్ | నివేదిత రెడ్డి |
| మిర్యాలగూడ | నల్లమోతు భాస్కర్‌రావు | బుట్టా లక్ష్మారెడ్డి | ఎస్.శ్రీనివాస్ |
| హుజూర్‌నగర్ | శానంపూడి సైదిరెడ్డి | ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి | శ్రీలతా రెడ్డి |
| కోదాడ | బొల్లం మల్లయ్య యాదవ్ | శ్రీమతి పద్మావతి రెడ్డి | సతీష్‌రెడ్డి (జెఎస్‌పి) |
| సూర్యాపేట | జి.జగదీశ్‌రెడ్డి | రాంరెడ్డి దామోదర్‌రెడ్డి | ఎస్.వెంకటేశ్వరరావు |
| నల్లగొండ | కంచర్ల భూపాల్‌రెడ్డి | కోమటిరెడ్డి వెంకటరెడ్డి | ఎం శ్రీనివాస్ గౌడ్ |
| మునుగోడు | కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి | కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి | సిహెచ్.కృష్ణారెడ్డి |
| భువనగిరి | పైలా శేఖర్‌రెడ్డి | అనిల్‌కుమార్‌రెడ్డి | గూడూరు నారాయణరెడ్డి |
| నకిరేకల్(ఎస్సీ) | చిరుమర్తి లింగయ్య | వేముల వీరేశం | ఎన్ మొగలయ్య |
| తుంగతుర్తి(ఎస్సీ) | గాదరి కిషోర్ కుమార్ | ఎం.షమీల్ | కడియం రామచంద్రయ్య |
| ఆలేరు | గొంగిడి సునీత | ఐలయ్య | పి.శ్రీనివాస్ |

### వరంగల్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| జనగాం | పల్లా రాజేశ్వరరెడ్డి | కే.ప్రతాప్‌కుమార్ | ఎ.దష్మత్‌రెడ్డి |
| స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ) | కడియం శ్రీహరి | శ్రీమతి ఇందిర | డా.విజయరామారావు |
| పాలకుర్తి | ఎర్రబెల్లి దయాకర్‌రావు | యశ్వసినీ | ఎల్.మోహన్‌రెడ్డి |
| డోర్నకల్ | రెడ్యానాయక్ | రామచంద్రుడు నాయక్ | భుక్య సంగీత |
| మహబూబాబాద్(ఎస్టీ) | బానోత్ శంకర్‌నాయక్ | మురళీనాయక్ | హుస్సేన్ నాయక్ |
| నర్సంపేట | పెద్ది సుదర్శన్‌రెడడ్డి | దొంతు మహేందర్‌రెడ్డి | పుల్లారావు ప్రతాప్ |
| పరకాల | చల్లా ధర్మారెడ్డి | ప్రకాశ్‌రెడ్డి | కాళీ ప్రసాదరావు |
| వరంగల్ పశ్చిమ | దాస్యం వినయ్ భాస్కర్ | ఎన్.రాజేందర్‌రెడ్డి | రావు పద్మ |
| వరంగల్ ఈస్ట్ | ఎన్.నరేందర్ | కొండాసురేఖ | ఇ.ప్రదీప్‌రావు |
| వర్దన్నపేట(ఎస్సీ) | ఆరూరి రమేశ్ | కే.ఆర్.నాగరాజు | కే.శ్రీధర్ |
| భూపాల్‌పల్లి | గండ్ర వెంకటరమణారెడ్డి | సత్యనారాయణరావు | కీర్తి రెడ్డి |
| ములుగు(ఎస్టీ) | బడే నాగజ్యోతి | సీతక్క | ప్రహ్లాద్ నాయక్ |

### ఖమ్మం జిల్లా

| | | | |
|---|---|---|---|
| పినపాక(ఎస్టీ) | రేగా కాంతారావు | వెంకటేశ్వర్లు | పి.బాలరాజు |
| ఇల్లందు(ఎస్టీ) | బానోతు హరిప్రియ నాయక్ | కనకయ్య | రవీంద్రనాయక్ |
| ఖమ్మం | పువ్వాడ అజయ్‌కుమార్ | తుమ్మలనాగేశ్వరావు | ఎం.రామకృష్ణ (జెఎస్‌పి) |
| పాలేరు | కందాల ఉపేందర్‌రెడ్డి | పొంగులేటి శ్రీనివాసరెడ్డి | నున్న రవికుమార్ |
| మధిర(ఎస్సీ) | లింగాల కమల్‌రాజు | భట్టి విక్రమార్క | |
| వైరా(ఎస్టీ) | బానోత్ మదన్‌లాల్ | రమేష్ మాలోతు | సంపత్‌నాయక్ (జెఎస్‌పి) |
| సత్తుపల్లి(ఎస్సీ) | సండ్ర వెంకట వీరయ్య | ఎం.రాగమయి | రామలింగేశ్వరరావు |
| కొత్తగూడెం | వనమా వెంకటేశ్వరరావు | కూనంనేని(సిపిఐ) | ఎ.సురేందర్‌రావు (జెఎస్‌పి) |
| అశ్వారావుపేట(ఎస్టీ) | మెచ్చా నాగేశ్వరరావు | ఆదినారాయణ | ఎం.ఉమాదేవి |
| భద్రాచలం(ఎస్టీ) | డాక్టర్ తెల్లాం వెంకట్రావు | వీరయ్య | కే.ధర్మారావు. |

# హామీలు గుప్పిస్తున్న అభ్యర్థులు

(న్యూస్‌నెట్‌వర్క్ / ప్రభాతవార్త)

నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో అభ్యర్థులు పూర్తి స్థాయి ప్రచారాలను ప్రారంభించారు. ఉదయం ఆరు గంటల నుంచే ప్రచారం కార్యక్రమాలకు సిద్ధపడుతున్నారు. పది గంటలు దాటితే ఓటర్లు ఇంటి నుంచి వివిధ పనులపై వెళ్లిపోతారు కాబట్టి పదిలోపు ఒక విడత పర్యటనుకు ప్రాధాన్యత ఇస్తున్నారు, అనంతరం సాయంత్రం మరో విడత ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సమయంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీలు గుప్పిస్తున్నారు. రోడ్లు వేస్తామని, డ్రయినేజీలు కడతామని చెబుతున్నారు. వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామన్న చిన్న చిన్న హామీలతో పాటు నీటి పారుదల ప్రాజెక్టులు, కళాశాలలు, హైస్కూళ్లు వంటివి ఏర్పాటుచేయడానికి కృషి చేస్తామని చెబుతున్నారు. నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అభ్యర్థి ఏకంగా బాండ్ కాగితాల మీద సంతకాలు చేసి ఇచ్చారు. నల్గొండ




జిల్లాలో ఒక అభ్యర్థి తాను ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాల్లోగా అమలుచేయకపోతే రాజకీయాలకు స్వస్తి పలుకుతానని శపథం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఒక అభ్యర్థి తన స్వంత డబ్బులతో రోడ్లు వేయిస్తానని, దీనికి ప్రభుత్వ నిధులపై ఆధారపడనని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో భారీ పరిశ్రమ ఏర్పాటుచేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. మరో అభ్యర్థి ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు. ప్రజలను కలిసే సమయంలో తోచిన హామీ ఇచ్చి చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఇవి ఎంతవరకు పోలింగ్‌పై ప్రభావం చూపుతాయో వేచి చూడాల్సి ఉంది.

# తెలంగాణ ఎన్నికలపై కర్ణాటక ప్రభావం

(న్యూస్‌నెట్‌వర్క్ / ప్రభాతవార్త)

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై కర్ణాటక రాష్ట్ర పరిస్థితులు ప్రభావం అధికంగా చూపుతోంది. కర్ణాటక రాష్ట్ర ఎన్నికలు జరిగినప్పటి నుంచి తెలంగాణ రాజకీయాలలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. అదే ప్రభావం ఎన్నికల ప్రచారంలో కూడా కొనసాగడం ఈసారి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. కర్నాటక ఎన్నికల ముందు వరకు బిఆర్‌ఎస్‌తో పోటీ బిజేపీయే అన్నట్లుగా ప్రచారం సాగింది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఒక్కసారిగా తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకుంది. బిజెపి కొంత వెనుకబడిపోయింది. బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు కూడా బిజెపి వెనుకబాటుకు కొంత కారణమైంది. క్రమంగా రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల మధ్య పోటీ పెరగడం ప్రారంభించింది. కర్నాటకకు చెందిన ప్రముఖులు కొందరు తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కర్ణాటక రాజకీయ వ్యూహకర్తగా, కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్‌గా పేరుపొందిన డికె శివకుమార్ తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించడం ప్రారంభించారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలస వచ్చే నేతలు, కాంగ్రెస్ పార్టీలో సమస్యలను ఎదుర్కొంటున్నవారు బెంగుళూరుకు వెళ్లి శివకుమార్‌తో సంప్రదించడం ప్రారంభించారు. అంతేకాకుండా డికె సైతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఇక అక్కడి పథకాలకు సంబంధించి కూడా




తెలంగాణలో చర్చ జరిగింది. ఆ రాష్ట్రంలో కరెంట్ సరఫరా అధ్వాన్నంగా మారిందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సరైన ఫలితాలను ఇవ్వకపోగా మహిళలకు అసౌకర్యంగా మారిందని కొందరు నేతలు ఇక్కడకు వచ్చి ప్రచారం చేశారు,. ఇక బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు అక్కడి పథకాలను ప్రస్తావించడం ప్రారంభించారు. కాంగ్రెస్‌ను నమ్ముకుని ఓట్లు వేస్తే కర్నాటక ఓటర్ల మాదిరి మోసపోతారని బిఆర్‌ఎస్ పార్టీ నేతలు తమ ప్రసంగాల్లో పేర్కొంటున్నారు. ఇక కర్నాటక రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని తెలంగాణ రైతులకు చెప్పి మోసపోవద్దని చెప్పాల్సిన అవసరం ఉందని ఇక్కడకు వచ్చారు. హైదరాబాద్‌లో భారీ ఎత్తున సభ నిర్వహించి తమ బాధలు తోటి రైతులకు వివరిస్తామని ఎన్నికల అధికారులకు వినతి పత్రం కూడా ఇచ్చారు. అయితే ఇంకా ఎన్నికల కమిషన్ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు, ఇక కర్నాటకకు చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో పర్యటించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరుతున్నారు, సాధారణంగా తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో కాకుండా ఈసారి కర్ణాటకతో ఇక్కడి పరిస్థితులను పోల్చుకోవడం అధికంగా మారింది. అయితే పోలింగ్ సమయం వరకు కర్నాటక రాజకీయాల ప్రభావం ఇక్కడ ఉంటుందా లేదా అన్నది వేచి చూడాలి.

# కొత్తగూడెంలో పంచముఖి పోటీ

కొత్తగూడెం - ప్రభాతవార్త

రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన టాపిక్ ఏదైనా ఉందా అంటే కొత్తగూడెం నియోజకవర్గం గురించే అని చెప్పక తప్పదు. ఎందుకంటే కొత్తగూడెం రాజకీయాలు అంతా తారుమారులానే ఉంటాయి... ఎందుకంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లో ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వు కావడం, మిగిలిన ఒకే ఒక్క నియోజకవర్గం కొత్తగూడెం జనరల్ స్థానం కావడంతో నాయకుల చూపంతా కొత్తగూడెం పైనే పడుతుంది. అందులో భాగంగానే ఇప్పుడు కొత్తగూడెంలో చతుర్ముఖ పోటీ నెలకొంది. గతంలో త్రిముఖ పోటీ ఉండనుందని అనుకున్న వారికి ఇప్పుడు తాజాగా ఐదుగురు నాయకులు గట్టిపోటీగా నిలవనున్నట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సీపీఐ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి జలగం వెంకటరావు, బీజేపీ పార్టీ మద్దతుతో జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్, బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్‌లు బరిలో నిలిచి గట్టిపోటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. తమదైన తీరులో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గడప గడపకు తిరుగుతూ తమ పార్టీలు ప్రకటించిన మ్యానిపెస్టోలను పంచుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. గతంలో పనిచేసిన నాయకులు చేసిన తప్పిదాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను ఎత్తిచూపుతు తమకు ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ కదిలారు..

ఎమ్మెల్యేగా ఉన్న వనమా వెంకటేశ్వరరావు బీఆర్‌ఎస్ పార్టీ బీ ఫాంపై ప్రస్తుతం జరిగే సాధారణ ఎన్నికల్లో అభ్యర్తిగా బరిలో నిల్చున్నారు. వార్డు సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వెంకటేశ్వరరావు 16 సంవత్సరాలు పాల్వంచ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తర్వాత భారత జాతీయ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం శాసనసభ నియోజకవర్గం నుంచి 1989 1999, 2004లలో ఎమ్మెల్యేగా గెలిపారు. 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్యాబినేట్‌లో మంత్రిగా బాధ్యతగా నిర్వహించారు. . 2014లో కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మం జిల్లాకు డీసీసీ అధ్యక్షుడిగా.



## నువ్వా నేనా అంటున్న వనమా..జలగం.. కూనంనేనీలు

2019లో కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి జలగం వెంకటరావుపై 4,120 ఓట్ల మెజార్టీతో నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వనమా వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.

జలగం వెంకటరావు 2004లో భారత జాతీయ కాంగ్రెస్ తరపున సత్తుపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున కొత్తగూడెం ఎమ్మెల్యేగా నియోజకవర్గం నుంచి పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుంచి గెలుపొందిన ఒకేఒక్క ఎమ్మెల్యేగా ఆయన ప్రత్యేకతను సంపాదించుకున్నారు.

కూనంనేని సాంబశివరావు 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కూనంనేని విశాలాంధ్ర దినపత్రికలో డెస్క్ జర్నలిస్టుగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత కొత్తగూడెంలో విశాలాంధ్ర విలేఖరిగా



పనిచేశాడు. సాంబశివరావు 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ పడి ఓటమిపాలయ్యాడు.

### తమదైన స్టైల్‌లో ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు

ఈసారి జరిగే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో నాయకులంతా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ప్రజల్లోకి వెళ్తూ. ప్రజలను ఓట్లు అడిగే అర్హత తమకు మాత్రమే ఉందని, తమ పార్టీ పదేళ్ల కాలంలో ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమను గెలిపిస్తాయని, తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింది. ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయి. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, పోడు భూములకు పట్టాలు, దళిత బందు, బీసీ బందు, 24 గంటల విద్యుత్ సరఫరా ఇలా అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా వృద్ధాప్యంలో బిడ్డల ఆదరణ కరువైన వృద్దులకు, ఎలాంటి ఆసరా లేని వారికి ఆసరా పింఛన్లు అందిస్తూ ఆదుకుంటున్నామన్నారు. ఇలా అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మాకు మాత్రమే ఓట్లు అడిగే అర్హత ఉందంటూ ప్రచారం చేస్తున్నారు.కూనంనేని సాంబశివరావు తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ ఎండగడుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే, దివంగత మాజీ ముఖ్యమంత్రి తనయుడు, ప్రస్తుతం బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి జలగం వెంకటరావు నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ప్రజల్లోకి విస్తృతంగా దూసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. తొలిసారిగా పార్టీ గుర్తులతో బరిలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థి యెర్రాకామేష్, బీజేపీ బలపరుస్తున్న జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్‌లు ప్రజలను తమదైన స్టైల్‌లో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సారి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని, గత పాలకుల హయాంలో ప్రజలు ఒరిగిందేమీ లేదని, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కొత్తవారిని ఈసారి అవకాశంఇస్తే మరింత మార్పు ఉంటుందని చెప్తున్నారు.

# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

## న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో భారత్ భారీ విజయం

### సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు

### విరాట్ కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు

### వాంఖడేలో భారత్ పరుగుల వరద



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌పై భారత్ భారీ విజయాన్ని సాధించింది. భారత్ 70 పరుగుల తేడాతో కివీస్‌ను మట్టికరిపించింది. ఆకాశమే హద్దుగా రోహిత్ సేన చెలరేగి 397 పరుగుల భారీ లక్ష్యసాధన ముందు ఉంచడంతో కివీస్ జట్టుకు ఒక్కసారిగా దిమ్మతిరిగినట్లయింది. న్యూజిలాండ్ 10 వికెట్లతో 328 పరుగులు చేసి సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తు చిత్తు అయింది. కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ 134 పరుగులు చేసి స్కోరును ముందుకు తీసుకెళుతున్న తరుణంలో షమీ బౌలింగ్‌తో దానికి అడ్డుకట్ట వేశాడు. అలాగే కేన్ విలియమ్‌సన్ 73 బంతుల్లో 69 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిఫ్స్ 33 బంతుల్లో 41 పరుగులు చేసి న్యూజిలాండ్ స్కోరును పెంచే దిశగా ప్రయత్నించినా పరాజయం తప్పలేదు. ముంబైలోని వాంఖడే వేదికగా బుధవారం భారత్, న్యూజిలాండ్ మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ న్యూజిలాండ్ ఎదుట కొండంత స్కోరును నిలిపింది. ఇన్నింగ్స్ ఆరంభం నుండే భారత్ దూకుడు మంత్రాన్ని జపించింది. విరాట్ కోహ్లీ 113 బంతుల్లో 117 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లతో రికార్డు సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ 70 బంతుల్లో 105 పరుగులు, 4 ఫోర్లు, 8 సిక్సర్లతో వీర విహారం చేశారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 397 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ ఇద్దరితో పాటు, ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ 29 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లుతో ధాటిగా ఆడగా, శుభ్‌మన్ గిల్ 66 బంతుల్లో 79 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి నాటౌట్‌గా నిలవడం, కెఎల్ రాహుల్ 39 బంతుల్లో 20 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టడంతో న్యూజిలాండ్ ఎదుట భారత్ భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఇక సూర్యకుమార్ యాదవ్ ఒక బంతితో 2 పరుగులు చేశాడు. కాగా ఇన్నింగ్స్ మొదటి నుండి భారత్ జట్టు పరుగుల జోరు పెంచింది. ట్రెంట్ బౌల్ట్, సౌథీలతో పాటు, కివీస్ బౌలర్లలయను దెబ్బతీయడానికి రోహిత్ ఆది నుండి హిట్టింగ్‌కు దిగాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లోనే రెండు ఫోరుల బాదిన హిట్‌మ్యాన్ తదుపరి సౌథీ వేసిన నాలుగో ఓవర్లో కూడా 4, 6 కొట్టాడు. కెప్టెన్ దూకుడును చూసి గిల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఈ ఇద్దరి దూకుడుతో 5.2 ఓవర్లలోనే భారత్ స్కోరు 50 పరుగులు దాటింది. అయితే ధాటిగా ఆడుతున్న రోహిత్‌ను సౌథీ పెవిలియన్ చేర్చాడు. రోమిత్, గిల్‌లు తొలి వికెట్‌కు 8.2 ఓవర్లలోనే 71 పరుగులు జోడించారు. రోహిత్ ఔటయ్యాక బాదుడు బాధ్యతలను గిల్ తీసుకున్నాడు. 41 బంతుల్లో అర్ధ సెంచరీ చేసుకున్నాక బ్యాట్ ఝుళిపించిన గిల్ కండరాలు పట్టేయడంతో 22వ ఓవర్లో గ్రౌండ్ వీడాడు. కోహ్లీతో కలిసి గిల్ రెండో వికెట్‌కు 86 బంతుల్లో 93 పరుగులు జోడించాడు. గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడతో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ కూడా బాదుడు మంత్రాన్ని జపించాడు. కోహ్లీ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌ను నిర్మస్తుంటే అయ్యర్ మాత్రం కివీస్ స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. ఇదే క్రమంలో కోహ్ 59 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకుని గేర్ మార్చాడు. ఓవర్‌కు ఫక్షర్ తగ్గకుండా ధాటిగా ఆడాడు. మరోవైపు శాంట్నర్ వేసిన 37వ ఓవర్లో రెండో బంతికి సింగిల్ తీసిన శ్రేయస్ అర్ధ సెంచరీ చేశాడు. ఈ ఇద్దరి దూకుడుతో భారత్ స్కోరు 40 ఓవర్లకే 287 పరుగులకు చేరింది. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో నాలుగో బంతికి రెండు పరుగులు తీయడంతో కోహ్లీ సెంచరీ పూర్తయింది. వన్డేలలో కోహ్లీకి ఇది 50వ సెంచరీ. తద్వారా సచిన్ వన్డేలలో సాధించిన 49 సెంచరీల రికార్డును బ్రేక్ చేశాడు. సెంచరీ ముగిసిన వెంటనే సౌథీ వేసిన 44వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కాన్వేకు క్యాచ్ ఇచ్చాడు. ఇక అర్ధ సెంచరీ తర్వాత అయ్యర్ దూకుడు పెంచాడు. రచిన్ రవీంద్ర వేసిన 45వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అయ్యర్ సౌథ వేసిన 48వ ఓవర్లో తొలి బంతికి భారీ సిక్సర్ బాది 99 పరుగుల్లోకి వచ్చాడు. తర్వాత బంతికే సింగిల్ తీసి సెంచరీ పూర్తి చేశాడు. అయ్యర్‌కు ఇది బ్యాక్ టు బ్యాక్ సెంచరీ. ఈ మెగా టోర్నీలో రెండోది 67 బంతుల్లోనే అయ్యర్ సెంచరీ పూర్తయింది. బౌల్ట్ వేసిన 49 ఓవర్లో నాలుగో బంతికి బౌండరీ బాదిన అయ్యర్ మరుసటి బంతికే మిచెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖరోలన కెఎల్ రాహుల్ 20 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లుతో ధాటిగా ఆడటంతో భార్ స్కోరు 390 మార్క్ దాటింది.

## వన్డేలో అత్యధిక సిక్సర్లతో

# రోహిత్‌శర్మ రికార్డు

### ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అరుదైన ఘన సాధించాడు. వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. వాఖండే వేదికగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన తరువాత రోహిత్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ రికార్డుకు బ్రేకులు వేశాడు. వన్డే ప్రపంచ కప్‌లలో 34 ఇన్నింగ్స్‌ల్లో గేల్ 49 సిక్సులు కొట్టగా రోహిత్ శర్మ కేవలం 27 ఇన్నింగ్స్‌ల్లోనే 50 సిక్సర్లు కొట్టడం విశేషం. కాగా నడ్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్లుగా భారత్ జట్టుకు చెందిన రోహిత్ శర్మ 51 సిక్సర్లు, క్రిస్ గేల్ (వెస్టండీస్) 40 సిక్సర్లు, గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా) 43 సిక్సర్లు, ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా) 37 సిక్సర్లు, డేవిడ్ వర్నర్ (ఆస్ట్రేలియా) 37 సిక్సర్లు కొట్టి రికార్డులకు ఎక్కారు.

## వరల్డ్ కప్ కోసం ఎదురు చూపులు

### దేశ వ్యాప్తంగా పూజలు, హోమాలు, యాగాలు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్ ఎంతో రసవత్తరంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు జరగ్గా ఇక నుండి అసలు పోరు మొదలైంది. ఇందులో భాగంగా ఎంపికైన నాలుగు మూడు జట్లు సెమీస్‌లో తలపడనున్నాయి. ఈ క్రమంలో ముంబాయి వాంఖడే స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య బుధవారం తొలి సెమీస్ జరిగింది. ఇందులో భారీ విజయం సాధించిన భారత్ జట్టు ఇక ఫైనల్‌కు వెళ్లనుంది. దీంతో దేశ మంతటా ఉన్న క్రికెట్ అభిమానులు వివిధ రకాలుగా తమ అభిమానాన్ని తెలుపుతున్నారు. ఇప్పటికే ముంబాయి వాంఖడే వేదికకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్లకార్డులు, వరల్డ్ కప్ నమూనా, పోస్టర్లను చేత పట్టుకుని భారత్ జయహో అంటూ నినాదాలు చేశారు. ఇక రోహిత్ సేన గెలుపొంది వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవాలని కోరుతూ దేశ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు గుళ్లు, మసీదులు, చర్చిలతో పాటు, ఇతర మతాలకు చెందిన వారు తమ తమ దేవుళ్లను ప్రార్ధనలు చేన్నారు. వివిధ ప్రాంతాల్లో హోమాలు, గంగా హారతులు, యాగాలు, క్రతువులు, పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మధురైలోని జల్లికట్టు రోటరీ క్లబ్‌కు చెందిన క్రికెట్ లవర్స్ ఆ క్లబ్ వేదికగా ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. దేవుడి ముందు వరల్డ్ కప్ జట్టులో ఉన్న ప్లేయర్ల ఫొటోలు ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలోని కొందరు అభిమానులు ఘాట్స్ వద్దకు వచ్చి గంగా దేవికి హారతులు ఇస్తున్నారు. క్రికెట్ బ్యాట్‌లతో పాటు, జాతీయ జెండాలు పట్టుకుని భారత్ టీమ్ గెలవాలంటూ ర్యాలీలు, ఊరేగింపులు జరుపుతున్నారు. అలాగే ఒడిశాలోని సైకత శిలిపన సుదర్శన్ కూడా తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నారు. పూరీ బీచ్ ఒడ్డున ఓ భారీ బ్యాట్ రూపంలో ఉన్న సైకత శిల్పాన్ని రూపొందించారు. దాని కింద భారత్ జటుకు ఆల్ ద బెస్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

## వరల్డ్ కప్‌లో రెండు సార్లు విశ్వ విజేత

### ఎనిమిది సార్లు సెమీస్ ఆడిన భారత్

### నాలుగు సార్లు గెలుపు, నాలుగు సార్లు ఓటమి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్‌లో భారత్ సెమీఫైనల్స్‌లో విజయం సాధించింది. ముంబైలోని వాఖం డే స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 70 పరు గుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 8 వన్డేవరల్డ్ కప్‌మ్యాచ్‌లకు సంబంధించి సెమీస్ లో భారత్ పాల్గొన్నట్లయింది. వీటిల్లో నాలుగు సార్లు గెలుపు సాధించగా, మరో నాలుగు సార్లు భారత్ జట్టు ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో గత ఏడు సార్లు సెమీస్ ఎలా సాగిందో తెరచి చూస్తే వన్డే ప్రపంచ కప్‌లో జరిగిన టోర్నీల్లో భారత్ ఇప్పటి వర కూ మూడు సార్లు సెమీస్ గండం నుండి బయటపడి రెండు సారులన విశ్వ విజేతగా నిలిచింది. 1983 ప్రపంచ కప్ సెమీస్‌లో బలమైన ఇంగ్లాండ్ జట్టుపై 6 వికెట్ల తేడాతో కపిల్ డెవిల్స్ సంచ లన విజయం సాధించింది. ఆ తర్వాత ఫైనల్స్‌లో అరివీర భయం కరమైన వెస్టిండీస్ జట్టును చిత్తు చేసి తొలిసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది. 2003 సంవత్సరంలో జరిగిన వన్డే వరల్డ్ కప్ పోటీ ల్లో సౌరబ్ గంగూలీ సారథ్యంలో భారత్ జట్టు సెమీస్‌లో అడుగు పెట్టగా, ఆ మ్యాచ్‌లో కెన్యాను 91 పరుగుల తేడాతో ఓడించింది. కానీ తుది పోరులో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని చవి చూసింది. ఇక 2011 వరల్డ్ కప్‌లో ధోనీ సేన సెమీస్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 29 పరుగుల తేడాతో గెలుపొంది, అదే ఊపు లో ఫైనల్లో శ్రీలంక జట్టును ఓటమిపాల్చేసి కప్పు కైవసం చేసు కుంది. అయితే 1987, 1996, 2015, 2019 సంవత్సరాల్లో జరిగిన వన్డ్ వరల్డ్ కప్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. 1983లో తొలిసారిగా వరల్డ్ కప్‌ను అందుకుని జోరు మీదున్న కపిల్‌సేన తదుపరి 1987 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ సెమీస్‌లో ఇంగ్లాండ్ చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక 1996 సంవత్సరంలో జరిగిన సెమీస్‌లో శ్రీలంక చేతిలో భారత్ పరాభవాన్ని ఎదుర్కొంది. 252 పరుగుల ఛేదనలో 34.1 ఓవర్లలో 120/8ను స్కోర్ చేసి భారత్ ఓటమి ఖాయమైన సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లోని స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు సీట్లకు నిప్పు పెట్టారు. అంతే కాకుండా మైదానంలో నీళ్ల సీసాలు, ఇతర వస్తువులను విసిరారు. దీంతో ఆ మ్యాచ్‌ను నిలిపివేసిన రిఫరీ శ్రీలంక జట్టును విజేతగా ప్రకటించాడు. కాగా గత రెండు ప్రపంచ కప్‌ల్లోనూ సెమీస్‌లోనే భారత్ ఓటమితో నిష్క్రమించాల్సి వచ్చింది. 2015 సంవత్సరంలో ధోనీ కెప్టెన్సీలో సెమీస్‌లో 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడమిపాలైంది. 329 పరుగుల ఛేదనలో 233 పరుగులకే భారత్ జట్టు కుప్పకూలింది. 2019 సంవత్సరం వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ జట్టు న్యూజిలాండ్‌పై 240 పరుగుల ఛేదనలో విజయానికి చేరువై ఆగిపోయింది. 18 పరుగుల తేడాతో కోహ్లీ సేన ఓటమి పాలైంది. 2015, 2019లోనూ ఛేదనలో అర్ధ సెంచరీలతో పోరాడిన ధోనీ రెండు సార్లు రనౌట్‌గా వెనుదిరిగాడు.

## బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి చుక్కెదురు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. భారత్ జోడీలోని సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు టాప్ సీడ్‌గా బరిలోకి దిగినా ఫలితం దక్క లేదు. ఈ బ్యాడ్మింటన్ టోర్నీకి జరిగిన మ్యాచ్‌లో 21-16, 18-21, 16-21 స్కోర్‌తో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 21వ ర్యాంక్ జోడీలు చింగ్ యావో, యాంగ్ పొ హాన్ చేతిలో సాత్విక్, చిరాగ్‌లు ఓటమిని చవిచూశారు. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో చైనీస్ తైపీ దోజీని ఓడించిన భారత్ జోడి అదే జోరును ఈ సారి కనపరచలేకపోయారు. పలుమార్లు ఆధిక్యం చేతులు మారిన నేపథ్యంలో ఎట్టకేలకు తైపీ జోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో గేమ్‌ను గెలుచుకుని సమ ఉజ్జీగా నిలిచింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 6 పాయింట్ల వరకూ నువ్వా నేనా అన్నట్లు సాగినా ఆపై తైపీ జోడీకి ఎదురు లేక పోయింది. సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాంశు రజవత్, పివి సింధు బరిలోకి దిగారు.

# వాణిజ్యం

## ఎంఎస్‌సిఐలోకి టాటా మోటార్స్, పేటిఎం!

**ముంబై, నవంబరు 15:** మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్, ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లను రీజిగ్ చేసింది. భారతదేశం నుంచి తొమ్మిది స్టాక్‌లను దాని ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు జోడించింది. నవంబరు రెజిగ్‌లో ఎటువంటి స్టాక్‌లు తొలగించబడని మార్కెట్లలో హాంకాంగ్‌తో పాటు భారతదేశం మాత్రమే ఉన్నాయి. భారతదేశానికి చెందిన టాటా మోటార్స్ ఇండెక్స్‌లో చోటు కల్పించనున్నారు. కొత్త మార్పులు నవంబరు 30, 2023 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంఎస్‌సిఐ తన ప్రకటనలో పూర్తి కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ ద్వారా ఎంఎస్‌సిఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు మూడు అతిపెద్ద స్టాక్‌లను జోడించారు. టాటా మోటార్స్ ఇండియా, అమ్మన్ మినరల్ ఇంటర్నేషనల్ టిబికె పిటి సిజిఎన్ పవర్ కోఏ (చైనా) జోడించారు. టాటా మోటార్స్ టాటా గ్రూప్ ఆటోమొబైల్ కంపెనీ. ఆటో దిగ్గజం బుధవారం నాటు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.661.45కు చేరింది. బిఎస్ఇలో యేడాది గరిష్ట స్థాయి రూ.677.90 కి చేరుకుంది. స్టాక్ గ్రీన్‌లో



ట్రేడవుతోంది. దీని మార్కెట్ విలువ రూ.2.19 లక్షల కోట్లకు పైగా ఉంది. ఇంకా ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్స్ అకా పేటిఎం కూడా జాబితాలో ఉంది. ఇండస్‌ఇండ్ బ్యాంకు కేవలం ప్రైవేట్ బ్యాంకు మాత్రమే కాదు, జాబితాలో చేసిన ఏకైక భారతీయ బ్యాంక్‌గా ఉంది. ఇతర స్టాక్‌ల విషయానికి వస్తే ఎపిఎల్ అపోలో ట్యూబ్స్, మాక్రోటెక్ డెవలపర్లు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, పాలిక్యాబ్ ఇండియా, సుజ్లాన్ ఎనర్జీ ఉన్నాయి. ఇప్పటి వరకు 2023లో మల్టీ బ్యాగర్‌గా ఉద్భవించిన సుజ్లాన్ ఎనర్జీ మార్కెట్ విలువ యేడాది గరిష్ట స్థాయి రూ.40.50కి చేరుకుంది. ప్రపంచ పెట్టుబడి సంఘం కోసం సాధనాలు, సేవలు ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్టాండర్డ్, ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్మాల్ క్యాప్, ఎంఎస్‌సిఐ మైక్రో క్యాప్ ఇండెక్స్‌లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్స్ స్మాల్ క్యాప్‌లతో సహా ఎంఎస్‌సిఐ ఈక్విటీ ఇండెక్స్‌ల కోసం నవంబర్ 2023 ఇండెక్స్ రివ్యూ ఫలితాలను ప్రకటించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబర్ 15:** సెన్సెక్స్ 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93వద్ద స్థిరపడింది. నిఫ్టీ 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో అక్టోబర్ నెల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం సూచీల్లో సెంటిమెంట్‌ను పెంచింది. మరోవైపు యూకేలోనూ



గత నెల ద్రవ్యోల్బణం రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. వీటితోపాటు రిలయన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటన్ వంటి దిగ్గజ షేర్లు రాణించడమూ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 65,461.54 దగ్గర భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,747.65 దగ్గర గరిష్ఠాన్ని 65,373,50 వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,651.40 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,693.20-19,579.65 మధ్య కదలాడింది. చివరకు 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 దగ్గర ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.13 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, టాటా స్టీల్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్ డబ్ల్యూస్టీల్, భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిసాయి.

## టీచర్ శిక్షణకు యేటా బిలియన్ డాలర్లు వెచ్చించాలి

**బెంగళూరు, నవంబర్ 15:** నూతన విద్యా విధానం వేగంగా ఫలితాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి సూచించారు. అందుకోసం ఉపాధ్యాయుల శిక్షణ చాలా కీలకమని వివరించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఏటా1బిలియన్ డాలర్లు వెచ్చించాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి సూచించారు. 20ఏళ్లపాటు ఇది కొనసాగితే.. అద్భుతమైన ఫలితాలు సాధించొచ్చని అభిప్రాయపడ్డారు. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' బుధవారం నిర్వహించిన 'ఇన్ఫోసిస్ ప్రైజ్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి సంవత్సరం ఈ ఫౌండేషన్ ఆరు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వేగవంతమైన ఫలితాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నారాయణమూర్తి సూచించారు. అందుకోసం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సైన్స్, సాంకేతిక, గణితం, ఇంజినీరింగ్ రంగాల్లో విజయవంతమైన 10వేల మంది పదవీ విరమణ పొందిన



అధ్యాపకులను తీసుకురావాలని ఆయన తెలిపారు. వారితో దేశవ్యాప్తంగా 2,500 'ట్రైన్ ది టీచర్' కళాశాలలను నెలకొల్పాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగాలని సూచించారు. ప్రతి నలుగురు శిక్షకులు ఏటా 100 మంది ప్రాథమిక, 100 మంది మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వొచ్చని తెలిపారు. దీనికోసం ఏడాదికి 1బిలియన్ డాలర్ల చొప్పున 20 ఏళ్లకు 20 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు. స్వయంగా ఒక ఉపాధ్యాయుడి కొడుకైన నారాయణ మూర్తి అధ్యాప కులు, పరిశోధకులకు మెరుగైన వేతనాలివ్వాలని సూచించారు. జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఐరాపా సమాఖ్య దేశాల తరహాలో నూతన ఉత్పత్తులు, సేవలు, ప్రక్రియలను అభివృద్ధి చేసే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. కష్టపడేత్వం, ప్రామాణిక ఉత్పాదకత, క్రమశిక్షణ, ఆతృతతో కూడిన ఆలోచనా విధానం నుంచే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, వాటిని అలవర్చుకునే ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. మరోవైపు భారత్ వేగంగా అభివృద్ధి చెందాలంటే యువత వారానికి కనీసం 70గంటలు పని చేయాలని నారాయణ మూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు తెరతీసిన విషయం తెలిసిందే. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' ఏటా ఆరురంగాల్లో అవార్డులు ఇస్తోంది. విజేతలకు లక్ష డాలర్ల నగదుతో పాటు బంగారు పతకాన్ని బహుకరిస్తారు. ఈ సారి వివిధ విభాగాల్లో అవార్డులు పొందినవారి వివరాలివే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, సచ్చిదానంద త్రిపాఠి, ఐఐటీ కాన్పూర్‌లో సస్టెయినబుల్ ఎనర్జీ ఇంజినీరింగ్ ఆచార్యులు, హ్యూమానిటీస్, జాహ్నవి, బెంగళూరు సైన్స్ గ్యాలరీ వ్యవస్థాపక డైరెక్టర్. లైఫ్ సైన్సెస్ అరుణ్ కుమార్ శుక్లా, ఐఐటీ కాన్పూర్‌లో బయోలాజికల్ సైన్సెస్, బయో సైన్సెస్ ఆచార్యులు, ఫిజికల్ సైన్సెస్ ముకుంద్ థట్టై, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్స్‌లో బయోకెమిస్ట్రీ.

## కృత్రిమ మేధలోకి శాంసంగ్ 'గాస్'

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తున్న సమయంలో దాదాపు అన్ని సంస్థలు సొంతంగా 'ఏఐ' డివైజ్‌లను తయారు చేయడం ప్రారంభించాయి. తాజాగా ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ కూడా ఏఐ సేవల్ని అందించేందుకు సిద్ధమైంది. యూజర్ల పనుల్ని సులభతరం చేయడంలో భాగంగానే గాస్ పేరుతో ఏఐ సేవల్ని ఆవిష్కరించింది. సియోల్‌లో జరిగిన శాంసంగ్ డెవలపర్ కాన్ఫరెన్స్ వార్షిక టెక్ సమావేశంలో కంపెనీ గాస్ ఏఐ మోడల్‌ను లాంచ్ చేసింది. గాస్ లాంగ్వేజ్, గాస్ కోడ్, గాస్ ఇమేజ్ వంటి సబ్ మోడల్స్‌లో ఏఐ సేవలు రానున్నాయి. ఇ-మెయిల్స్ రాయడం, కంటెంట్‌ను అనువదించడం వంటి పనులను సులభతరం చేయడం కోసం ఈ ఏఐ ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. అంతేకాకుండా ఈ సాంకేతికతతో వినియోగదారులు సృజనాత్మక పనులు చేయడానికి సాయపడుతుందని పేర్కొంది. అయితే శాంసంగ్ నుంచి రానున్న ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్లు, శాంసంగ్ ఎస్24లో ఈ ఏఐ సేవల్ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. శాంసంగ్ ఎస్‌డిసి ఈవెంట్ మొదటిసారి 2014లో ప్రారంభమైంది. భవిష్యత్తులో తీసుకురానున్న సాంకేతికతలు, సేవల గురించి యేటా జరిగే ఈవెంట్లో ప్రకటిస్తుంది. ఈ యేడాది జరిగిన ఈవెంట్‌లో ఏఐ సేవల్ని గురించి ప్రస్తావించింది. వీటితో పాటూ గెలాక్సీ మొబైల్స్‌లో యుఐ ఫీచర్లు, నాలెడ్జ్ గ్రాఫ్‌ల గురించి కూడా చర్చించినట్లు తెలిపింది.

## మార్కెట్లోకి వొడాఫోన్ 5జి నెట్‌వర్క్!

**ముంబై, నవంబరు 15:** దేశంలోని మూడో అతిపెద్ద టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో భారత మార్కెట్లో 5జి నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. 5జి సేవలను ప్రారంభించనున్నట్లు వొడాఫోన్ ఐడియా కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు. కానీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఢిల్లీ, పుణెలోని నిర్దిష్ట ప్రాంతాల్లోని ప్రజలు ఇప్పటికే 'విఐ 5జి రేడీ సిమ్' ఉపయోగించి కనెక్షన్ పొందవచ్చు అని పేర్కొంది. దేశంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలకు ఊతం ఇచ్చేలా వొడాఫోన్ ఐడియా ఆగస్టులో 26జిహెచ్, 3.3జిహెచ్‌జెడ్ బ్యాండ్‌లను ఉపయోగించి పుణెలో 5జి సేవలను విజయవంతంగా పరీక్షించింది. అయితే గత యేడాది జులై నెలలో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో 17 టెలికం సర్కిళ్లను సొంతం చేసుకుంది. కానీ వాటిల్లో 15 సర్కిళ్లలో 5జి నెట్



వర్క్‌ని అందించలేమని ఆ సంస్థ సిఇఒ అక్షయ్ మూంద్రా తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) ఈవెంట్లో వొడాఫోన్ ఐడియా నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, దేశంలో 5జి సేవల్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా దశల వారీగా 4జి, 5జి సేవల్ని కస్టమర్లకు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ తరుణంలో వొడాఫోన్ 5జి సేవలు రానున్నాయనే నివేదికలతో టెలికం రంగంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.

## ఎస్ బ్యాంకు స్టాక్ ర్యాలీ..

**ముంబై, నవంబరు 15:** వరుసగా రెండవ రోజూ ఎస్ బ్యాంకు షేర్లలో ర్యాలీ కొనసాగింది. ఎస్ బ్యాంకు షేరు బుధవారం ఎన్ఎస్ఇలో ఒక్కో షేరు స్థాయికి రూ.19.65కు పెరిగింది. రెండు రోజుల్లో 12శాతం పెరుగుదల నమోదుచేసింది. స్టాక్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి సానుకూల పరిణామాల కారణంగా ఎస్‌బ్యాంకు షేరు ధర పెరుగుతోందని చెబుతున్నారు. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సికి ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం ద్వారా రూ.120 కోట్లు అందిస్తున్నట్లు ఎస్ బ్యాంకు ఇండియన్ ఎక్చేంజీలకు తెలియచేసిందని మార్కెట్ నిపుణులు తెలిపారు.



'ప్రైవేట్ రుణదాత భారతీయ స్టాక్ మార్కెట్ ఎక్ఛేంజీలకు ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం నుంచి రిడెంప్షన్ మొత్తాన్ని అందచేసినట్లు తెలియచేయడంతో బుధవారం ఎస్‌బ్యాంకు షేర్ ధర పెరిగింది. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సి, ప్రైవేట్ బ్యాంకు గత సంవత్సరం డిసెంబర్‌లో అభివృద్ధిలో గురించి తెలియచేసింది. కానీ ఇప్పుడు ఆ ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో విక్రయం నుంచి రూ.120 కోట్ల రసీదు గురించి తెలియచేసింది' అని కూడా అన్నారు. ఎస్ బ్యాంకు షేర్లలో మరింత పెరుగుదలను అంచనా వేస్తూ, ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా మాట్లాడుతూ 'ఎస్‌బ్యాంకు షేర్లు ప్రస్తుతం ఒక్కో షేరు శ్రేణికి రూ.18.50 నుంచి రూ.22 వరకు ఉన్నాయి. ముగింపు ప్రాతిపదికన ఎగువ అడ్డంకిని ఉల్లంఘిస్తే, ఎస్ బ్యాంకు షేరు ధర సమీపకాలంలో ఒక్కో షేరు స్థాయికి రూ.25 వరకు పెరగవచ్చు. పోర్ట్‌ఫోలియోలో ఎస్ బ్యాంకు షేర్లను కలిగి ఉన్నవారు ఒక్కో షేరు స్థాయికి రూ.18 చొప్పున స్టాప్ లాస్‌ను కొనసాగించడం ద్వారా స్టాక్‌ను కొనసాగించవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.